RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :176 గురువారం , అక్టోబర్ 16, 2025, పేజీలు -20 వెల :5/-

## కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్ సమీక్ష..



## ధాన్యం కొనుగోళ్లపై దిశా నిర్దేశం

-సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

-ఈ సందర్భంగా వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...

తెలంగాణ పత్రిక ప్రతినిధి:ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైం రికార్డ్ సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ వానాకాలంలో రికార్డ్ స్థాయిలో 148.03 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందని తెలిపారు. అధిక దిగుబడి, అధిక కొనుగోళ్ల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ధాన్యం కొనుగోలులో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకార్యాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు ఏర్పాటు చేసుకున్న రవాణా వసతిపై ప్రత్యేక దృష్టి - మిగతా2లో

## హైడ్రా కూల్చివేతలు

## రూ. 139 కోట్ల విలువైన భూమికి విముక్తి

తెలంగాణ పత్రిక ప్రతినిధి




హైదరాబాద్ మహానగరంలోని ప్రభుత్వ భూములను కాపాడటం, అక్రమ నిర్మాణాలను తొలగించి చెరువులు, కుంటలను కాపాడటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా దూసుకుపోతుంది. తమకు వచ్చిన ఫిర్యాదుల మేరకు అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతోంది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆధ్వరంలో అధికారులు పనులను ఎప్పటికప్పుడు వేగవంతం చేస్తున్నారు. తాజాగా రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలంలో కబ్జాలను హైడ్రా బుధవారం తొలగించింది. బద్వేల్ - ఉప్పరపల్లి గ్రామాల్లో జనచైతన్య లేఔట్ ఫేజ్ 1, 2, లలో ఆక్రమణలకు గురైన 4 పార్కులకు విముక్తి కల్పించింది. 19878 గజాల భూమిని ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భూమిని కాపాడింది. దీని విలువ రూ. 139 కోట్లకు పైగా ఉంటుందని అధికా రులు అంచనా వేస్తున్నారు. దాదాపు 120 ఎకరాల్లో ఫేజ్ పేరుతో హుడా అప్రూవల్ తో ఏర్పాటు చేసిన జనచైతన్య లేఔట్ లో పార్కులు కబ్జాకు గురి అవుతున్నాయని ప్రజావాణికి ఫిర్యాదులు అందడంతో హైడ్రా చర్యలు చేపట్టింది .రెవెన్యూ, మున్సి పల్ అధికారులతో బద్వేల్ - ఉప్పర పల్లి గ్రామాల్లో పరిశీలించిన అనం తరం కబ్జాలు జరిగినట్టు హైడ్రా నిర్ధారించింది. ఈ మేరకు బుధవారం కబ్జాలను జేసీబీల - మిగతా2లో

## మావోయిస్టులకు మరో బిగ్ షాక్..!

### 27మంది మావోయిస్టులు సరెండర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మొత్తం 27మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు పోలీసులు బుధవారం ప్రకటించారు. వారిపై మొత్తం రూ.50లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులందరూ క్రియాశీల సభ్యులేనని, వారిలో 17 మంది పురుషులు, పది మంది మహిళలు ఉన్నారని పోలీసులు విడుదల - మిగతా2లో



## మంత్రి శ్రీధర్‌బాబుకు అరుదైన గౌరవం



తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కి అరుదైన గౌరవం దక్కింది. మెల్‌బోర్న్ లో ఆస్‌బయోటెక్ ఇంటర్నేషన్ కాన్ఫరెన్స్ లో కీలకోపన్యాసం చేయనున్నారు మంత్రి శ్రీధర్‌బాబు. ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మేక్‌గీచీ నుంచి ఆయనకి ప్రత్యేకంగా ఆహ్వానం అందింది.దేశంలో ఈ గౌరవం దక్కిన ఏకైక మంత్రి శ్రీధర్‌బాబు కావడం గమనార్హం. అయితే, ఈ నెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఆస్‌బయోటెక్ ఇంటర్నేషన్ కాన్ఫరెన్స్ జరుగనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన డెవలప్‌మెంట్ గురించి వివరించనున్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కల్పించిన అవకాశాలను తెలపనున్నారు.

### మంత్రుల మధ్య వివాదాలు లేవు

మంత్రుల మధ్య వివాదాలపై మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. 2లో



## పొట్టు పొట్టు కొట్టుకున్న బీజేపీ బీసీ నేతలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీసీ సంఘాల ప్రతినిధుల మధ్య అంతర్గత విభేదాలు భగ్గుమన్నాయి. బీసీ బంద్‌కు మద్దతు ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును కలిసేందుకు ఆర్. కృష్ణయ్యతో కలిసి బీసీ సంఘాల నేతలు వచ్చారు.ఈ సందర్భంగా నేతల మధ్య మాటల తగువు పెరిగి, తోపులాట స్థాయికి చేరింది.ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టేందుకు రామచంద్రరావు సమక్షంలో - మిగతా2లో

## నేడు తెలంగాణ క్యాబినెట్ భేటీ..



తెలంగాణ పత్రిక ప్రతినిధి: సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గమధ్యాహ్నం 3 గంటలకు మంత్రివర్గం సమావేశం కానుంది. ప్రధానంగా బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించనుంది. అలాగే మెట్రో రైలు ప్రాజెక్ట్, ధాన్యం కొనుగోళ్లు, మూసీ ప్రాజెక్ట్, టీ-ఫైబర్ విస్తరణ, ఫ్యూచర్ సిటీ అంశాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. మేడిగడ్డ ప్రాజెక్ట్ పునరుద్ధరణ పనుల అంశం, సమ్మక్క-సారలమ్మ ఆనకట్ట, తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్ట్ నిర్మాణం అంశాలూ చర్చకు వచ్చే ఛాన్స్ ఉంది.

## బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత నామినేషన్ దాఖలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి:

తెలంగాణలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరుగనున్న ఉపఎన్నికకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ వరుసగా మూడో రోజు కొనసాగుతోంది. మూడవ రోజు జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత మొదటి నామినేషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్‌ను ఎన్నికల ఆర్వో అధికారి సాయిరాం స్వీకరించారు. ప్రధాన మూడు పార్టీల్లో బీఆర్ఎస్ మొదటి నామినేషన్ దాఖలు చేసింది. నామినేషన్ కార్యక్రమంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ , పద్మారావు గౌడ్ పాల్గొన్నారు.కాగా.. నామినేషన్ ని దాఖలు చేసే ముందు జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి ఆలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత పూజలు చేశారు. మాగంటి గోపీనాథ్ అనవాయితీ ప్రకారం నామినేషన్ వేయడానికి ముందు పెద్దమ్మగుడిలో ప్రత్యేక పూజలు చేసేవారు. అదే ఆనవాయితీని భార్య సునీత కొనసాగించారు. - మిగతా2లో




## గాయని బాల సరస్వతి కన్నుమూత



తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలుగులో తొలి నేపథ్య గాయని బాల సరస్వతి(97) మృతి చెందారు. హైదరాబాద్‌లో ఈ రోజు ఉదయం తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఆరేళ్ల వయసు ఉన్నప్పటినుంచే బాల సరస్వతి పాటలు పాడడం మొదలు - మిగతా2లో

## నేడు సుప్రీంకోర్టులో బీసీ రిజర్వేషన్ బిల్లు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ బిల్లు హాట్ టాపిక్ గా మారింది. ఈ అంశంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరుగుతుంది. అలానే 42 శాతం బీసీ రిజర్వేషన్ అంశం కోర్టు మెట్లు ఎక్కింది. బీసీ రిజర్వేషన్ బిల్లుపై అత్యున్నత న్యాయస్థామైన సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్ పై గురువారం విచారణ జరగనుంది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో సుప్రీం ధర్మాసనం విచారణ చేయనుంద. ఈ పిటిషన్ జస్టిస్ విక్రమ్ నాథ్ ధర్మాసనం ఎదుట విచారణకు రానుంది. బీసీ రిజర్వేషను యాభై శాతం దాటాయని చెబుతూ.. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబరు 9ని హైకోర్టు కొట్టివేసింది. - మిగతా2లో

## బీఆర్ఎస్, బీజేపీపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం



తెలంగాణ పత్రిక ప్రతినిధి:

హుస్నాబాద్ తిరుమల గార్డెన్‌లో బ్లాక్ కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ పరిశీలకురాలు జ్యోతి రాథోలే, రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు..హైదరాబాద్‌కు చెందిన ఐపీఎస్ అధికారి పూరణ్ ఉన్నత అధికారుల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకోవడం బాధకరమని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజులు గడుస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని ఆరోపించారు. మిగతా2లో




## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. అభ్యర్థిని ప్రకటించిన బీజేపీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ.. బీజేపీ అభ్యర్థిని ఆ పార్టీ అగ్రనాయకత్వం ఖరారు చేసింది. ఈ ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పేరును బీజేపీ బుధవారం ప్రకటించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. దాంతో ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. -మిగతా2లో

## ఈ నెల 18న బీసీ బంద్‌కు బీఆర్ఎస్ మద్దతు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఈ నెల 18న బీసీ సంఘాలు జరపనున్న బంద్‌కు మద్దతు కోరుతూ ఆ సంఘాల నేతలు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం మాదిరే సమస్యను ఢిల్లీ దాకా తీసుకెళ్లి బీసీ రిజర్వేషన్లు సాధించుకుందామన్నారు. పార్లమెంటులో బిల్లు పెడితే ఓటు వేసేది తమ ఎంపీలేనన్నారు.“ఇండియా, ఎన్డీఏ రెండు కూటములు బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటే చాయ్ తాగినంతసేపట్లో రిజర్వేషన్లు వస్తాయి. ఇండియా, ఎన్డీఏ రెండు కూటములు కలిస్తే బీసీ రిజర్వేషన్ బిల్లు వెంటనే చట్టంగా మారుతుంది. ..పార్లమెంటులో బిల్లు పెడితే కచ్చితంగా అనుకూలంగా పాస్ అవుతుంది. -మిగతా2లో

## నేరేడ్‌మెట్‌లో దారుణం..

### చీకటి గదిలో బంధించి చిత్రహింసలు




తెలంగాణ పత్రిక ప్రతినిధి: నేరేడ్‌మెట్ వినాయక్ నగర్‌లో దారుణ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వినాయక్ నగర్‌కి చెందిన మదాస్ ప్రభాత్(16) అనే బాలుడిని తన స్నేహితులు నిర్బంధించి చిత్ర హింసలకు గురి చేశారు. శాంతినగర్, లాలాపేటకి చెందిన 20 మంది స్నేహితులు.. దసరా రోజు అర్ధరాత్రి 12 గంటలకు మాట్లాడుకుందాం అని పిలిచారు. అనంతరం రాత్రంతా శాంతినగర్‌లోని ఒక ఇంట్లో ప్రభాత్‌ను నిర్బంధించారు. ప్రభాత్‌ను గదిలో బంధించిన స్నేహితులు.. బీర్ బాటిళ్లు, కేబుల్ వైర్లు, కట్టెలతో విచక్షణ రహితంగా చిత్ర హింసలకు గురిచేశారు. ప్రభాత్ అపస్మారక స్థితికి చేరుకున్న తరువాత తెల్లవారు జామున -మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్ సమీక్ష..

**-మొదటి పేజీ తరువాయి:** కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు ఏర్పాటు చేసుకున్న రవాణా వసతిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రైతులు ఎక్కడ కుడా నిరీక్షించకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మౌలిక సదుపాయాల కల్పన అంశంలో అత్యవసరం అనుకుంటే అదనపు ఖర్చులకు వెనకాడ వద్దని వివరించారు. ధాన్యం కొనుగోలు వివరాలను సత్వరమే నమోదు చేయాలని మంత్రి ఉత్తమ్ అన్నారు. నమోదు అయిన కొనుగోళ్లకు 48 గంటలలో చెల్లింపులు జరగాలని అధికారులకు ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు అందరూ.. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. ముందుకు వెళ్లాలని సూచించారు. మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లింపులకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ స్పష్టం చేశారు.

## హైడ్రా కూల్చివేతలు.. రూ. 139 కోట్ల విలువైన భూమికి విముక్తి

**-మొదటి పేజీ తరువాయి:** ఈ మేరకు బుధవారం కబ్జాలను జేసీబీల సహాయంతో తొలగించింది. ప్రహరీలు నిర్మించుకొని వేసిన షెడ్డులను , రూమ్ లను హైడ్రా తొలగించింది. మూడు వేలు, వెయ్యి గజాలు, అయిదు వందల గజాల చొప్పున ఆక్రమించి నిర్మించిన షెడ్డులను కూల్చివేసింది. ఆక్రమణల తొలగింపు తర్వాత వెను వెంటనే ఫెన్సింగ్ నిర్మాణ పనులు చేపట్టింది. భవిష్యత్తులో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. హైడ్రా ప్రజావాణికి సోమవారం మొత్తం 48 ఫిర్యాదులు అందాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ ఫిర్యాదులను తాను స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు వాటి పరిష్కార బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. 'ప్లాట్ పక్కన పార్కు ఉంటే మాయం చేస్తున్నారు. డెడ్ ఎండ్ రోడ్డు ఉంటే కబ్జా చేస్తున్నారు. లే ఔట్ స్వరూపాలను మార్చేస్తున్నారు. చెరువులను కలుపుతూ సాగే వరద కాలువలను కూడా ఇష్టానుసారం మలుపులు తిప్పుతున్నారు. దీంతో కాలనీలు, బస్తీలు నీట మునుగుతున్నాయి' అని ఫిర్యాదులు వచ్చినట్లు చెప్పారు. రహదారులను ఆక్రమించి వ్యాపారాలు చేస్తుండడంతో ఆ మార్గంలో వెళ్లడానికి ఇబ్బందులు పడాల్సి వస్తోందని పలువురు హైడ్రా ఎదుట తమ బాధను వ్యక్తం చేసినట్లు తెలిపారు. శ్మశానవాటికలతో పాటు చెరువులను చెరబడుతున్నారని పలురువు హైడ్రాను ఆశ్రయించినట్లు వివరించారు. రావిర్యాల పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ కంటే ఎక్కువ నీరు వచ్చి చేరడంతో పైన ఉన్న హెచ్ఎండీఏ అనుమతి పొందిన లే ఔట్లు కూడా మునిగిపోతున్నాయని ఫిర్యాదులు అందినట్లు వివరించారు.

## బీఆర్ఎస్, బీజేపీపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం..

**-మొదటి పేజీ తరువాయి:** బీఆర్ఎస్, బీజేపీ కలిసి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓట్లు గల్లంతు చేసే సన్నాహానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. దీనిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ధి కోసం మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు బీఆర్ఎస్ అభ్యర్థి సునీతను ఎన్నికల ప్రచారంలో కన్నీరు కార్పిస్తూ.. ప్రచారం చేయిస్తున్నారని విమర్శించారు. రాజకీయ వేదికలపై ఏడుపులు ఏడవడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. కేటీఆర్, హరీష్ రావులు తమ రాజకీయాల కోసం సునీతను ఇబ్బంది పెడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు.

## నేడు సుప్రీంకోర్టులో బీసీ రిజర్వేషన్ బిల్లు

**-మొదటి పేజీ తరువాయి:** దీంతో త్వరలో జరగాల్సిన స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. ఇదే సమయంలో హైకోరు తీర్పును సవాల్ చేస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వీ ఈ కేసును వాదించనున్నారు. ఈ కేసు రేపు విచారణకు వస్తుండటంతో..అక్కడ వచ్చే తీర్పు పైనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. గురువారం మంత్రివర్గ సమావేశం జరుగుతుండటంతో దీనిపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశముంది. మొత్తంగా తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లు గరం గరంగా ఉంది. ఈ అంశం చివరికి ఎలా ఉంటుందో అని అందరిలో ఉత్కంఠ నెలకొంది.

## మావోయిస్టులకు మరో బిగ్ షాక్..!

**-మొదటి పేజీ తరువాయి:** ఓయం లఖ్మ(53)పై అత్యధికంగా రూ.10 లక్షల రివార్డు ప్రభుత్వం ప్రక టించిందని, అతను హెడ్‌క్వార్టర్ ప్లాటూన్ నెంబర్ 2 సరఫరా బృంద కమాండర్ పదవిలో ఉన్నాడని సుక్మా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కిరణ్ చవాన్ పేర్కొన్నారు. మిగిలిన వారిలో ముగ్గురికి ఒక్కొక్కరికి రూ.8 లక్షల రివార్డు, ఒకరికి రూ.3లక్షల రివార్డు ఉందని అన్నారు. మరో ఇద్దరు మావోయిస్టులకు ఒక్కొక్కరికి రూ.2 లక్షలు, తొమ్మిది మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ.50 లక్షలు రివార్డు ప్రకటించినట్లు తెలిపారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ప్రకటించిన 'ఛత్తీస్‌గఢ్ నక్సలైట్ సరెండర్ రిహాబిలిటేషన్ పాలసీ' పథకంతో ప్రభావితమై వారంతా పోలీసుల ఎదుట లొంగిపోయారని అన్నారు. అక్టోబర్ 10న నారాయణ్‌పూర్ జిల్లాలో 16 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోగా, వారిపై మొత్తంగా రూ.48 లక్షల రివార్డు ప్రకటించారు. అక్టోబర్ 2న వందమందికి పైగా మావోయిస్టులు లొంగిపోయిన సంగతి తెలిసిందే.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. అభ్యర్థిని ప్రకటించిన బీజేపీ

**-మొదటి పేజీ తరువాయి:** బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత.. ఈ రోజు అంటే బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. అంతకు ముందు జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడిలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.. ఎన్నికల ప్రచారంలో తనదైన శైలిలో దూసుకు పోతున్నారు. కానీ అభ్యర్థి ఎంపిక కోసం నియోజకవర్గంలోని పలువురి సీనియర్ల పేర్లను బీజేపీ పరిగణలోకి తీసుకుంది. అందుకు సంబంధించిన జాబితాను రూపొందించి.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు న్యూఢిల్లీ తీసుకు వెళ్లి.. బీజేపీ అధిష్టానం ముందు ఉంచారు. అధిష్టానం లంకల దీపక్ రెడ్డిని ఎంపిక చేసింది. 2023 ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపినాథ్ బరిలో దిగి గెలిచారు. అయితే అనారోగ్యం కారణంగా ఆయన ఇటీవల మరణించారు. దీంతో ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. తాజాగా ఉప ఎన్నిక పోలింగ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఆ క్రమంలో మాగంటి గోపినాథ్ భార్య సునీతను బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిగా బరిలో దింపింది. అలాగే నవీన్ యాదవ్ పేరును కాంగ్రెస్ ఖరారు చేసింది. ఇక బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి తాజాగా ప్రకటించింది. ఈ ఉప ఎన్నిక పోలింగ్ నవంబర్ 11వ తేదీన జరగనుంది. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14వ తేదీన వెల్లడి కానున్నాయి. అయితే జూబ్లీహిల్స్ ఓటరు ఏ పార్టీకి పట్టం కట్టాడనేది ఆ రోజుతో తెలిపోనుంది.

## నేరేడ్‌మెట్‌లో దారుణం.. చీకటి గదిలో బంధించి చిత్రహింసలు

**-మొదటి పేజీ తరువాయి:** తెల్లవారు జామున ఇంటి వద్ద వదిలేసి వెళ్లారు. కుటుంబ సభ్యులు ప్రభాత్ ఒంటిపై గాయాలు గమనించి ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేయాలని పోలీసులను కోరగా.. పట్టించుకోవడం లేదని కుటుంబ సభ్యుల ఆరోపిస్తున్నారు. కేసు పెట్టేంత పెద్ద విషయం కాదని పోలీసులు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని కుటుంబ సభ్యుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై తమకు న్యాయం చేయాలని బాధితుడి కుటుంబ సభ్యుల కోరుతున్నారు.

## ఈ నెల 18న బీసీ బంద్‌కు బీఆర్ఎస్ మద్దతు

**-మొదటి పేజీ తరువాయి:**

పార్లమెంటులో బిల్లు పెడితే కచ్చితంగా అనుకూలంగా పాస్ అవుతుంది. బీజేపీ నేతలు బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ప్రధాని నరేంద్ర మోడీ దగ్గరికి తీసుకెళ్తే మేము వచ్చి మద్దతు ప్రకటిస్తాం. ప్రధాని స్వయంగా ఓబీసీ కాబట్టి, ఆయనకి బీసీ రిజర్వేషన్లపైన చిత్తశుద్ధి ఉంటే మంచిది" అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

## తమిళనాడులో హిందీ భాషపై నిషేధం..?

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** త్రిభాషా విధానం పేరుతో తమిళనాడుపై కేంద్రం బలవంతంగా హిందీని రుద్దాలని ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఈ విధానం అమలుపై కేంద్రం, తమిళనాడు ప్రభుత్వం మధ్య విభేదాలు నెలకొన్నాయి. ద్విభాషా విధానానికే తమిళనాడు కట్టుబడి ఉందని సిఎం స్టాలిన్ పలుమార్లు స్పష్టం చేశారు. అసెంబ్లీలో తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో తమిళనాడులో పూర్తిగా హిందీ భాషను నిషేధించే లక్ష్యంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. హిందీ భాషను నిషేధిస్తూ అసెంబ్లీలో స్టాలిన్ ప్రభుత్వం ఓ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది.

## నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా.. కవిత సంచలన ప్రకటన

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జాగృతి జనం బాట పేరుతో కల్వకుంట్ల కవిత తెలంగాణలోని జిల్లాల్లో యాత్ర చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం నాడు యాత్రపై మీడియాతో కవిత మీట్లాడుతూ.. నాలుగు నెలల పాటు యాత్ర ఉంటుందని.. ప్రతి జిల్లాల్లో రెండు రోజులు ఉంటామన్నారు. జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతామని చెప్పారు. సామాజిక తెలంగాణ కోసం ఏం చేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటామన్నారు. సామాజిక తెలంగాణ అంటే నినాదం కాదు విధానమని వివరించారు. తాము ఉన్నన్ని రోజులు సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గురువులన్నారు. పెద్ద పెద్ద నాయకులను కూడా ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోపెట్టారని గుర్తుచేశారు. ప్రజల దగ్గరికి వెళ్ళి సమస్యలు తెలుసుకుంటామని కవిత అన్నారు.

**అది కరెక్ట్ కాదు...**

కేసీఆర్ ఫోటో లేకుండానే యాత్ర చేస్తామన్నారు కవిత. కేసీఆర్ లేకుండా తెలంగాణ రాలేదని.. అయితే కేసీఆర్ ఫోటో పెట్టుకుంటే నైతికంగా కరెక్ట్ కాదని చెప్పుకొచ్చారు. 'నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా' అని అన్నారు కవిత. జాగృతి పెట్టినప్పుడు కూడా కేసీఆర్ ఫోటో పెట్టలేదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జాగృతి పెట్టినప్పుడు జయశంకర్ ఫోటో పెట్టామన్నారు. కేసీఆర్‌కు పుట్టడం తన అదృష్టమని.. 'మా దారులు వేరే అయినప్పుడు నా లైన్ నేను తీసుకోవడం కరెక్ట్' అని అన్నారు. కేసీఆర్ ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నారని.. ఆ పార్టీ నుండి తనను సస్పెండ్ చేశారని తెలిపారు. నైతికంగా కరెక్ట్ కాదనే కేసీఆర్ ఫోటో తీసేస్తున్నట్లు వెల్లడించారు. దుర్మార్గుల నుంచి చెట్టును కాపాడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశానని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు.




**కుట్రతో బయటకు పంపారు...**

జాగృతి మొదటి నుంచి స్వతంత్రంగా పని చేసిందని.. కేసీఆర్ నుంచి ఒక్క ఆలోచన తీసుకోలేదన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత పార్టీతో జాగృతి అనుసంధానంగా పని చేసిందని వివరించారు. తన సస్పెన్షన్‌కు కారణాలను విశ్లేషించుకున్నానని తెలిపారు. పేగులు తెగేదాక తెలంగాణ కోసం కొట్లాడానని అన్నారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్నామని.. సామాజిక తెలంగాణ సాధించుకోలేకపోయామని వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడడం తప్పా అని ప్రశ్నించారు. ఏదో తప్పు మాట్లాడినట్టు చూపించి కుట్ర చేసి బయటకి పంపారని మండిపడ్డారు.

**ప్రభుత్వంపై విమర్శలు..**

ఈ ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్న రంగం లేదన్నారు. అనేక సమస్యలు తెలంగాణను పట్టి పీడిస్తున్నాయన్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారాన్ని పక్కన పెట్టి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే ఒక్క రూపాయి కూడా తేలేకపోతున్నారని విమర్శించారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఫలితాలు ఇప్పుడు అందడం లేదని కవిత వ్యాఖ్యలు చేశారు.

**రాజీనామాపై...**

'పార్టీ వద్దనుకున్నాక పదవి ఎందుకు. చాలా క్లారిటీతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశా. రాజీనామా చేసిన తర్వాత కూడా ఆమోదించడం లేదు. రాజీనామా చేసిన తర్వాత కాంగ్రెస్ రాజకీయం ఏంటో? పార్టీ పెట్టాలో లేదో ఇప్పటికీ క్లారిటీ లేదు. ప్రజలతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుంటాను. ప్రజలే గురువులు. కాబట్టి ఏం చేయాలో వారినే అడుగుతా. కేసీఆర్‌కు మచ్చ రాకుండా ఉండాలనే ప్రయత్నం చేశాను. కానీ నన్ను ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దారులు వేసినప్పుడు ధైర్యం ఉండాలి. బనకచర్ల, గోదావరి జలాలు లాంటి అన్ని అంశాలను మాట్లాడుతాం. యూరియా నుండి బస్సుల దాకా అన్ని రంగాల్లో సమస్యలు ఉన్నాయి. జూబ్లీహిల్స్ చిన్న విషయం. ఉపఎన్నికతో జాగృతికి సంబంధం లేదు' అని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

**యాత్ర పోస్టర్ విడుదల**

జాగృతి జనం బాట పోస్టర్‌ను కవిత విడుదల చేశారు. పోస్టర్‌పై తెలంగాణ తల్లి, జయశంకర్ ఫోటోలు ఉన్నాయి. కేసీఆర్ ఫోటో లేకుండానే కవిత పోస్టర్‌ను విడుదల చేశారు. అంతేకాకుండా కేసీఆర్ ఫోటో తీసేయడానికి కారణాలు కూడా కవిత మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు.

## మంత్రుల మధ్య వివాదాలు లేవు

**-మొదటి పేజీ తరువాయి:** మంత్రుల మధ్య వివాదాలపై మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రుల మధ్య వివాదాలు లేవని స్పష్టం చేశారు. తాను సీనియర్ కాంగ్రెస్ వాదినని చెప్పుకొచ్చారు. తనకి నీచ రాజకీయం చేసే శక్తి లేదు.. యుక్తి అంతకన్నా లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. తాను పార్టీని నమ్ముకొని ఉన్నానని క్లారిటీ ఇచ్చారు. హైదరాబాద్‌లో బుధవారం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. పార్టీని నమ్ముకోకుండా అటు, ఇటు పోయే వ్యక్తిని తాను కాదని స్పష్టం చేశారు. తాను పార్టీని బలోపేతం చేసే వ్యక్తినని చెప్పుకొచ్చారు. దేశంలో ఓట్ల చోరీ జరిగిందని చెప్పిందే కాంగ్రెస్ అని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓడిపోతామనే బీఆర్ఎస్ నేతలు సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ఓటర్ల జాబితా తయారు చేసిందే గత బీఆర్ఎస్ ప్రభుత్వమని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది రామరాజ్యమని అభివర్ణించారు. తెలంగాణలోని ప్రజలందరూ రామరాజ్యాన్ని కోరుకుంటున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## పొట్టు పొట్టు కొట్టుకున్న బీజేపీ బీసీ నేతలు

**-మొదటి పేజీ తరువాయి:** హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీసీ సంఘాల ప్రతినిధుల మధ్య అంతర్గత విభేదాలు భగ్గుమన్నాయి. బీసీ బంద్‌కు మద్దతు ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును కలిసేందుకు ఆర్. కృష్ణయ్యతో కలిసి బీసీ సంఘాల నేతలు వచ్చారు. ఈ సందర్భంగా నేతల మధ్య మాటల తగువు పెరిగి, తోపులాట స్థాయికి చేరింది. ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టేందుకు రామచంద్రరావు సమక్షంలో సమావేశమైన బీసీ సంఘం నేతలు గుజ్జ సత్యం, గుజ్జ కృష్ణ మధ్య విభేదాలు ఉధృతమయ్యాయి.ఈ ఘర్షణ రామచంద్రరావు, ఆర్. కృష్ణయ్య సమక్షంలోనే జరగడం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 18న జరగబోయే బీసీ బంద్‌కు మద్దతు ఇవ్వడం ప్రధాన ఉద్దేశ్యంగా దీంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత నామినేషన్ దాఖలు

**-మొదటి పేజీ తరువాయి:** మాగంటి సునీతతో పాటు మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి, మాగంటి కుటుంబ సభ్యులు ఉన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ నియోజవర్గం ఉప ఎన్నిక అనివార్యమైంది. బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపీనాథ్ భార్య సునీత పేరునే ప్రకటించింది ఆ పార్టీ. అలాగే కాంగ్రెస్ అభ్యర్థిగా నవీవ్ యాదవ్ బరిలో ఉన్నారు. ఇక కొద్దిరోజులుగా బీజేపీ అభ్యర్థి ఎవరనే దానిపై కొనసాగిన సస్పెన్షన్‌కు బుధవారం తెరపడింది. బీజేపీ తరపున పోటీ చేయబోయే అభ్యర్థి పేరును ప్రకటించింది కమలం పార్టీ. బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పేరు ఖరారు అయ్యింది. ఇక గత రెండు రోజులుగా నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుండగా.. దాదాపు 20 మంది అభ్యర్థులు తమ నామినేషన్‌ను దాఖలు చేశారు. అక్టోబర్ 21 వరకు నామినేషన్ల స్వీకరణకు తుది గడువు. 22న నామినేషన్లు పరిశీలించనుండగా.. 24 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఇచ్చారు. నవంబర్ 11న పోలింగ్ జరుగనుండగా... 14న ఫలితాలను ప్రకటించనున్నారు.

## గాయని బాల సరస్వతి కన్నుమూత

**-మొదటి పేజీ తరువాయి:** తెలుగు, తమిళ, కన్నడ, హిందీతో పాటు పలు భాషల్లో మొత్తం 2000కి పైగా ఆమె పాటలు పాడారు.లలిత సంగీత దిగ్గజంగా పేరుందిన బాల సరస్వతి దేవి 1939లో మహానంద సినిమాతో తెలుగులో తొలి నేపథ్య గాయనిగా గుర్తింపు పొందారు. ఆకాశవాణి కార్యక్రమంతో తెలుగు వారికి పరిచయమైన బాల సరస్వతి.. 'సతీ అనసూయ' సినిమాలో తొలి పాటను పాడారు. తెలుగు చిత్ర పరిశ్రమ తొలి దశలో అనేక మధుర గీతాలు ఆలపించారు. తెలుగు, తమిళ సినిమాల్లో 1930 నుంచి 1960 వరకు పాటలు పాడటంతో పాటు పలు చిత్రాల్లో ఆమె నటించి మెప్పించారు.

# నేడు ప్రపంచ ఆహార దినోత్సవం

-లెక్చరర్ వైద్యశేషారావు

కామారెడ్డి, అక్టోబర్ 15,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సామ్రాజ్యవాద దృక్పథం తొలిగి ఆహార ఉత్పత్తి పై దృష్టిపెట్టండి. ప్రపంచన్నీ బాధిస్తు న్నా సమస్యల్లో ఆహార సమ స్య ఒక్కటీ ప్రపంచ ఆహార సంస్థ 2023 లెక్కల ప్రకారం 733 మిలియన్ల మంది ఆకలి తో ఉన్నారు. ప్రపంచజనాభ లో 11 మంది లో ఒక్కరు, ఆఫ్రికా ఖండం లోని జనాభా లో సుమారు 5 గురిలోఒక్కరు ఆకలి తో ఉన్నారు.2024 -25 ఐ.పి.సి/జి.ఎఫ్.సి అంచనాలు ప్రకారం నైజీరియా లో 31.8,సూడాన్ 25.6 డి.ఆర్ కాంగో 25.6 బాంగ్లాదేశ్ 23.6, ఐదోపియా22.0,యెమెన్16.7 ఆఫ్ఘనిస్తాన్ 15.8,మయన్మార్ 14.4 పాకిస్తాన్ 11.8 భారత దేశం జనాభా లో 13 నుంచి 24% దీర్ఘకాలిక 31.7% తాత్కాలిక పోషణ తో బాధ పడుతున్నారు.ఆహార ప్రాధ న్యత ను తెలపడానికి అక్టోబర్ 16 1979లో యూ.ఎన్. ఓ మరియు ఎఫ్.ఏ.ఓ ద్వారా ప్రారంభించబడింది. దీని ఉద్దేశం ప్రపంచంలో ని ప్రతి వ్యక్తికి తగినంత సురక్షితమైన మరియు పోషకమైన ఆహారం అందెలా కృషిచేయడం,ఆకలిమరియు పేదరికం నిర్మూలన ,రైతుల సమస్యలను పరిష్కరిం చడం,పర్యావరణానికి అను కూలమైన పద్ధతులను ప్రోత్స హించడం,ఆహార వ్యర్థాన్ని తగ్గించడం,ఆహార భద్రత పై అవగాహన పెంచడం ఉద్దేశ్యం 2025 దీని ప్రధా5 ఉద్దేశ్యము స్థిరమైన ఆహార వ్యవస్థలు లేదా ఆహార భద్రత మరియు వాతావరణ మార్పుల



పై అదార పడి ఉంది.అక్టోబర్ 16 ప్రపంచన్నీ బాధిస్తున్నా సమస్యల్లో ఆహా ర సమస్య ఒక్కటీ ప్రపంచ ఆహార సంస్థ 2023 లెక్కల ప్రకారం 733 మిలియ న్ల మంది ఆకలి తో ఉన్నారు. ప్రపంచజనాభ లో 11 మంది లో ఒక్కరు, ఆఫ్రికా ఖండం లోని జనాభాలో సుమారు 5 గురి లోఒక్కరు ఆకలితో ఉన్నారు.2024 -25 ఐ.పి.సి/జి.ఎఫ్.సి అంచనా లు ప్రకారం నైజీరియా లో 31.8,సూడాన్ 25.6 డి.ఆర్ కాంగో 25.6 బాంగ్లాదేశ్ 23.6, ఇదోపియా22.0,యెమెన్16.7 ఆఫ్ఘని స్తాన్ 15.8,మయన్మార్ 14.4 పాకిస్తాన్ 11.8 భారత దేశం జనాభా లో 13 నుంచి 24% దీర్ఘకాలిక 31.7% తాత్కాలిక పోషణతో బాధపడుతున్నా రు.ఆహార ప్రాధన్యతను తెలప డానికి అక్టోబర్ 16 ,1979లో యూ.ఎన్. ఓ , ఎఫ్.ఏ.ఓ ద్వారా ప్రారంభిం చబడింది. దీని ఉద్దేశం ప్రపంచంలో ని ప్రతి వ్యక్తికి తగినంత సురక్షితమైన మరియు పోషకమైన ఆహారం అందెలా కృషిచేయడం,ఆకలి

మరియుపేదరికంనిర్మూలన,రైతులసమస్యలనుపరిష్కరి ంచ డం,పర్యావరణానికి అనుకూ లమైన పద్ధతులను ప్రోత్సహిం చడం,ఆహార వ్యర్థాన్ని తగ్గించ డం,ఆహార భద్రత పై అవగాహ న పెంచడం ఉద్దేశ్యం 2025 దీని ప్రధా5 ఉద్దేశ్యము స్థిర మైన ఆహార వ్యవస్థలు లేదా ఆహార భద్రత వాతా వరణ మార్పుల పై అదార పడి ఉంది.అక్టోబర్ 16 అనేది మనం తినే ఆహారం దాన్ని పండించే రైతులు మరియు ఆహార వనరుల సం రక్షణ ను గుర్తు చేసేప్రత్యేకరోజు.అయితే గిట్టు బాటు ధరలు లేక ,గిడ్డంగి సౌకర్యాలు లేక రైతు ఆత్మహ త్యలు పెరిగి పోతున్నాయి. వ్యవసాయం పండుగ కాదు దండుగ అని ప్రత్యామ్నాయ మార్గాలు వెతుకుంటు నగరా ల బాట పడుతున్నారు.ఆకలి తో అలమటించే రాజ్యాలు అంతర్యుద్ధం తో మునిగిపోతు న్నాయి.ప్రపంచ రాజ్యాలు మానవత్వాన్ని మర్చిపోయి ఆధిపత్యం కోసం ఉవ్విళ్లూరు తున్నాయి.ఇకఆహారంవృధామాములుగా లేదు. ఇది ప్రపం చంసమిష్టిగాఎదుర్కోవాలి,రైతులనుగౌరవించి ఉత్పాదకత మరింత పర్యావరణ హితం గాపెంచాలి.పనిహక్కుఆహారపుహక్కు చట్టబందంగా అమ లుకావాలి.యుద్దాలనుండి మనిషి బతుకాలి, విశ్వమా నవ శ్రేయస్సును కాంక్షించా లి.అంగన్ వాడిలు, బాల్వా డీలు,ఉచిత ఆహార పథకం పోషకాలతో కూడి అర్హులైన వారికి అందించాలి.దానిలో లోపాలను సవరించి అమలు చెయ్యాలి.

# డిసిసీ అధ్యక్ష పదవికి కూస రవీందర్ దరఖాస్తు

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 15, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసీ) అధ్యక్ష పదవికి బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్ దరఖాస్తు సమర్పించారు. పార్టీకి నిస్వార్థంగా, అంకితభావంతో పని చేస్తున్న తన అనుభవం, పోరాట స్ఫూర్తి ఆధారంగా ఈ పదవికి అర్హుడిని అంటూ ఆయన అభిప్రాయపడ్డారు.2014లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర చూసి పార్టీలో చేరినట్లు రవీందర్ తెలిపారు. అప్పటి నుంచి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, జిల్లా జనరల్ సెక్రటరీగా, ప్రస్తుతం బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని గుర్తుచేశారు.గత 10 సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ 30కి పైగా



కేసులను ఎదుర్కొన్నానని, తన కుటుంబ సభ్యులపైనా అక్రమ కేసులు నమోదయ్యాయని తెలిపారు. అయినా పార్టీ పట్ల నిబద్ధతతో ముందడుగు వేసినట్లు వివరించారు. మిడ్ మానేరు ముంపు గ్రామాల ఐక్యవేదిక అధ్యక్షుడిగా బాధితుల హక్కుల కోసం పాదయాత్రలు, వంటవార్పులు, బహిరంగ సభలు నిర్వహించిన అనుభవాన్ని ఆయన గుర్తు చేశారు.“పార్టీ కోసం జీవితాన్ని అంకితం చేశాను. ఇతర పార్టీల నుంచి వచ్చిన ఆఫర్లను త్రితీయించాను. పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేస్తూ, కార్యకర్తలకు తోడుగా ఉంటూ పనిచేశాను” అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీని భారత ప్రధానమంత్రిగా చూడాలని ఆశిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరిన్ని సంవత్సరాలు కొనసాగి ంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సిరిసిల్ల ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిలు ఉన్నారని పేర్కొన్న ఆయన, వీరి మార్గదర్శకత్వంలో పార్టీని మరో స్థాయికి తీసుకెళ్లేందుకు తాను సిద్ధమని స్పష్టం చేశారు.

## మంచిర్యాల గురుకుల భవిత: ‘ఆ ఓనర్ మంచితనంపైనే 48 లక్షల బకాయిల భారం’

-రెండేళ్లుగా అద్దె లేదు... సొంత భవనం లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు..

తెలంగాణ పత్రిక, మంచిర్యాల ఆర్సి, జితేందర్, అక్టోబర్ 15:

మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ గురుకుల సంక్షేమ నివాస పాఠశాల / జూనియర్ కళాశాల బాయ్స్ (TGSWRS / JC Boys) విద్యార్థులు తీవ్ర అనిశ్చితిలో ఉన్నారు. అద్దె భవనంలో కొనసాగుతున్న ఈ పాఠశాలకు గత రెండు సంవత్సరాలుగా అద్దె చెల్లింపులు ఆగిపోయాయి. ప్రతి నెలా రూ. 2 లక్షల చొప్పున అద్దె ఉండగా, దీంతో మొత్తం బకాయిలు సుమారు రూ. 48 లక్షలకు చేరాయి. ఈ భారీ భారం విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మానవత్వం చూపిన యజమాని: ఆదర్శనీయం అత్యంత క్లిష్టమైన ఈ పరిస్థితుల్లో, పాఠశాల భవన యజమాని చూపిన ఉదారత, మంచితనం ఆదర్శనీయంగా నిలుస్తోంది. గత రెండు సంవత్సరాలుగా అద్దె బకాయిలు పేరుకుపోయినా, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, వారి చదువులకు ఆటంకం రాకుండా ఆయన సహకరిస్తున్నారు. ”రెండు సంవత్సరాలుగా మాకు




ఒక రూపాయి కూడా రాలేదు. అయినా, ఈ వందలాది మంది విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని, ఆయన ఇప్పటివరకు ఏనాడూ రెంటు కట్టమని ఒత్తిడి చేయలేదు, లేదా భవనం ఖాళీ చేయమని ఇబ్బంది పెట్టలేదు. ఇది కేవలం ఆయన మంచితనం వల్లే సాధ్యమైంది. ఆయన మానవత్వానికి మేము కృతజ్ఞులం,” అని పాఠశాల హెడ్మాస్టర్ మరియు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ఆందోళన: ‘వెళ్లిపోమంటే విద్యార్థుల పరిస్థితి ఏమిటి?’ అయితే, యజమాని చూపిన సహనం ఎప్పటివరకు ఉంటుందోనని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. లక్షలాది రూపాయల బకాయిల వల్ల ఆయన మనసు మార్చుకుని, భవనాన్ని ఖాళీ చేయమని కోరితే విద్యార్థుల పరిస్థితి ఏమిటన్న ప్రశ్న వారిని వేధిస్తోంది. ”అద్దె భవనంలో ఉంటూ, అద్దె చెల్లించకపోవడం చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. ఒకవేళ యజమాని రెంటు కట్టమని ఇబ్బంది చేసి, వెంటనే వెళ్లిపోమంటే... ఈ విద్యార్థులకు విద్యాబోధన సక్రమంగా అందించడం ఎలా? వారి భవిష్యత్తు ఏమిటి?” అని వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సొంత భవనం ఏర్పాటు చేయాలి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, గురుకుల విద్యాలయం సొసైటీ అధికారులు జోక్యం చేసుకుని, పేరుకుపోయిన అద్దె బకాయిలను వెంటనే చెల్లించాలని, అలాగే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు. మంచిర్యాలలోని ఈ గురుకుల పాఠశాలకు అన్ని సౌకర్యాలతో కూడిన సొంత భవనాన్ని ఏర్పాటు చేస్తేనే, విద్యార్థులు ఎలాంటి ఆందోళన లేకుండా నాణ్యమైన విద్యను అభ్యసించగలరని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# జాతీయ అండర్ -23 అథ్లెటిక్ క్రీడల ఏర్పాట్లను పరిశీలించిన

-ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్. మూడు రోజుల పాటు జరిగే వేడుకలకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశం. అథ్లెటిక్ నిర్వాహనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగ నిధులు మంజూర.

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 15

ఈ నెల 16 వ తేదీ నుంచి 18 వరకు హనుమకొండ జవహర్ స్టేడియం వేదికగా జరగనున్న అండర్ - 23 జాతీయ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని మున్సిపల్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి



సూచించారు. మేరకు నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ,అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావుతో కలిసి పరిశీలించారు. వివిధ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు వస్తున్న నేపథ్యంలో మంచినీరు,వైద్య మరియు పరిశుభ్రత,లైటింగ్ తదితర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.అథ్లెటిక్ నిర్వహణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. భద్రత పరమైన ఏర్పాట్లను పోలీస్ శాఖ వారు పర్యవేక్షణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అశోక్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, MHO రాజిరెడ్డి, EE రవీందర్, DE సారంగం మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి-కూనారం సర్వీసు రోడ్డును బాగుచేయండి

-సింగరేణి విశ్రాంతి ఉద్యోగి గట్టయ్య ఆవేదన



పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి–కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జ్ సర్వీసు రోడ్డును పునరుద్ధరించాలని రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి గట్టయ్య పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావును కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన వీడియో విడుదల చేశారు.ఈ సందర్భంగా గట్టయ్య మాట్లాడుతూ,నాలుగేళ్లుగా కూనారం రోడ్డులో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అయితే, బ్రిడ్జీ పక్క నుండి వెళ్ళే సర్వీసు రోడ్డును పునరుద్ధరించడం మాత్రం ప్రజాప్రతినిధులు, అధికారగణం మరిచిపోయారని అన్నారు. సర్వీసు రోడ్డు చెడిపోవడం వల్ల పెద్దపెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైల్వే ట్రాక్ మధ్యలో సైతం రోడ్డు లేక వాహనాలు చెడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వేలాది వాహనాల రాకపోకల వల్ల దుమ్ము, ధూళి లేచి వాహనదారులతో పాటు చుట్టు పక్కల ప్రజలు సైతం అవస్థలు పడుతున్నాయని వివరించారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించనట్లయితే నిరవధిక నిరాహార దీక్ష చేపడుతానని గట్టయ్య హెచ్చరించారు.

## పారిశుధ్యకార్మికులతో పంచాయతీ కార్యదర్శి సమీక్ష



మఠంపల్లి, అక్టోబర్ 15(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మండల కేంద్రమైన మఠంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పారిశుధ్య పనుల నిర్వహణ పై పారిశుధ్య కార్మికులతో బుధవారం పారిశుధ్య సిబ్బంది తో సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా కార్యదర్శి మట్లాడుతూ చెత్త సేకరణ చేయడం పై సూచనలు చేశారు. చెత్త సేకరణ వాహనం నిత్యం తిరిగే విధంగా ఉంటుందన్నారు. ప్రజల సహకారం అవసరంఅని ఆయన అన్నారు. గ్రామాభి వృద్ధిలో గ్రామస్తుల భాగస్వామ్యం చాలా అవసరమన్నారు. చెత్త సేకరణ ప్రక్రియలో మాతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ప్రాముఖ్యం అని ఆయన అన్నారు.ఈసమావేశంలో బిల్ కలెక్టర్ అన్వార్, పంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## నూతన డిజిపి బత్తుల శివధర్ రెడ్డిని కలిసి షాల్వా తో సత్కరించిన్న ఈ.వి. శ్రీనివాస్ రావు



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 15

హనుమకొండ: ఇటీవల రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి)గా బాధ్యతలు స్వీకరించిన బత్తుల శివధర్ రెడ్డి IPS హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు మరియు బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్టోబర్ 21 నుండి ప్రారంభమయ్యే పోలీస్ అమరవీరుల వారోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కోరారు. దీనికి డిజిపి బత్తుల శివధర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు .

## కేయూ పరిధిలో డిగ్రీ కోర్సులకు పాత ఫీజులే

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 15




కేయూ పరిధిలో డిగ్రీ నాన్ ప్రొఫెషనల్ కోర్సులకు 2024-25 ఏడాదికి ఉన్న ఫీజులనే 2025-26 ఏడాదికి కొనసాగుతాయని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం స్పష్టం చేశారు. కామన్ సర్వీస్, పరీక్షల ఫీజులను కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన అన్ని కళాశాలల ప్రిన్సిపల్స్ విద్యార్థులకు ఫీజుల విషయాన్ని తెలపాలని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు

# మేడిపల్లి మండలంలో గంజాయి పట్టివేత

-వివరాలు వెల్లడించిన ఎస్సై ఎం శ్రీధర్ రెడ్డి




మేడిపల్లి అక్టోబర్ 15 : తెలంగాణ పత్రిక

జగిత్యాల జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి గ్రామ శివారులో మంగళవారం గంజాయి పట్టుకున్నట్లు మేడిపల్లి ఎస్సై ఎం. శ్రీధర్ రెడ్డి తెలిపారు. మేడిపల్లి పోలీసు కి మేడిపల్లి గ్రామ శివారులో ఒక వ్యక్తి బద్దం నాగరాజు (26) తాంర్డియాల కథలాపూర్ మండలం అనుమానంగా కనిపించగా అతన్ని తనిఖీ చేయగా అతని వద్ద 200 గ్రాముల గంజాయి దొరికినది. అట్టి వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేశారు గంజాయి గురించి ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. గంజాయి కలిగి ఉన్నా, విక్రయించినా, సరఫరా చేసినా, వారికి సహకరించినా చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఎస్సై శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. గంజాయి పట్టుకున్న మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డిని, కానిస్టేబుల్ నాగరాజుని మరియు సిబ్బందిని ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్, మెట్పల్లి డీఎస్పీ ఏ .రాములు, కోరుట్ల సిఐ బి.సురేష్ బాబు అభినందించారు.

# పేదలకు వరం సీఎం సహాయ నిధి

-ఉమ్మడి కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 15

సిఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్సీ ఎల్ రమణ. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరంలాంటిదని ఎమ్మెల్సీఎల్ రమణ అన్నారు. జగిత్యాల జిల్లాకు చెందిన పదిహేను మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 2,65,500 వేల విలువగల చెక్కులను బుధవారం జగిత్యాలలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో కొమురం భీం వర్ధంతి వేడుకలు

వాంకిడి, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండల కేంద్రంలో కొమురం భీం వర్ధంతి వేడుకలు తుడుం దెబ్బ ,ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నిజం పాలనలో నిజం కు వ్యతిరేకంగా జల్-జమీన్-జంగల్ కోసం భీం సాగించిన పోరాటాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేస్తూ, ఆయన ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవాలని ఆదివాసీ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కొలం అధ్యక్షుడు జలపతి రావు, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు మడావి భీం రావు, మాజీ సర్పంచులు, ఆదివాసీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, సహా పంక్తి భోజనాలతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## నాయకత్వ లక్షణాల పై అవగాహన సదస్సు

-కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో.

వాజేడు తెలంగాణ పత్రిక అక్టోబర్ 15:



వాజేడు మండల కేంద్రంలోని ధర్మవరం జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణంలో వందమంది విద్యార్థిని విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క సదస్సుకు ముఖ్య అతిథులుగా హెచ్ఎం వేణుగోపాల్ సారు హాజరు కావడం జరిగింది. నాయకత్వ లక్షణాలు అనేది ఒక నాయకుడికి ఇతరులు కంటే భిన్నంగా చేసే వ్యక్తిగత లక్షణాలు నైపుణ్యాలు మరియు ప్రవర్తనలు కలిగి ఉండాలని అలాగే సామర్థవంతమైన నాయకుడి అక్షరాలలో ఇష్టమైన దృష్టి సామర్థమైన కమ్యూనికేషన్ ఇతరులు ప్రేమించే సామర్థ్యం, జట్టును శక్తివంతం చేయటం మరియు సరైన నిర్ణయాలు తీసుకోవడం వంటివి ఉంటాయి. నాయకుడి అనే వారికి ఓర్పు సహనము చాలా అవసరమని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఏదైనా చేయాలి అనుకుంటే చదువుతోనే సాధ్యమవుతుందని చెప్పడం జరిగింది. ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వాజేడు మండల కోఆర్డినేటర్ గొంది కామేష్, స్వరూప, రమాదేవి, భాస్కరు, ప్రసాదు, విద్యార్థులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# జన్నారంలో బహిరంగ మరుగుదొడ్ల కొరత ప్రజలు తీవ్ర ఆందోళన

తెలంగాణ పత్రిక, మంచిర్యాల ఆర్సి, అక్టోబర్ 15:





మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్ల (బహిరంగ మరుగుదొడ్ల) కొరతపై ప్రజల ఆందోళన తీవ్రంగా ఉంది. ముఖ్యంగా ప్రతి మంగళవారం జరిగే వారసంతకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే వందలాది మంది ప్రజలు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన అంశాలు: అధికారుల అలసత్వంపై ఆగ్రహం: ఈ సమస్యపై గతంలో వార్తలు వచ్చినా, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. బస్టాండ్, అంబేద్కర్ విగ్రహం సమీపంలోని కవ్వాల్ పాయింట్, ధర్మారం చౌరస్తా వంటి రద్దీ ప్రాంతాల్లో మరుగుదొడ్లు నిర్మించాలని ప్రజలు గతంలో విజ్ఞప్తి చేసినప్పటికీ, నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభం కాలేదు. మహిళల తీవ్ర ఇబ్బందులు: వారసంతకు వచ్చే మహిళలు మరుగుదొడ్లు లేక గంటల తరబడి అవస్థ పడుతున్నారని, కనీసం కళ్లాపి చెయ్యడానికి కూడా చోటు లేక ఇబ్బంది పడుతున్నామని ఒక స్థానిక మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. పబ్లిక్ టాయిలెట్ల ఏర్పాటు తమ ప్రాథమిక హక్కు అని ఆమె ప్రశ్నించారు. ప్రజారోగ్యానికి ముప్పు: మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీనివల్ల మండల కేంద్రంలో పరిశుభ్రత తీవ్రంగా దెబ్బతిని, దుర్గంధం వెదజల్లడం వల్ల ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజల డిమాండ్లు: జన్నారం ప్రజలు, వ్యాపారులు, వారసంతకు వచ్చే ప్రజల తరపున స్థానిక నాయకులు, సామాజిక కార్యకర్తలు ఈ సమస్యపై మరోసారి ఉన్నతాధికారులకు వినతి పత్రం సమర్పించారు. వారి ప్రధాన డిమాండ్లు: ?యుద్ధప్రాతిపదికన మంజూరు చేసి తక్షణమే పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణాన్ని ప్రారంభించాలి. ముఖ్యంగా మహిళల కోసం ప్రత్యేకంగా శుభ్రమైన, సురక్షితమైన మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలి. సమస్య పరిష్కారంలో అలసత్వం వహించిన అధికారులపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

# గిరిజన దళితుల కులాల పై రెడ్డి ఎస్ఐ దౌర్జన్యం

-ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
-కుల వ్యాఖ్యలతో వివాదం రగిలించిన పోలీస్ అధికారి.
-గతంలోనూ మాల వర్గంపై దురుసు.
-గిరిజన, దళిత సంఘాల ఆగ్రహం.
-ఎస్ఐపై తక్షణ చర్యల కోసం డిమాండ్.

డోర్నకల్ అక్టోబర్13(తెలంగాణ పత్రిక)




డోర్నకల్ నియోజకవర్గంలోని ఓ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఒక్క రెడ్డి ఎస్ఐ కుల వివక్షతతో ప్రవర్తించాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి .గిరిజన, దళితుల పోలీస్ పై దాడికి యత్నం చేయడం, కులం పేరుతో దూషించినటువంటి ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో జిల్లా పోలీసు వర్గాల్లో కలకలం రేగింది.తాజాగా జరిగిన ఘటనలో గిరిజన పోలీస్ పై ఆ ఎస్ఐ దాడి చేయడానికి కూడా వెళ్ళాడని స్థానికులు చెబుతున్నారు. ఈ సందర్భంగా లంబాడోళ్లకు ఉద్యోగాలు వస్తే ఇలానే ఉంటుంది అంటూ అవమానకర వ్యాఖ్యలు చేశాడని ఆరోపణలు ఉన్నాయి. స్థానికంగా ఈ ఘటన ఆలస్యంగా బయటపడడంతో వివాదం మరింత ముదురుతోంది .స్థానికుల సమాచారం ప్రకారం, ఇదే ఎస్ఐ గతంలో మాల సామాజిక వర్గానికి చెందిన భూమి వివాదంలో జోక్యం చేసుకున్నాడు. తన అధికార బలం చూపిస్తూ, ఆ కుటుంబం ఇంటి పరిగోడ దగ్గరఉండి కులకొట్టించిన ఘటన కూడా ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. ఆ సమయంలో కూడా బాధితులు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని వర్గస్థులు ఆరోపిస్తున్నారు.స్థానిక మీడియా ప్రతినిధులపైనా అదే రీతిలో ప్రవర్తించినట్లు సమాచారం. సమాచారం సేకరించేందుకు వచ్చిన జర్నలిస్టులను నేను మండలాన్ని సెట్ చేస్తా, నేను చెప్పిందే తుది అంటూ బెదిరించాడని స్థానికులు చెబుతున్నారు .ఉన్నతాధికారుల నిర్లక్ష్యం ఫిర్యాదులు గాలిలో కలిశాయ్ గిరిజన, దళిత ఉద్యోగులు పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల మద్దతే వీరికి ధైర్యం ఇస్తోంది అని వారు మండిపడుతున్నారు .గిరిజన, దళిత సంఘాల ఆగ్రహం ఎస్ఐపై కఠిన చర్యలు డిమాండ్ కుల వివక్షకు పాల్పడిన పోలీసు అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. న్యాయం జరిగే వరకు మేము పోరాటం ఆపం” అని గిరిజన సంఘాల నాయకులు స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ స్వయంగా విచారణ చేపట్టి బాధితులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# ఇంట్లో స్వచ్ఛమైన గాలికి మొక్కలదే కీలక పాత్ర

-కాలుష్య యుగంలో ప్రజలను కాపాడేది మొక్కలే

సంగారెడ్డి అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



నేటి కాలుష్య యుగంలో, ప్రజలు తమ ఇళ్లలో స్వచ్ఛమైన గాలి కోసం మొక్కలను పెంచుకునే సాంప్రదాయాన్ని తిరిగి అందిపుచ్చుకుంటున్నారు. పీస్, లిల్లీ, కలబంద, హారిక, ఫామ్, స్నేక్ ప్లాంట్స్, పూల మొక్కలు, గాలిలోని దుమ్ము విష పదార్థాలను తొలగించి ఆక్సిజన్ ను విడుదల చేస్తూ ఇంటి వాతావరణాన్ని మెరుగుపరుస్తాయి స్నేక్స్ ప్లాంట్ రాత్రిపూట కూడా ఆక్సిజన్ను విడుదల చేయడం విశేషం అది నిద్ర నాణ్యతను పెంపొందించుతుంది. కాబట్టి ఇలాంటి మొక్కలను ప్రతి ఇంట్లో పెంచుకోవడం మన బాధ్యతగా భావించాలని ప్రజలు భావిస్తున్నారు. నేటి ప్రపంచ యుగంలో కాలుష్య యుగంలో బ్రతికేటటువంటి మనము రాజకీయ వాతావరణాలతో ఉన్నటువంటి మొక్కలు అడుగంటుతున్నాయి కాబట్టి ఇట్టి సమాజంలో మనము బ్రతకాలంటే ఆక్సిజన్ కంపల్సరీ అవసరం కాబట్టి మెరుగైన ఆక్సిజన్ ని పెంపొందించుకోవాలంటే ఇలాంటి మొక్కలను ఇళ్లల్లో పెంచుకోవడం మన బాధ్యత అని తెలుపుతు న్నాం. ప్రజల్లో అవినాభా సంబంధాలు మెరుగు పరుచుకుని ప్రతి ఇంట్లో కూడా ఇలాంటి మొక్కలను పెంచుకునే సంబంధం ఒకరినొకరు పలకరించుకొని ఇలాంటి మొక్కలను పెంచుకుంటే కాలుష్యాన్ని తగ్గించి ఆక్సిజన్ వాయువును పెంచుకొని ఆరోగ్యంగా ఉంటారని భావిస్తున్నారు.దాదాపుగా మొక్కలు లేని ఇళ్లల్లో హాస్పిటల్కు పెట్టే ఖర్చు ఎక్కువైతుంది కాబట్టి మొక్కలను ఎంచుకుంటే ఖర్చు ఏమి ఉండదు కాబట్టి మొక్కలను పెంచుకొని ఖర్చు తగ్గించుకొని మెరుగుపడే అవకాశాలు దాదాపుగా కనిపిస్తున్నాయి కాబట్టి అందరూ ప్రతి ఇంట్లో మొక్కలు పెంచుకోవాలని ప్రజలు తెలుపుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం అని రాష్ట్రంలో ఎక్కడ కూడా చెట్టు జామ లేకుండా వెళ్ళిపోతుంది కాబట్టి, ప్రతి ఇంట్లో మొక్కలను పెంచుకొని మన పోషణ పరిరక్షించుకోవాలని ప్రజల యొక్క నమ్మకాన్ని కూడా నిలబెట్టుకోవాలని తెలపడం జరిగినది. వాతావరణం లోని మార్పులు కూడా ప్రజలకు అనుకూలంగా రావడం లేదు ఎండలు కొడితే వాన వస్తుంది వాన వస్తే ఎండ వస్తుంది చలి పెడితే ఎండ కొడుతుంది ఏమిటి అనేది వాతావరణ శాఖకు అర్థం కాకుండా పోయింది కాబట్టి ఇలాంటి పరిస్థితుల్లో మనం ఇళ్లల్లో మొక్కలను పెంచుకోవడం మంచిదే అని ప్రజల భావిస్తున్నారు.

# అబ్దుల్ కలాం జీవితం నేటితరం యువతకు స్ఫూర్తిదాయకం

-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
-పటాన్చెరులో ఘనంగా మిస్సైల్ మాన్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 15 తెలంగాణ పత్రిక




అత్యంత సామాన్య కుటుంబం నుండి జీవితాన్ని ప్రారంభించి.. భారతదేశ అత్యున్నత రాష్ట్రపతి పదవి చేపట్టడంతో పాటు రక్షణ రంగంలో మిస్సైల్ మెన్ గా గుర్తింపు పొందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం నేటితరం యువతకు స్ఫూర్తిదాయకమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో గల అబ్దుల్ కలాం కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో ప్రత్యేకంగా కేజీ టు పీజీ విద్యా ప్రాంగణంలోనే ఆయన కాంస్య విగ్రహాన్ని సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రతిరోజు ఆయన విగ్రహాన్ని చూసినప్పుడల్లా ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాం జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. నేటితరం విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు. ప్రస్తుత సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాలను తరిమికొట్టాల్సిన గురుదర బాధ్యత విద్యార్థి లోకంపైన ఉందన్నారు.

# ఏపీజే అబ్దుల్ కలాం గారి 94వ జయంతి సందర్భంగా

-ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

-జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుక..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 15, (తెలంగాణ పత్రిక)





శేరిలింగంపల్లి నియోజకవర్గం, మాదాపూర్ డివిజన్ లో గల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ అవగాహన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏమ్, బసవలింగం, అధ్యక్షత వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య ఎస్, సుధాకర్ బాబు, ( హెచ్ సి యు మానవ వనరుల విభాగాధిపతి) మాట్లాడుతూ భారతరత్న అబ్దుల్ కలాం గారి జన్మదినోత్సవాన్ని జాతీయ విద్యార్థి దినోత్సవంగా జరుపుకుంటున్నాము, అందుకు కారణం విద్య పట్ల ఆయనకు ఉన్న లోతైన నిబద్ధత మరియు విద్యార్థులతో ఆయనకు ఉన్న అనుబంధం, సమాజంలో విద్యార్థుల ప్రాముఖ్యతను తెలియజేసేందుకు జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని ఈరోజు భారతదేశమంతటా జరుపుకుంటున్నము అని అన్నారు, భారతదేశ 11వ రాష్ట్రపతిగా, భారత అంతరిక్ష మరియు సైనిక పరిశోధనల పురోగతికి గణనీయమైన కృషి చేసిన అత్యుత్తమ విద్యా వేత్తలలో కలాంగారు ఒకరు, భారతదేశ అణు సామర్థ్యాలకు ఆయన విశేషమైన కృషి చేశారు అని అన్నారు, ఆయన డీ ఆర్ డీ ఓ అధిపతిగా, అలాగే ఇస్రో లో కూడా పనిచేశారు, ఫోక్రన్ అణు పరీక్షలలో కీలకపాత్ర పోషించారు, ఆయన శాస్త్రీయ విజయాలకు మించి విద్య అవిష్కరణ మరియు జాతీయ అభివృద్ధి కోసం కృషి చేసి యువతకు స్ఫూర్తి దాయకంగా నిలిచారు, ఆయన సరళత, దార్శనికత మరియు ప్రజల సంక్షేమం పట్ల నిబద్ధతలే ఆయనను దేశ చరిత్రలో ప్రియమైన అధ్యక్షునిగా చేశాయి, ఆయన నడవడిక మన అందరికి ఆచరణీయం, ఆయన బాలిస్టిక్ క్షిపణులను మరియు లాంఛ్ వెహికల్ టెక్నాలజీని అభివృద్ధి చేయడంతో విశేషమైన కృషి సల్పారు, అందుకనే ఆయనకు మిసైల్ మాన్ (క్షిపణి కర్త) అనే పేరు వచ్చింది. ప్రపంచ గగన వీధులలో భారత కీర్తి పతాకాన్ని యినుమడింపజేసిన గొప్ప అంతరిక్ష శాస్త్రవేత్త అని కొనియాడారు, ఆయన భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలపడానికి విజన్ 2020ని రూపొందించిన గొప్ప దార్శనికుడు. లక్ష్య సాధనలో సాంకేతికత, విద్యా మరియు స్థిరమైన అభివృద్ధి మొదలైన వాటి విలువను నొక్కి చెప్పారు, ఆయన గొప్ప మానవతావాది, వికలాంగులకు కృత్రిమ అవయవాల రూపకల్పన, అలాగే గుండె జబ్బుల వారికి అవసరమైన స్టంట్లు సామాన్య ప్రజలకు ధరలు అందుబాటులో ఉండే విధంగా స్టంట్ల తయారీలో కీలకపాత్ర పోషించారు, ఆయన అందించిన సేవలకు భారత ప్రభుత్వం భారతరత్నతో సత్కరించడం జరిగింది, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక విశ్వవిద్యాలయాలు ఆయనను గౌరవ డాక్టరేట్లు మరియు బిరుదులతో సత్కరించడం జరిగింది, అని తెలిపారు, ఆయన జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ అని కొనియాడారు, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో విలువలతో కూడిన గుణాత్మక విద్యను అభ్యసించడం ద్వారా అది దేశ భవిష్యత్తును మార్చగలదు, విద్య తోటే సంస్కారం అలవడుతుంది, అందుకు ఏకాగ్రత, పట్టుదల, కృషి మొదలైన వాటితో పాటు విద్యా రంగంలో వస్తున్న అనేక మార్పులకు అనుగుణంగా నూతన సాంకేతికతలో ప్రావీణ్యతలను సంపాదించుకోవాలి. అలాగే మద్యపానము, ధూమపానము, మాదకద్రవ్యాల వినియోగం వంటి చెడు అలవాట్లకు దూరముగా ఉండటం, సమయాన్ని వృధా చేసే సోషల్ మీడియాకు దూరంగా ఉండటం చాలా మంచిది, అంతే కాకుండా నిత్యము వ్యాయామము, మెడిటేషన్, యోగా చేయడం, పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, ప్రపంచ విద్యార్థులకు ధీటుగా రాణించి అన్ని అవకాశాలను అందిపుచ్చుకోవడానికై కలలు కని వాటి సాకారానికై కృషి చేసి, దేశాభివృద్ధిలో పాలు పంచుకొని మన దేశ కీర్తి ప్రతిష్టలను యినుమడింప చేయాలి, భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి, చేతి వ్రాత బాగుండాలి, నిత్యము పుస్తక పఠనము చేయాలి విద్య తోటే జ్ఞానము, ధైర్యము కలుగుతాయి అప్పుడే మనం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడి విజయం సాధించగలుగుతాము. అదే మనము కలాం గారికి అర్పించే నిజమైన నివాళి, అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి, నరోత్తమ రెడ్డి, చంద్రశేఖర్, శ్రీమతి మంగ, శ్రీమతి రోజమ్మ విద్యార్థిని, విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొత్తపల్లి కోటేశ్వరరావు, శివరామకృష్ణ, విష్ణుప్రసాద్, జనార్ధన్, పాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు..

# పత్తి రైతు కు మద్దతు ధర కొరకు స్లాట్ బుకింగ్ తప్పనిసరి

-కపాస్ కిసాన్ అప్ గురించి రైతు లకు అవగాహన సదస్సు

-కోకస్ మన్నూర్ ఏఈఓ సుప్రియ

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 15 :-



పత్తి రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు సీసీఐ కి పత్తి విక్రయించాలంటే కపాస్ కిసాన్ యాప్ లో తప్పనిసరిగా స్లాట్ బుక్ చేసుకోవాలని మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఏవో సుప్రియ అన్నారు. బుధవారం రోజునా ఇచ్చోడ మండలం లోని కోకస్ మన్నూర్ గ్రామపంచాయతీలో రైతుల చే సమావేశాన్ని ఏర్పాటు చేసి కపాస్ కిసాన్ యాప్ పై వ్యవసాయ శాఖ, అధికారిని సుప్రియ... అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ప్రాంతీయ రైతులందరూ హాజరై మాట్లాడారు. పత్తి రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు సీసీఐకి పత్తి విక్రయించాలంటే రైతులు ముందుగా కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకుని సిసిఐ కేంద్రానికి పత్తిని తీసుకెళ్లాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వం ఈ సీజన్లో పత్తి కొనుగోళ్ల కోసం కొత్త "కపాస్ కిసాన్" యాప్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం ఈ ఏడాది క్వింటాలు నాణ్యమైన పత్తికి రూ. 8110 రూపాయలు మద్దతు ధర నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నూతన యాప్ పై వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. కపాస్ కిసాన్ యాప్ లో వివరాల నమోదు తో సందేహాల నివృత్తి కోసం ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్ 18005995779 కేటాయించినట్లు తెలిపారు. ఈ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని యాప్ లో రైతు పేరు, జెండర్, పుట్టిన తేదీ, ఆధార్ నంబర్, గ్రామము, రైతు పట్టాదార్ పాస్ పుస్తకం నెంబర్, పంట సాగు చేసిన సర్వే నెంబర్, విస్తీర్ణం కులము, ఫోన్ నెంబర్ తదితర వివరాలను నమోదు చేసి రైతు ఫోటోని అప్లోడ్ చేస్తే స్లాట్ బుకింగ్ తేదీ వస్తుందని ఆరోజు రైతులు తమ పత్తి పంటను సీసీఐ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి తీసుకు వెళ్లాల్సి ఉంటుంది అన్నారు. పత్తి కొనుగోలులో దళారీ వ్యవస్థ ను నిర్మూలించి రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందించడంలో కపాస్ కిసాన్ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ఈ యాప్ పై వ్యవసాయ శాఖ మార్కెటింగ్ శాఖ సిబ్బంది తమ పరిధిలోని రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి రైతులందరూ ఈ యాప్ లో తమ వివరాలు నమోదు చేసుకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సుప్రియ గ్రామ రైతులు వినోద్, రాజేశ్వర్, దినేష్,ఉదవ్, ఉదయ్, సత్యం శంకర్ షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలు

-చిత్రపటానికి నివాళులర్పించిన డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి..

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 15:



భారత దేశానికి శాస్త్రసాంకేతిక రంగంలో అజరామరమైన సేవలు అందించిన భారత మాజీ రాష్ట్రపతి, ప్రజల అధ్యక్షుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా బుధవారం గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి,టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి కలిసి తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూడాక్టర్ కలాం జీవితం ప్రతి భారతీయ యువతకు ప్రేరణగా నిలుస్తుంది. ఆయన సాదాసీదా వ్యక్తిత్వం, నిబద్ధత,కృషి, దేశభక్తి అన్నీ కలిపి మనందరికీ మార్గదర్శకం. ఆయన కలలుగన్న విద్యావంతమైన, బలమైన భారత్ నిర్మాణం వైపే మనమందరం కృషి చేయాలి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిటియుసి రాష్ట్ర అధ్యక్షులుమోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ కలాం గారు మన దేశాన్ని అణ్వాయుధ రంగంలో స్వావలంబిగా తీర్చిదిద్దిన గొప్ప శాస్త్రవేత్త. ఆయన స్మరణ ప్రతి పౌరునిలో దేశభక్తి భావాన్ని మళ్లీ మేల్కొలపుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రవీణ్, డివిజన్ నాయకులు, స్థానిక కార్యకర్తలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## సమతా సైనిక్ దళ్ శిక్షణ శిబిరానికి అధిక సంఖ్యలో హాజరు కావాలి: అంబేద్కర్ సంఘం నాయకుల పిలుపు

వాంకిడి, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక):-



సరిహద్దు రాష్ట్రమైన మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లాలో అక్టోబర్ 16 నుండి ప్రారంభం కానున్న రాష్ట్రస్థాయి సమతా సైనిక్ దళ్ శిక్షణ శిబిరంలో జిల్లా నుండి ఎక్కువ మంది పాల్గొనాలని జిల్లా భారతీయ బౌద్ధ మహాసభ అధ్యక్షులు అశోక్ మహుల్కర్, జిల్లా సమత సైనిక్ దళ్ అధ్యక్షులు దుర్గం సందీప్ పిలుపునిచ్చారు. వాంకిడి జేత్వాన్ బుద్ధ విహార్ లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సమాజ సేవలో భాగంగా వాంకిడి మండలానికి చెందిన బాల బాలికలను,యువతీ యువకులను శిక్షణ శిబిరానికి పంపినట్లు తెలిపారు. జిల్లాలోని బౌద్ధ బాంధవులు తమ గ్రామాల నుండి అధిక సంఖ్యలో బాల బాలికలను,యువతీ యువకులను శిక్షణ శిబిరానికి శిక్షణకు పంపి శిబిరాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో బౌద్ధ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బంద్ కు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు

-బీసీ సంఘాల జేఏసి ఆధ్వర్యంలో



కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 15.

కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా సిపిఐ పార్టీ బాన్సువాడ ఇంచార్జి దుబాస్ రాములు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి విట్టల్ గౌడ్ మాట్లాడుతూ.... బీసీలకు 42 రిజర్వేషన్ కల్పించే విషయంలో హైకోర్టు స్టే ఇవ్వడం అన్యాయమని బీసీ బిడ్డలకు అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ కోసం రాజ్యాంగంలోని 9వ. షెడ్యూల్లో చేర్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసినప్పటికీ అగ్రవర్ణాల నాయకులు పాలకులు కుట్రలు పన్నుతున్నారన్నారు. బీసీ బిడ్డలు అన్ని కులాల వృత్తుల నాయకులు కులవృత్తులు వారు ఈ సంపూర్ణ మద్దతు బందులో పాల్గొని బీసీల ఐక్యతని చూపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నల్ల గంగాధర్ బుడాల రాములు నీలి శంకర్ ప్రసాద్ కప్ప హనుమాన్లు రాజు తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ కాలనీలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంఎల్ఏ సంజయ్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 15

జగిత్యాల పట్టణ అర్బన్ హౌసింగ్ కాలని డబల్ బెడ్ రూం,ఇందిరమ్మ ఇండ్ల కాలని నూకపల్లి లో అభివృద్ధి పనులను మున్సిపల్ అధికారులు,జగిత్యాల పట్టణ నాయకులతో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.అర్బన్ హౌసింగ్ కాలనీ శివారు లో జగిత్యాల డంపింగ్ యార్డు ను పరిశీలించి,డంపింగ్ యార్డు వద్ద నిర్మించే ప్రహారీ నిర్మాణం పనులు పరిశీలించి డంపింగ్ యార్డు వద్ద అకాల వర్షాలు,వరద ప్రభావ ప్రాంతాలలో కల్వర్టు, పైప్ లైన్ ల ఏర్పాటు ప్రదేశాలను పరిశీలించి,డంపింగ్ యార్డు కు ప్రభుత్వం కేటాయించిన 12 ఎకరాల స్థలానికి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు లేకుండా హద్దుల వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు చేశారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో నాయకులు అడువాల లక్ష్మణ్ ,కమిషనర్ స్పందన డిఇ లు మిలింద్, ఆనంద్, ఎఇ అనిల్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి,శ్రీకాంత్,నాయకులు ఖలీల్,రాజు,స్వామి,విజయ, మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా ఎంపికైన డిఎస్పి లను అభినందించిన జిల్లా ఎస్పీ

-అశోక్ కుమార్ ఐపీఎస్.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 15

జగిత్యాల జిల్లా కు చెందిన అభ్యర్థులు ఇటీవల వెలువడిన గ్రూప్ 1 ఫలితాల్లో డిఎస్పి హోదాకు ఎంపికైన విష్ణువర్ధన్ రెడ్డి, ప్రతిభ లు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ వారిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సేవ ఒక మహత్తరమైన బాధ్యత అని ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడమే నిజమైన విజయమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిష్పక్షపాత0గా ఉంటూ క్రమశిక్షణతో సేవాభావంతో ప్రజలకు సేవ చేస్తూ పోలీస్ శాఖ కు మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. విధుల్లో అత్యుత్తమంగా రాణించి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘుచందర్,ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్,అభ్యర్థుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 15 :-



ఇచ్చోడ మండలంలోని అడేగామా-బి గ్రామంలో గల పాడి పశువులకు అలాగే ఎడ్లకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ గోవింద్ నాయక్ తో పాటు పశు వైద్య సహాయకురాలు సంధ్య మరియు పశు వైద్య సిబ్బంది చంద్రశేఖర్,రమేష్ మరియు పాడి రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## జనహిత సేవా సంస్థ సభ్యులకు సిపిఆర్ పై అవగాహన సదస్సు



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 15 :-

ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తల మాద్రి పరిధిలోని పటువారి గూడ మండపంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల ఆదేశాలతో జనహిత సేవా సంస్థ సభ్యులకుసిపిఅర్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 13-2025 నుండి అక్టోబర్- 17 2025 వరకు సిపిఅర్ పై అవగాహన సదస్సులు జరుగునున్నాయి సిపిర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని తెలియజేయడం జరిగింది. అలాగే కార్డీఓ పుల్మనరీ రెసుసైటేషన్, రెస్క్యూ బ్రీతింగ్ (సిపిర్)ను ఏ విధంగా చేయాలో చేసి చూపించడం జరిగింది గడిచిన కొన్ని సంవత్సరాల నుంచి చాలామంది గుండె జబ్బులు బారిన పడుతున్నారు మరియు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగిన వారికి సిపిఆర్ చాలా కీలకంగా ఉంటుంది సిపిఆర్ చేసినట్లయితే అటువంటి వారు తొందరగా కోలుకుని అవకాశం ఉంటుందని ఇచ్చోడ పీహెచ్ (కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్) బ్రహ్మానంద రెడ్డి ఆరోగ్య కార్యకర్త సుభాష్ జనహిత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మనోహర్ రెడ్డి కార్యదర్శి రమేష్ ఉపాధ్యక్షులు బోడ్డు భోజన్న, లక్ష్మారెడ్డి, నరసయ్య, కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు.

## వరిధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



కరీంనగర్ టౌన్,అక్టోబర్15(తెలంగాణ పత్రిక)

మానకొండూర్ మండలం దేవంపల్లి, కెళ్ళేడు,రంగపేట,పచ్చునూర్, లక్ష్మీపూర్ గ్రామాలలో ఐకేపీ, సింగిల్ విండో ఆధ్వర్యాలలో ఏర్పాటుచేసిన వరిధాన్య కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ.

## విద్యార్థులకు సిపిఆర్ పట్ల అవగాహన



ఆత్మకూర్ అక్టోబర్ 15, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కె స్పందన కార్డియో పల్మనరీ పునరుజ్జీవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గుండెకు సంబంధించిన నొప్పి అకస్మాత్తుగా వస్తే దాని నుండి ఎలా సంరక్షించుకోవాలనో పిల్లల ద్వారా కార్యరూపంలో చేసి అవగాహన కల్పించారు. అలాగే కార్డియోకి సంబంధించిన మెలకువలను శాస్త్రీయంగా ఎలా చేయాలో పిల్లలందరికీ అర్థమయ్యే రీతిలో బోధించారు .ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ కే స్పందన సిహెచ్ఓ జునేది, ఎంపీహెచ్ఎస్ సంపత్ , రాజ్యలక్ష్మి ,ఎం పి హెచ్ ఎ పి అనిల్ కుమార్ ,ఏఎన్ఎం సునీత ,ఆశలు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ పై బుర్రకథతో సెయింట్ ఆంటోనీ స్కూల్ విద్యార్థుల ప్రచారం

సంగారెడ్డి అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



సంగారెడ్డి పట్టణంలోని సెయింట్ ఆంథోని పాఠశాల విద్యార్థులు బుధవారం హెల్మెట్ ధరించడం ప్రాణాలను కాపాడుతుందని తెలియజేస్తూ బుర్రకథ కార్యక్రమాన్ని నిర్వహించారు. బైక్పై వెళ్లే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని తమ పాటలు రూపంలో విద్యార్థులు ప్రదర్శన ఇచ్చారు. హెల్మెట్ పెట్టుకోరా తమ్ముడా తానే తందానా అంటూ అందరినీ ఆకట్టుకుంటూ చిన్నారులు చేసిన బుర్రకతకు ఆసక్తిగా అందరూ తిలకించారు. నిజమైన ట్రాఫిక్ రూల్స్ ప్రకారం అందరూ హెల్మెట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఇలాంటి సందేశాలు ఇస్తూ పాఠశాల విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం ఉద్దేశం ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడమేనని సెయింట్ ఆంథోనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాడుతాం

-పల్నాటి యాదయ్య

రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 15 తెలంగాణ పత్రిక.

బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జీవో నెంబర్ 9ను అమలు పరచాలని బీసీ హక్కుల సాధన సమితి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్నాటి యాదయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం శంషాబాద్ పట్టణ కేంద్రం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు, రాష్ట్ర సమితి సభ్యులు ఒరుగంటి యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలు అందరు కలిసి 62% ఉంటే రాష్ట్ర ప్రభుత్వం 42 శాతానికి స్థానిక ఎన్నికలలో అభ్యర్థులు ఖరారు చేసిన తర్వాత బీసీల కడుపు కొట్టేలా అగ్రకులాలు



అవలంబిస్తున్నాయని వాటిని తిప్పి కొట్టడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18 వ తారీఖున పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం రాస్తారోక నిర్వహించనున్నట్లు, రాష్ట్ర ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లి బీసీలకు రావాల్సిన వాటాను పొందే వరకు పోరాడుతామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి బుద్ధుల జంగయ్య . రైతు సంఘం రాష్ట్ర నాయకులు ప్రభు లింగం,సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రచ మల్ల యాదగిరి, ఎం ఏ రియాజ్,నీలమ్మ సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి, జిల్లా సమితి సభ్యులు ఆనంద్ గౌడ్ నీలమ్మ రమావత్ సక్రు నాయక్, కమలమ్మ, యాదమ్మ మంజుల,చేవెళ్ల మండల కార్యదర్శి సత్తిరెడ్డి గండిపేట్ మండల కార్యదర్శి మల్లేష్, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి సురేష్, శంకర్పల్లి మండల కార్యదర్శి సుధీర్, బిఓసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అన్నెపు ప్రభు. డి జంగయ్య కే రాములు బి చంద్రయ్య ఆనంద్ టి శంకరయ్య నరేందర్ పాల్గొన్నారు.

## గాయత్రీ లో ఘనంగా "అంబిషన్ డే" వేడుకలు

పెద్దపల్లి,నియోజకవర్గం అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక)

డాక్టర్ ఏ.పి.జె.అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని "అంబిషన్ డే" కార్యక్రమం స్థానిక పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని బుధవారం రోజున గాయత్రి విద్యానికేతన్ అమర్ నగర్ లో నిర్వహించడం జరిగింది.గాయత్రి పాఠశాలలో భారత దేశ గర్వకారణమైన శాస్త్రవేత్త,మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె.అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా విద్యార్థుల కోసం "అంబిషన్ డే" పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.కలాం ఎప్పుడూ చెప్పినట్లు "కలలు కనండి వాటిని సాధించేందుకు ఆచరణలో కృషి చేయండి"అనే సందేశం పిల్లల జీవితాల్లో నిలిచేలా చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ భవిష్యత్తు కలలు ఏమిటి,తాము ఎలా ఎదగాలనుకుంటున్నారు,ఆ లక్ష్యాలను సాధించడానికి ప్రస్తుతం ఏ విధంగా శ్రమిస్తున్నారు అనే విషయాలను తమ మాటల్లో నమ్మకంతో



వ్యక్తపరచి అందరినీ ప్రేరేపించారు.కార్యక్రమంలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు సుమారు 150 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ,మన మాజీ రాష్ట్రపతి అయిన అబ్దుల్ కలాం సేవలను కొనియాడారు. వారు మన దేశ రక్షణ వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారని, మన దేశం సాంకేతికంగా స్వతహాగా ఎదిగేటట్టుగా కూడా ఎన్నో గణనీయమైన మార్పులు చేపట్టారని, ప్రపంచంలోనే మన దేశం గర్వించ దగ్గ స్థానంలో నిలబడేందుకు అబ్దుల్ కలాం కృషి ఎంతో ఉందని కొనియాడారు.కరస్పాండెంట్ అల్లంకి రజని అబ్దుల్ కలాం జీవితాన్ని మనం ఆదర్శంగా తీసుకొని ఆకాశమే హద్దుగా ఎదగాలని చిన్నప్పటి నుండే పిల్లల్లో వారి ధ్యేయం పట్ల మనం ఒక ఆలోచన చిగురింపజేసి అది సాధించేందుకు వారు కృషి చేసే విధంగా మన తోడ్పాటున అందించాలని,అబ్దుల్ కలాం జీవితాన్ని ఆశయంగా తీసుకోవాలన్నారు.ఎదగాలనే సంకల్పం మనసులో ఉంటే ఎటువంటి పరిస్థితుల్లోనైనా మనం మన ఆశయాన్ని సాధించగలమని సందేశాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిల్లలు డాక్టర్, లాయర్, ఇంజనీర్, న్యాయాధికారి ,రైతు ,శాస్త్రవేత్త , పోలీస్ అధికారి ఆర్మీ అధికారిగా పిల్లలు వారి ఆశయాలను వెలిబుచ్చారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సీపీఆర్ పై అవగాహన తప్పనిసరి :అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

-జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఉద్యోగులు, సిబ్బందికి సదస్సు

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 15(తెలంగాణ పత్రిక)

సీపీఆర్(కార్డియో పల్మనరీ రిసోసియేషన్)పై అందరికీ తప్పనిసరిగా అవగాహన ఉండాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పేర్కొన్నారు.సీపీఆర్ అవగాహన వారోత్సవాల సందర్భంగా ఈ నెల 13 వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో బుధవారం అన్ని శాఖల ఉన్నతాధికారులు,సిబ్బందికి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్వయంగా సీపీఆర్ చేసి చూపించగా,ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నాగార్జున మాట్లాడారు.ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అందరికీ సీపీఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించే ప్రయత్నంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఒక వ్యక్తికి అకస్మాత్తుగా కార్డియాక్ అరెస్టు





అయినప్పుడు వారికి సీపీఆర్ చేసినట్లయితే ప్రమాదం నుంచి కాపాడగలుగుతామన్నారు.ఇది లేకపోవడం వలన మరణాలు సంభవిస్తున్నాయని,సీపీఆర్ ట్రైనింగ్ సడన్ కార్డియాక్ అరెస్టు అయినప్పుడు ప్రథమ చికిత్స అందించాలని పేర్కొన్నారు.కార్డియాక్ అరెస్టు అయిన వారి వివరాలు 108 అంబులెన్స్ కు సమాచారమిస్తూ,వాహనం వచ్చే వరకు సీపీఆర్ చేస్తూ,ఊపిరి అందిస్తే ఒక నిండు ప్రాణాన్ని కాపాడొచ్చని తెలిపారు.పలువురు ఉద్యోగులతో సీపీఆర్ విధానాన్ని తెలుసుకున్నారు.పలువురు ఉద్యోగుల అనుమానాలు నివృత్తి చేశారు.సీపీఆర్ అనేది సడన్ కార్డియాక్ అరెస్టు,స్పందనలో కీలకమైనదని,గుండె అకస్మాత్తుగా కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు,మెదడు ఇతర ముఖ్యమైన అవయవాలకు రక్తప్రసరణకు అంతరాయం ఏర్పడి వెంటనే సహాయం అందించకపోతే మెదడు దెబ్బతినడం లేదా మరణం నిమిషాల్లో సంభవిస్తుందని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత,వైద్యులు,జిల్లా అధికారులు,ఇతర శాఖల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ పట్టణంలో సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం

-మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్లే రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 15 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ లోని ఓ ప్రయివేట్ గార్డెన్ లో సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్లే రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు పాల్గొన్నారు. ముఖ్య అతిధులుగా రాజ సింగ్, బద్దం ఇంద్ర కరణ్ రెడ్డి, లు హాజరై ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షుల నియామకానికి



దరఖాస్తులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ ఎమ్మెల్లే రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు మాట్లాడుతూ... డిసిసి అధ్యక్షుల నియామకం చాలా శూన్యంగా, పరదర్శకంగా సాగుతుందన్నారు. సరైన నాయకునికి ఎన్నుకొని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షున్ని నియమించాలన్నారు. రాబోయే గ్రామ మండల స్థాయి ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేసి జెడ్పి సిటును కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం మాజీ ఎమ్మెల్లే రాథోడ్ బాపూరావు, ఆదిలాబాద్ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్, డిసిసీబీ చేర్మెన్ భోజ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని చక్కర్ నగర్ ఈరోజు12 గంటలకు బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి కోసం చేయడం జేఏసీ ఏర్పాటు చేయడం జరిగింది

తెలంగాణ పత్రిక. బోధన్. అక్టోబర్ 16.

ఈ సమావేశానికి అన్ని కులాల నుంచి కుల సంఘాల పెద్దలు పాల్గొనడం జరిగింది . ఈ సమావేశంలో బీసీ సంఘాల జేఏసీ కన్వీనర్ గా గాండ్లరవీందర్ యాదవ్ గారు మరియు మారోజు సుధాకర్ చారి గారు వర్కింగ్ చైర్మన్ గా మరియు కో కన్వీనర్లుగా గుమ్ముల అశోక్ రెడ్డి అబ్బాగోని గంగాధర్ గౌడ్ సిరివెసు సంతోష్
రాజులదేవి పవన్ కుమార్ జంగం నర్సింగ్ అప్పా జి శేఖర్ లక్ష్మణ్ పటేల్ హనుమండ్లు చారి బి ఆశోక్ గౌడ్ జక్కా సంజు పటేల్ అశోక్ చారి ఆర్ శ్రీనివాస్

**ముఖ్య సలహాదారులు గా**

నక్క లింగన్న యాదవ్ బీర్కూర్ శంకర్ (బుజ్జి ) తోకల గంగారెడ్డి రుద్ర సత్యనారాయణ చిలుక రాములు మాధవ్ గౌడ్ మీడియా ఇంచార్జి మరియు కో కన్వీనర్ గా నాగుల రవి శంకర్ గౌడ్ మరియు



ముందు ముందు ఉద్యమానికి అనుగుణంగా కమిటీని విస్తరించడం జరుగుతుంది

# మొదటి విడత మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళ కు యువతకు ఆహ్వానం

-5 మండలాల యువత, ప్రజలు ఈ నెల 18 వరకు వివరాలను పోలీస్ స్టేషన్ నందు నమోదు చేసుకోవాలి

-వాహన నియమ నిబంధనలు పాటించేలా చర్యలు.

-నార్నూర్, గాదిగూడ, బజార్హత్నూర్, సిరికొండ, బీంపూర్ మండలాల యువతకు మొదటి విడతలో సదవకాశం.

-ఆధార్ కార్డు, టెన్త్ క్లాస్ మెమో లేదా అడ్రస్ ప్రూఫ్ జిరాక్సను పోలీస్ స్టేషన్ నందు అందజేయాలి.

-ఆన్లైన్ నందు లేదా మీసేవ సెంటర్లలో రుసుములు చెల్లించాలి.

-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 15 :-



ఆదిలాబాద్ జిల్లాలో నిరుపేద యువతీ, యువకులు, ప్రజలు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు వాహన నియమ నిబంధనలు పాటించడానికి ప్రత్యేకంగా జిల్లా పోలీసు యంత్రాంగం తరపున మొదటి విడత 5 మండలాలలో మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు, ఈ సందర్భంగా 5 మండలాలు నార్నూర్, గాదిగూడ, బజార్హత్నూర్, సిరికొండ, బీంపూర్ లలో యువత, ప్రజలు తమ యొక్క ఆధార్ కార్డు మరియు అడ్రస్ ప్రూఫ్ లేదా టెన్త్ క్లాస్ మెమో జిరాక్సులను సంబంధిత పోలీసు స్టేషన్ల నందు అందించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వీరూ మొదటగా ఆన్లైన్ నందు లేదా. మీసేవ కేంద్రాల్లో లర్నింగ్ లైసెన్స్ కై 600 రూపాయల రుసుము చెల్లించవలసిందిగా ఉంటుందని, తదుపరి లర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ వచ్చిన తర్వాత నెల రోజుల నుండి ఆరు నెలల లోపు పర్మినెంట్ లైసెన్స్ కొరకు 1200 రూపాయల రుసుమును ప్రభుత్వానికి చెల్లించవలసింది ఉంటుందని తెలియజేశారు. ఈ మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళా ను ప్రజలు, యువత పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈనెల 18వ తారీకు వరకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యువత ప్రజలు వాహన నియమనిబంధనలు పాటించాలని ప్రమాదాలకు గురి కాకుండా లైసెన్సులు నియమాలు ఉపయోగపడతాయని సూచించారు.

# గాలి పోచమ్మ ఆలయ జీర్ణోదరణ, ప్రతిష్టాపన: ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



అక్టోబర్ 15 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి పట్టణం రాజంపేటలోని గాలి పోచమ్మ నగర్ లో గల గాలి పోచమ్మ దేవి ఆలయ జీర్ణోదరణ ప్రతిష్టాపన కార్యక్రమం నవంబర్ ఒకటవ తేదీన శనివారం జరగనుంది. ఈ సందర్భంగా ఆలయ భక్త బృందం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించింది. ఈ కార్యక్రమంలో శ్రీ గాలి పోచమ్మ దేవి విగ్రహంతో పాటు నాగులదేవి దేవత విగ్రహాల ప్రతిష్టాపన జరుగుతుందని సంగారెడ్డి పట్టణంలోని వివిధ కాలనీలా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులై తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ భక్త బృందం మరియు శ్రీధర్ మహేంద్ర శ్రీనివాసులు తెలిపారు.

# గీతంలో ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 15 తెలంగాణ పత్రిక





గీతం స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌లోని అప్లైడ్ సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో అక్టోబర్ 10 నుంచి 16 వరకు ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశ్యం మానసిక ఆరోగ్యంపై విద్య, అవగాహన పెంపొందించడం, అలాగే సామాజిక వివక్షకు వ్యతిరేకంగా బలమైన వాదనను ప్రోత్సహించడం. 'మానసిక ఆరోగ్యం లేకుండా సంతోషంగా ఉండలేరు' అనే నినాదంతో ప్రారంభమైన ఈ వారోత్సవాల్లో, వ్యక్తుల మానసిక శ్రేయస్సు సంక్షోభ సమయంలో మరింత ముఖ్యమని, అది ప్రాణాలను కాపాడడమే కాక మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తుందని నిర్వాహకులు తెలిపారు. వారం రోజుల పాటు విద్యార్థులు ఆర్ట్ థెరపీ కార్యశాల, మైండ్ క్వెస్ట్ (కెరీర్, ఆరోగ్యం, వ్యక్తిత్వం, సంబంధాలపై మానసిక స్థితి అంచనా), ఆతిథ్య ఉపన్యాసాలు, స్కిట్, ఓపెన్ మైక్ వంటి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదనంగా కృతజ్ఞతా చెట్టు, భావోద్వేగాల బూత్, బయో మోడల్ ప్రదర్శనలు, లెటర్స్ టు యువర్ ఫ్యూచర్ సెల్ఫ్ వంటి సృజనాత్మక కార్యక్రమాలు కూడా విద్యార్థుల్లో ఆత్మపరిశీలన, సానుభూతిని పెంపొందించేలా నిర్వహించారు. అధ్యాపకులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేసి, రోజువారీ జీవితంలో స్వీయ సంరక్షణ, భావోద్వేగ సమతుల్యత, మానసిక శ్రేయస్సు ప్రాముఖ్యతను వివరించారు. మానసిక సమస్యలపై ప్రజా అవగాహన అవసరం: డాక్టర్ దల్జీత్ కౌర్ వివక్ష, సంస్కృతి, మనస్సు విప్పడం అనే అంశంపై ఆతిథ్య ఉపన్యాసం చేసిన డాన్ హెల్తీ మైండ్స్ వ్యవస్థాపకురాలు, కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్ డాక్టర్ దల్జీత్ కౌర్ మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం గురించి మాట్లాడటంలో దాపరికం లేకుండా వ్యవహరించాలి, సహాయం కోరడంలో సంకోచం వద్దని అన్నారు. ఇంగ్లాండ్‌లోని 'టైమ్ టు చేంజ్' ప్రచారం గురించి వివరించిన ఆమె, మానసిక అనారోగ్యాన్ని బలహీనతగా భావించే సామాజిక పక్షపాతాలను ఎదుర్కోవడానికి భాషా సంస్కరణలు మరియు వ్యక్తిగత అనుభవాల పంచుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. సంస్కృతిని మానసిక శ్రేయస్సు కోసం వనరుగా చూడాలని, మానసిక వ్యాధిగ్రస్త యువతకు వివక్ష లేకుండా మద్దతు ఇవ్వడం అత్యవసరమని ఆమె అన్నారు.

# మంచినీటి సరఫరాను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



పెద్దపల్లి,నియోజకవర్గం అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక)

మున్సిపల్ కొళాయిల ద్వారా సరఫరా అవుతున్న మంచినీరు ను సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పరిశీలించారు.గత వారం రోజులుగా మంచినీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురు కావడంతో వాటిని అధిగమించి మానేరు వాగులో బావిని పరిశీలించిన అనంతరం బాగుపరచిన మోటార్లను బావిలోకి దింపి మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మానేరు వాగు ద్వారా త్రాగునీరు యధావిధిగా సప్లై చేపట్టడంతో బుధవారం నల్లాల ద్వారా ఇంటింటికి సరఫరా అవుతున్న నీరును పరిశీలించారు.వాటర్ ట్యాంకులను బావిని ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ స్వచ్ఛమైన త్రాగునీరును ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నామని బ్లీచింగ్ పౌడర్ కల్పిన నీరును సరఫరా చేపడుతున్నామని తెలిపారు. ఇంటికి 45 నిమిషాల చొప్పున త్రాగునీరు అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు కొళాయి ద్వారా వచ్చే నీళ్లను పొదుపుగా వినియోగించు కోవాలని త్రాగునీరు అవసరాలకు వాడుకోవాలని సూచించారు. మంచినీటి సరఫరాలో ఇబ్బందులు ఏవైనా ఎదురవుతే సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.కమిషనర్ వెంట వాటర్ సప్లై సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.ం

# రైతులు పాడి పరిశ్రమపై దృష్టి సారించాలి

-ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

-కోనరావుపేట మండలం పల్లిమక్తలో గాలికుంటు నివారణ టీకాల పంపిణీ

-హాజరైన కలెక్టర్ ఎం హరిత

కోనరావుపేట అక్టోబర్ 15(తెలంగాణ పత్రిక)





రైతులు పాడి పరిశ్రమ అభివృద్ధిపై దృష్టి సారించాలని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం పల్లిమక్తలో బుధవారం నిర్వహించగా,ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,కలెక్టర్ ఎం.హరిత హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు.రైతులు వ్యవసాయంతోపాటుగా పాడి పశువుల పెంపకంపై దృష్టి సారించాలని సూచించారు.దీంతో రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు.జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సబ్సిడీ పై 200 యూనిట్ల గేదెలను రైతులకు ఇటీవల పంపిణీ చేశామని గుర్తు చేశారు.పశు సంపదను కాపాడితే రైతుకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు.ఆసక్తి,అర్హత ఉన్న రైతులకు పశువులు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.మధ్య మానేరు రిజర్వాయర్ నిర్వాసితులకు పాడి పరిశ్రమ కింద ఉపాధి కల్పించేందుకు ఇటీవల ఆ శాఖ మంత్రిని కలిశామని వివరించారు.భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు.రైతును రాజు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ప్రభుత్వ విప్ తెలిపారు.సాగుకు అన్ని విధాలుగా మద్దతుగా నిలుస్తున్నామని పేర్కొన్నారు.రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.మల్కపేట రిజర్వాయర్ పనులు పూర్తి చేసి,కోనరావుపేట,ఎల్లారెడ్డిపేట మండలాలకు సాగు నీరు అందించి పంటలను కాపాడమని గుర్తు చేశారు.ఈ ఏడాది రిజర్వాయర్ లో రెండు టీఎంసీల నీటిని నిలువ ఉంచామని,వచ్చే ఏడాది మూడు టీఎంసీల నీటిని నిలువ పెట్టనున్నామని పేర్కొన్నారు.కాలువలు పూర్తి చేసి కోనరావుపేట మండలంలోని దాదాపు 10 గ్రామాలకు సాగునీటిని అందించామని గుర్తు చేశారు.మల్కపేట కు రూ. 12 కోట్ల బిల్లులు చెల్లించామని తెలిపారు.రుద్రంగి కలికోట సూరమ్మ చెరువుకు రూ. 75 కోట్లు మంజూరు చేయగా,పనులు వేగంగా ముందుకు వెళ్తున్నాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వెల్లడించారు.నాగారానికి రోడ్డు వేయించామని,పల్లిమక్తలో రూ. 1 కోటి 50 లక్షలతో రోడ్డు వేయనున్నట్లు తెలిపారు.

**ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి::కలెక్టర్ ఎం.హరిత**

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని,ఆర్థికంగా వృద్ధి చెందాలని కలెక్టర్ ఎం.హరిత పేర్కొన్నారు.కలెక్టర్ మాట్లాడారు.వ్యవసాయంతో పాటుగా రైతులు అనుబంధంగా పశువులను పెంచుకోవడంతో ఆర్థికంగా మేలు చేకూరుతుందని తెలిపారు.ప్రభుత్వపరంగా అర్హులైన రైతులకు పశు వులు,కోళ్లు ఇతర జీవాలను ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు.గాలికుంటు వ్యాధి నివారణే లక్ష్యంగా ప్రభుత్వం టీకాలు పంపిణీ చేస్తుందని వెల్లడించారు.పశువుల పెంపకందారులు తమ గ్రామాల్లో పశువైద్యాధికారులు నిర్వహించే శిబిరాలకు జీవాలను తీసుకెళ్లి టీకాలు వేయించాలని సూచించారు.పశువులు ఉండే పరిసరాలు నిత్యం శు భ్రంగా ఉండేలా చూసుకోవాలని దీంతో అవి ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు.పశువుల పెంపకం దారులు ఏటా అందజేసే టీకాలను జీవాలకు వేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్,ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య,తహసీల్దార్ ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

# ఆహార కల్తీని అడ్డుకోలేరా..?ఎఫ్ఎస్ఎస్ ఏఐ పై విమర్శలు...




సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 15:

ఇండియాలో అత్యంత అవినీతి – పనికిరాని సంస్థ ఎఫ్ఎస్ఎస్ ఏఐ అని నెటిజన్లు ఫైరవుతున్నారు.మార్కెట్లో కల్తీ ఆహారం,నాణ్యత లేని ప్యాకేజ్డ్ ఫుడ్లు యథేచ్ఛగా అమ్ముడవుతున్నాఈ సంస్థ పట్టించుకోవట్లేదని ఆరోపిస్తున్నారు.సమస్య వచ్చిన తర్వాతే స్పందిస్తోందని మండి పడుతున్నారు.ఆరోగ్య సమస్యలకు ప్రధాన కారణమైన కల్తీ ఆహారాన్ని నియంత్రించ డానికి క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఏపీజే అబ్దుల్ కలాం, దాదాసాహెబ్ గైక్వాడ్ జయంతి వేడుకలు

వాంకిడి, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో బుధవారం మాజీ రాష్ట్రపతి భారతరత్న డా. ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి, బహుజన నేత దాదాసాహెబ్ గైక్వాడ్ 123వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. బౌద్ధ సంఘం, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ, అబ్దుల్ కలాం సేవలు దేశానికి చిరస్మరణీయమన్నారు. అలాగే దాదాసాహెబ్ గైక్వాడ్ ఆయన జీవితమంతా అణగారిన వర్గాల గౌరవం కోసం, మానవ సమానత్వం కోసం, విద్య మరియు హక్కుల కోసం సాగిన నిరంతర పోరాట గాథ అని ఆయన పేర్కొన్నారు.10 ఏళ్ళు ఎంపీ గాను 8 ఏళ్లు రాజ్య సభ సభ్యులు గాను కొనసాగి నిరుపేదల కోసం పోరాటం చేశారని వారు తెలిపారు. కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్,భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి ,ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, కార్యదర్శి రోషన్, నాయకులు శ్యామ్ రావు లహూజీ దుర్గే,దీపక్, ప్రశాంత్, రమేష్, విఠల్, నాగ్ సేన్, చింటూ ,అరుణ్ ,నూతన్, శ్రీధర్ పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజం



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు,

ఏటూరు నాగారం(తెలంగాణపత్రిక)జిల్లా బ్యూరో



ఎటూరునా గరం, మండలానికి చెందిన జనగం నాగేష్ అనారోగ్య కారణముతో మరణించడం జరిగింది అదితెలుసుకున్న ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు, వారి దిశ దిన కర్మకు ఆర్థిక సహాయం మండల బీఆర్ఎస్ ద్వారా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు. ఎండి ఖాజా పాషా, తాడూరి రఘు, సప్పిడి రాంనర్సయ్య, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, వావిలాల పోశయ్య, బట్టు రమేష్, వావిలాల ముత్తయ్య, దేపాక శ్రీరామ్, దడిగల లక్ష్మణ్, వావిలాల రామ్ నర్సయ్య, జాడి మల్లయ్య, జాడి సమ్మయ్య, జనగం లక్ష్మయ్య, జనగం ఓంకారం, జనగం వెంకన్న, జనగం సమ్మయ్య, జనగం శివ, జనగం సమ్మక్క, జనగం లక్ష్మి, తదితరులు పాల్గొనడం జరిగింది,

## జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ

-మార్కెట్ కమిటీ చైర్మన్ గోపిక-జితేందర్ రెడ్డి

వెల్గటూర్ అక్టోబర్ 15(తెలంగాణ పత్రిక)



జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా ఎండపల్లి మండల పశువైద్య శాఖ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల శిబిరాల్లో భాగంగా నేడు ఎండపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డా. బూర మనోజ్, పశువైద్య సిబ్బంది, ఏఎంసీ డైరెక్టర్లు ద్యావ మహిపాల్ రెడ్డి, మాచర్ల సంజీవ్, నాయకులు బోరుకుంట రాజయ్య, ముచ్చర్ల కొమురయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ కబడ్డీ నిర్వహణపై ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



పినపాక ఆర్ సి,, అక్టోబర్ 15(తెలంగాణ పత్రిక)

నేషనల్ కబడ్డీ క్రీడల నిర్వహణకు పినపాక మండల పరిధిలో గల ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ పాఠశాల ఎంపిక కావటం గర్వకారణమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ పాఠశాల గ్రౌండ్ పరిశీలించి అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. జాతీయస్థాయి క్రీడలు కావున ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడవలసిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగయ్య, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉడుముల లక్ష్మీరెడ్డి, జెసిబి శ్రీనివాసరెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బండారు సాంబ, పిడి వీరన్న, పూర్వ విద్యార్థుల తోట గంగాధర్, శ్రీరామ్ బృహస్పతి, తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లాలి: ఎంఈఓ నాగయ్య



పినపాక ఆర్సి, అక్టోబర్ 15(తెలంగాణ పత్రిక)

అబ్దుల్ కలాం ఆశయాలను విద్యార్థులు ముందుకు తీసుకువెళ్లాలని పినపాక ఎంఈఓ నాగయ్య అన్నారు. బుధవారం పినపాక మండల పరిధిలోగల ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు విద్యార్థుల నడుమ నిర్వహించారు .ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన జీవిత కాలం మొత్తం విద్యార్థుల కోసమే కృషి చేశారని తెలిపారు. ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాం లాగా ఎదిగి దేశానికి సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు తిరుపతిరెడ్డి, పిడి వీరన్న, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఆదివాసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి...

-గుబిడి గ్రామంలో గుస్సాడీ సంబరాలు
-దండారి వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.
-ఆదివాసీలు సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేసేలా వేడుకలను నిర్వహించాలి
-ఆదివాసీల అభివృద్ధికి విద్య పై ప్రాధాన్యతను కేటాయించాలని సూచన.
-పిల్లలకు చదువు పట్ల ఆసక్తిని పెంచేలా తల్లిదండ్రులు ప్రవర్తించాలి
-వైద్య సమస్యలకు వైద్యులను సంప్రదించి ప్రభుత్వ, ప్రైవేటు చికిత్సలను తీసుకోవాలి.
-మంత్రాలను, తంత్రాలను, బాబాలను నమ్మవద్దని సూచన.
-ఆదివాసీలతో మమేకమై సామూహిక భోజన కార్యక్రమం.

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 15:-





ఆదివాసీలు ఆరాధ్యంగా కొలిచే సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం దండారి ఉత్సవాలు. జిల్లావ్యాప్తంగా దీపావళి పండుగ సందర్భంగా ఆదివాసీలు నిర్వహించే దండాలు ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజు భీంపూర్ మండలం భగవాన్పూర్, గుబిడి గ్రామాలలో నిర్వహించిన దండారి కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా, ఆదివాసీలతో మమేకమై పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి గ్రామ ప్రజలు సాంప్రదాయ డప్పు వాయిద్యాల నడుమ గుస్సాడి నృత్యాల నడుమ సాదరంగా ఆహ్వానాన్ని పలికారు. తదుపరి సాంప్రదాయ నృత్యాలను ప్రదర్శించి జిల్లా పోలీసు అధికారులతో కలిసి ఆదివాసీలు గ్రామ పెద్దలు యువత సామూహిక భోజన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీలది ప్రపంచంలోనే అత్యంత విభిన్న సంస్కృతి కలిగిన సాంప్రదాయమని పేర్కొన్నారు. తన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ ఉన్నత విద్యను అభ్యసించి భావితరాలకు తమ సాంప్రదాయాలను తెలియజేసే విధంగా అభివృద్ధిని సాధించాలని సూచించారు. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ విద్య, ఉపాధి వ్యవసాయం రంగాలలో ఉన్నత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ముఖ్యంగా యువతకు, పిల్లలకు చదువు పట్ల ప్రాధాన్యతను తెలియజేసి విద్యకు మొదటి ప్రాధాన్యతను కేటాయించాలని తెలియజేశారు. తల్లిదండ్రులు యువతను విద్యార్థులను ఉన్నత చదువుల అభ్యసించేలా ప్రోత్సహించాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా జిల్లా పోలీసులతో కలిసి పోరాడాలని సూచించారు. ముఖ్యంగా ఎలాంటి వైద్య సమస్యలు ఉన్న వైద్య రంగాన్ని సంప్రదించాలని ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించి చికిత్సలను తీసుకోవాలని, ఎలాంటి బాబాలను మంత్రాలను తంత్రాలను నమ్మవద్దని సూచించారు. తదుపరి గ్రామ సమస్యలు తెలియజేసిన ప్రజలు వారికి సంబంధిత అధికారుల ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని హామీ ఇచ్చారు. అదేవిధంగా జిల్లా పోలీసుల తరపున 24 గంటలు ఇలాంటి అత్యవసర సమయంలోనైనా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, జైనథ్ సిఐ జి శ్రావణ్, భీంపూర్ ఎస్ఐ విక్రమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18న జరుగు రాష్ట్ర బంద్ కు ఎం సిపిఐ యు పార్టీ సంపూర్ణ మద్దతు

-ఎం సిపిఐ యు ములుగు జిల్లా కమిటీ

ఉమ్మడి వరంగల్ జిల్లా అక్టోబర్ 15 తెలంగాణపత్రిక



ఈనెల 18న జరుగు రాష్ట్ర బందుకు యంసిపిఐయు పార్టీ ములుగు జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలుపై రాష్ట్ర హైకోర్టు స్టే ఇవ్వడం పైన నిరసనగా ఈనెల 18న రాష్ట్రవ్యాప్త బందుకు ఎంసిపిఐయు పార్టీ ములుగు జిల్లా కమిటీ తరఫున సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు జిల్లా కార్యదర్శి ఈ సందర్భంగా ప్రకటించిన ఆరు ఈరోజు ములుగు జిల్లా టౌన్ లో జంగిలి సుధాకర్ నివాసంలో పార్టీ జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటుచేసి ప్రకటించినారు ఈ సమావేశానికి రాసరాజన్న అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ అమలుపై బిజెపి టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు కు చిత్తశుద్ధి లేదని బీసీలను ఓటు బ్యాంకుగా చూస్తున్నారని అన్నారు బీసీ సంఘాలు ఐక్యంగా పోరాటాలు చేయాలని బీసీల యొక్క వర్గ చైతన్యం బలహీనతలను ఈ మూడు పార్టీలకు తెలిసినంత మరెవరి కి తెలియదు అన్నారు వీరిని ఏ విధంగానైనా ప్రలోభాలు పెట్టి తమ యొక్క అగ్రవర్ణ ఆదిపత్య భూస్వామ్య బూర్జవ దళారి కార్పొరేట్ల కుట్రలు కుతంత్రాలతో ఇంతకాలం బీసీలకు అన్యాయం చేశాయని అన్నారు ఎస్సీ ఎస్టీ బిసి లు మేమెంతో మాకు అంత వాటా కావాలని సమిష్టిగా పోరాటాలు చేయాలని డిమా చేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కామ్రేడ్స్ రాస రాజన్న వేముల శ్రీనాథ్ కుమార్ స్వామి అయితే సూరయ్య విరాల కోటి జక్కుల ఐలయ్య జంగిల్ సుధాకర్ బోయిని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

# అగ్రిమెంట్ లేకుండా మొక్కజొన్న విత్తనం వేసుకోవద్దు

-బాలాజీ మండల వ్యవసాయ అధికారి

అక్టోబర్ 15 కొనిజర్ల (తెలంగాణ పత్రిక)





కొనిజర్ల మండలంలో మళ్ళీ విత్తనం మొక్కజొన్న ఏజెంట్స్ గ్రామాలలో తిరిగి విత్తనం మొక్కజొన్న వేపించటానికి ముందుగా కొంత పెట్టుబడి కి అని రైతులకు 20000 నుండి 30000 వరకు రైతులకు ఇచ్చి రైతులను వారి రైతులుగా నమోదు చేసుకుంటున్నారు గత సంవత్సరాం కొందరు ఏజెంట్స్ రైతులకు డబ్బులు ఇవ్వకుండా కంపిని నుండి వారికీ రావలిసిన డబ్బులు తీసుకొని రైతులను చాలా ఇబంది పెట్టారు మళ్ళీ ఈ సంవత్సరాం మళ్ళీ విత్తనాల ఏజెంట్స్ గ్రామాలలో తిరుగుతున్నారు అని మాకు తెలుస్తుంది ఈ సంవత్సరాం వర్షాలు ఎక్కువ పడటం వలన పెసర, ప్రత్తి ఆశించినంత దిగుబడులు రాకపోవటం వలన విత్తనం మొక్కజొన్న వేసుకొని ఎక్కువ దిగుబడి సాదించాలి అని కొందరు రైతులు ఆలోచిస్తున్నారు అదే ఆసరాగా భావించి అమాయక రైతులకు ఎక్కువ దిగుబడి వస్తాయి మా కంపినీ మొక్కజొన్న విత్తనాలు వేసుకుంటే పురుగు మందులు మేమే ఇస్తాము పెట్టబడి మేమే ఇస్తాము అని రైతులకు ఆశ చూపి విత్తన మొక్కజొన్న వేపిస్తారు మాములు మొక్కజొన్నతో పోలిస్తే విత్తనం మొక్కజొన్నకు పెట్టుబడి ఎక్కువ రైతులకు ఇచ్చే పురుగు మందులు మన దెగ్గర కాకుండా ఎక్కడ నుండో తీసుకొని వస్తారు చిన్న చిన్న కంపినీలవి మరియు బయో పురుగు మందులు ఇచ్చే అవి 2000 అయితే 5000 అని చెపుతారు బిల్స్ కూడా కొంత మంది రైతులకు ఇవ్వరు ఇలా రైతును వితనాలు ఇచ్చిన దెగ్గర నుండి చివరి వరకు అన్ని ఎక్కువ ధరలు రాసి మొత్తం మొక్కజొన్న కోసిన తరువాత 5 నుండి 10 క్యూటల్ వస్తే రైతుకు ఏమి మిగులు తుంది గత సంవత్సరాం కంటే ఈ యేసంగి కి ఇంకా ఎక్కువ విత్తన మొక్కజొన్న వేపించ టానికి లోకల్ ఏజెంట్స్ కాకుండ బయట ఆంధ్ర వాళ్ళు కూడా వచ్చి గ్రామాలలో తిరుగు తున్నారు వాళ్ళు ఎవరో ఏంటో తెలియకుండా గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ తెలిసిన వాడా కదా ఆలోచించ కుండా కొందరు అమాయక రైతులు వారి ప్రలోభాలకు లొంగి విత్తన మొక్కజొన్న వెయ్యటానికి రడీగా గత సంవత్సరాం అన్ని విత్తన కంపినిస్ వారు టార్గెట్ కంటే ఎక్కువ విత్తన మొక్కజొన్న వెయ్యటం వలన వారి గోదాం లు కూడా నిండి పోయాయి అని అన్నారు.మళ్ళీ రైతులు విత్తన మొక్కజొన్న వేస్తే కంపిణీలు తీసుకుంటుందా లేదా మాకు సంబంధం లేదు అంటే ఇక్కడ వున్న ఏజెంట్స్ చేసేది ఏమి లేక రైతులకు డబ్బులు ఇచ్చే పరిస్థితి ఉండదు ఎలా కూడా రైతులు నష్ట పోతారు విత్తన మొక్కజొన్న వేసిన రైతు పొలానికి 500 మీటర్స్ వరకు నాటు మొక్కజొన్న వెయ్యకూడదు ఎవరు అయినా వేస్తే ఇద్దరు రైతుల మొక్కజొన్న దిగుబడులు తగ్గుతాయి అన్న విషయం కొందరు మొక్కజొన్న ఏజెంట్స్ కు ఈ విషయం కూడా తెలియదు. కొందరు రైతులు అనుభవం వున్న ఏజెంట్స్, మొక్కజొన్న పంట కోత తరువాత వారం రోజులలో డబ్బులు ఇచ్చే వారా అని కూడా తెలుసుకోకుండా విత్తనం మొక్కజొన్న వేస్తున్నారు మళ్ళీ కొందరు ఏజెంట్స్ రైతు దెగ్గర మాత్రం అగ్రిమెంట్ తీసుకుంటారు ఏమని అంటే నువ్వు పండించిన మొక్కజొన్న నాకే ఇవ్వాలి నాకు కాకుండా వేరే వారికీ ఇస్తే చట్ట పరంగా మీ మీద పిర్యాదు చేస్తాము అని అదే విదంగా రైతుకు కూడా నాకు నష్టం వస్తే కంపెనీ నాకు నష్ట పరిహారం ఇవ్వాలి అని రైతుకి కూడా అగ్రిమెంట్ ఇవ్వాలి కానీ రైతు దగ్గర అగ్రిమెంట్ తీసుకుంటారు కానీ రైతుకు ఇవ్వటం లేదు రైతుకి కూడా అభయం ఇవ్వాలి ఆలా ఇవ్వకుండా తక్కువ దిగుబడి వస్తే రైతుని పటించుకొక పోవటం రైతు నష్ట పోతున్నారు కొందరు ఏజెంట్స్ మొక్కజొన్న కోత తరువాత 10 రోజులలో వారికి డబ్బులు ఇవ్వాలి కానీ నెలలు నెలలు వారిని తిప్పుకొని డబ్బులు ఇచ్చారు రైతులకు వ్యవసాయ శాఖ నుండి ఒకటే విన్నపము అగ్రిమెంట్ ఇస్తే విత్తనం మొక్కజొన్న వేసుకోండి లేదా నాటు మొక్కజొన్న వేసుకోండి అమ్మపాలెంలో బానోతు సింగ్ విత్తన మొక్కజొన్న వేసే విధానం పరిశీలించటం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి దొడ్డిగార్ల బాలాజీ, రైతు పాల్గొన్నారు

### ఏజెంట్స్ పాటించు వలిసిన నియమాలు

1) ఏజెంట్ తప్పకుండా లోకల్ వారు అయి ఉండాలి 2) విత్తనాలు వేసే టప్పుడు మీ కంపినీ సిబంది దెగ్గర ఉండి విత్తనాలు వేపించాలి 3) వారానికి ఒకసారి రైతు పొలం దెగ్గరకు వెళ్లి సలహాలు చూచనలు ఇవ్వాలి 4) పొలంలో ఏమయినా సస్య రక్షణ చర్యలు తీసుకోవాలి అంటే రైతుకి వెంటనే చెప్పి చేయించాలి 5) డీ టాసాలింగ్ సమయాణికు చేపించాలి, లేకపోతే దిగుబడులు సగానికి సగం తగ్గుతాయి, రైతు నష్ట పోతారు 6) రైతులకు ఇచ్చే కలుపు మందులు పురుగు మందులు తప్పకుండా లోకల్ వున్న పురుగుమందుల షాప్ ల వద్ద మాత్రమే తీసుకోవాలి లేదా మీరే పురుమందుల లైసెన్స్ తీసుకొని రైతులకు ఇవ్వవచ్చు 7)రైతుల నుండి మీరు అగ్రిమెంట్ ఎలా తీసుకుంటున్నారో అలాగే రైతుకి కూడా తప్పకుండా అగ్రిమెంట్ ఇవ్వాలి 8) వ్యవసాయ పట్టు భద్రులను నియమించుకొని రైతులకు ఎప్పటి కప్పుడు సలహాలు ఇవ్వాలి 9) రైతుల పంటకోత తరువాత ఎంత దిగుబడి వచ్చినది అన్న రసీదు ఇచ్చిన 10 రోజుల లోపు రైతుకు ఖాతాలోకి డబ్బులు ఇవ్వాలి 10) ఏజెంట్స్ రైతుకు నష్టం జరిగే పని ఏమి చేసిన చట్ట పరంగా వారి మీద చర్యలు ఉంటాయి

# కాంగ్రెస్ కోసం కష్టపడ్డ వారికే పదవులు

తెలంగాణ పత్రిక అక్టోబర్ 15 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అధిక ప్రాధాన్యం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఏఐసీసీ అబ్జర్వర్ తో కలిసి భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ అధ్యక్షుల ఎంపిక సమావేశానికి హాజరు కొత్తగూడెం: కాంగ్రెస్ పార్టీ విస్తరణకు కృషి చేసిన, కష్టపడిన వారికే పదవులు దక్కుతాయని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అభయమిచ్చారు. ఏఐసీసీ ఆదేశానుసారం, పిసిసి సూచనలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల ఎంపిక దరఖాస్తుల స్వీకరణకు గురువారం కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏఐసీసీ అబ్జర్వర్ జాన్సన్ అబ్రహం, పీసీసీ అబ్జర్వేషన్ కార్యవర్గ సభ్యులతో, పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్యలతో కలిసి కాంగ్రెస్ పార్టీ



ముఖ్య నాయకుల ఆత్మీయ సమావేశంలో ప్రసంగించారు. అంతకుముందు కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలకు ముందు పని చేసిన వారిని మర్చిపోము. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు ముందు కలిసికట్టుగా పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కృషిని ఎప్పటికీ మరువబోమని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. ఇదే ఐక్యతతో.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ముందుకెళదామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ.. రాహుల్ గాంధీ నాయకత్వంలో ఎంతో పారదర్శకంగా పదవులకు అర్హులను ఎంపిక చేస్తుందని చెప్పారు. దరఖాస్తుల స్వీకరణ. డిసిసి అధ్యక్షుల ఎంపిక కోసం ఏఐసీసీ అబ్జర్వర్, ఎంపీ రఘురాం రెడ్డి సమక్షంలో పలువురు నాయకుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. పార్టీ శ్రేణుల నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఐసిసి అబ్జర్వర్ జాన్సన్ అబ్రహం మాట్లాడుతూ.. గతంలో ఏ పార్టీ కూడా ఇలాంటి ఎంపిక ప్రక్రియ నిర్వహించలేదని, అర్హులకు పదవులు దక్కాలని కాంగ్రెస్ తొలి అడుగు వేసిందని అన్నారు. దరఖాస్తుల ఆధారంగా.. జాబితాను పిసిసికి అందజేస్తామని, అనంతరం డిసిసి అధ్యక్షుడి ఎంపిక ఉంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి నుండి పటాన్చెరులో ఎస్ జి ఎఫ్ క్రీడా సంబరాలు

**-16 నుండి 18 వరకు రాష్ట్రస్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలు**
**-తరలి రానున్న 33 జిల్లాల క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు**
**-తొలిసారి పటాన్చెరులో రాష్ట్రస్థాయి క్రీడలు..**
**-ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు..**

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 15 తెలంగాణ పత్రిక

నేటి నుండి 18వ తేదీ వరకు మూడు రోజుల పాటు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలకు పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానం వేదికగా నిలవబోతోంది. స్వతహాగా క్రీడాకారుడు, క్రీడల పట్ల అత్యంత శ్రద్ధ కనబరిచే పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలకు మైత్రి మైదానాన్ని సిద్ధం చేశారు. సొంత నిధులతో క్రీడా పోటీలతోపాటు, క్రీడాకారులకు ఉచిత వసతి, భోజనం, ట్రోఫీలు, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యే క్రీడాకారులకు ఆర్థిక సహకారం అందిస్తున్నారు. 33 జిల్లాల నుండి 400 మంది





క్రీడాకారులు, 60 మంది శిక్షకులు, 160 మంది వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడ సంబరాల్లో పాల్గొనబోతున్నారు.. మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా వాలీబాల్, కబడ్డీ అంశాలలో ఈ పోటీలు జరగనున్నాయని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం తమ అదృష్టం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పటాన్చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దాలన్న సమున్నత లక్ష్యంతో మొట్టమొదటిసారి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి పోటీలకు పటాన్చెరును వేదికగా నిలపడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వంతో పలుమార్లు చర్చించిన అనంతరం తమకు ఈ అవకాశం లభించింది. పటాన్చెరులో మొట్టమొదటిసారి జరగబోతున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను తిలకించేందుకు పెద్ద ఎత్తున క్రీడాభిమానులు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అతి త్వరలో మహిళల కబడ్డీ జాతీయ పోటీలకు పటాన్చెరు వేదికగా నిలవబోతుందని తెలియజేసేందుకు సంతోషకరంగా ఉంది. నియోజకవర్గంలోని ప్రతి క్రీడాకారుడిని రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యేలా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.

# ఆరోగ్యకరమైన జీవనశైలికి బలవర్ధకమైన పోషకాహారం తీసుకోవాలి

**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**
**-ఆత్మకూరులో రాష్ట్రీయ పోషణ మాసం**

ఆత్మకూర్ అక్టోబర్ 15, (తెలంగాణ పత్రిక) :

మహిళలు అన్ని వయసుల వారు పోషకాహారం తో లభించే బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకున్నప్పుడు ఆరోగ్యకరమైన జీవనశైలి ఏర్పడుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జిఎస్ఆర్ గార్డెన్ నిర్వహించిన పరకాల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండేందుకు సమాజంలో పోషణపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని చెప్పారు. ఐసిడిఎస్ లబ్ధిదారులైన గర్భిణీ స్త్రీల పోషణ స్థితిని మెరుగుపరిచినట్లయితే మన భావితరాల





పిల్లలు ఆరోగ్యంగా జన్మనివ్వడం జరుగుతుంది అన్నారు. భావితరాలు పోషణ లోపం లేకుండా ఆరోగ్యవంతమైన తెలంగాణ ఏర్పడుతుందన్నారు. ఒక కుటుంబం, గ్రామం ఆరోగ్యంగా ముందుకు వెళ్లాలంటే కుటుంబంలో మహిళల పాత్ర ప్రత్యేకమని అన్నారు. పోషణ మాసంలో భాగంగా ఏర్పాటుచేసిన కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్, గర్భిణీలకు సామూహిక సీమంతాలు, ఆరు నెలలు పూర్తయిన పిల్లలకు అన్నప్రాసనలు, అంగన్వాడి పూర్వ ప్రాథమిక విద్యకి నమోదైన పిల్లలకు అక్షరాభ్యాసంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి, తాహసిల్దార్ జగన్ మోహన్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ స్పందన, ఏఎంసీ చైర్ పర్సన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మాజీ జెడ్పిటిసి రాధికా రాజు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ తనుగుల సందీప్ , భయ్యా కుమారస్వామి, అల్వాల రవి, వెంకటేశ్వర్లు, కేదారి, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఉమా, సునీత, పద్మావతి, పుణ్యవతి, నజీమా పర్వీన్ ,శ్రీదేవి రోజా రాణి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ బిక్షపతి అంగన్వాడీ టీచర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం





**- కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం**

పినపాక ఆర్ సి,, అక్టోబర్ 15(తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ ప్రభుత్వం తోటే అభివృద్ధి సాధ్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఆడబిడ్డలు వచ్చిన చెక్కులను బ్యాంకులో వేసుకొని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గోపాల కృష్ణ, ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీవో వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఏఈ గుమ్మడి వినీత, ఏపీవో వీరభద్రస్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టి ఆర్ ఎస్ పార్టీ తరపున ఆర్థిక సహాయం అందజేత



భిక్నూర్, అక్టోబర్ 15 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

బిక్నూర్ మండలం రామేశ్వర్పల్లి గ్రామానికి చెందిన కొండగారి మాధవి 28 స0. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కిడ్నీలు ఫెయిల్ అయి నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ తెల్లవారుజాము మృతి చెందినారు వారి కుటుంబ సభ్యులు భర్త నవీన్ 34 సం. వారికి ఇద్దరు కుమార్తెలు మొదటి పాప ఐదు సంవత్సరాలు, రెండవ పాప మూడు సంవత్సరాలు వయసు కలదు. వీరి ఆర్థిక పరిస్థితి తెలుసుకొని వారి కుటుంబానికి రామేశ్వర్ పల్లి టిఆర్ఎస్ పార్టీ తరఫు నుంచి సహకార సంఘం అధ్యక్షులు నాగర్తీ భూమిరెడ్డి, పాలకేంద్రం అధ్యక్షులు తక్కల రవీందర్, మాజీ సర్పంచ్ నాగర్తి పోతిరెడ్డి కలిసి వారికి కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.

## వాడిపోతున్న మొక్కలు పర్యవేక్షణ లేని నర్సరీ

కామారెడ్డి టౌన్, అక్టోబర్ 15 ( తెలంగాణ పత్రిక )



ఇస్రోజి వాడ గ్రామంలో మొక్కలు నాటడంలో మండల అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. పచ్చగా కళకళలాడాల్సిన మొక్కలు నర్సరీలో జీవం కోల్పోయి ఎండు ముఖం పడుతున్నాయి. ప్రజాధనం వృధా అవుతుంది. హరితహారం కార్యక్రమం నిర్వహణకు ప్రభుత్వం ఒక్కో మండలానికి లక్షల రూపాయలు హెచ్చిస్తుంది. ఇస్రోజీవాడి గ్రామంలో నర్సరీ ఏమాత్రం లెక్క చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వేల సంఖ్యలో మొక్కలు నర్సరీలోని ఎండిపోవడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.కలుపు మొక్కలు అధికంగా మొలవడం మొక్కల ఎదుగుదల కనపడటం లేదు ఈ విషయంపై ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపంతోనే అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని మొక్కలు చనిపోవడానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## యువత క్రీడలపై మరింత ఆసక్తిని కనబరచాలి: కుమార్ యాదవ్



కూకట్పల్లి అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక)

కూకట్పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేరా యువ భారత్ సభ్యులు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల ముగింపు కార్యక్రమానికి సర్కిల్ ఇన్ స్పెక్టర్ సుబ్బారావు ముఖ్యఅతిథిగా హాజరై గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బారావు మాట్లాడుతూ, యువత క్రీడలపై ఆసక్తిని కనబరచాలని, క్రీడల వల్ల శరీర దృఢత్వం పెంపొందించుకోవడంతోపాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. యువతను, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న మేరా యువ భారత్ సభ్యులను అభినందించారు. మేరా యువ భారత్ సభ్యులు కుమార్ యాదవ్ మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా బంగారు భవిష్యత్తును నిర్మించుకునేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. క్రీడా మైదానాలు, గ్రంథాలయాలు, విద్యాలయాలలో ఎక్కువ సమయం గడపాలని యువతను కోరారు. క్రీడలు మానసిక పునరుత్తేజానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చందన మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితులలో అమ్మాయిలు కూడా క్రీడలపై మక్కువ పెంచుకొని క్రీడారంగంలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, యువజన సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లవెల్లి గ్రామంలో కూరగాయల పంటల అభివృద్ధి పై అవగాహన



**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 15 తెలంగాణ పత్రిక**

గుమ్మడిదల మండలంలోని నల్లవెల్లి గ్రామంలో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద వర్ష ఆధారిత కూరగాయల పంటల అభివృద్ధి పథకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు సమగ్ర కూరగాయల సాగు పద్ధతులు, తేనెటీగల పెంపకం, వర్మీ కంపోస్ట్ తయారీ వంటి అంశాలపై పూర్తి వివరాలు అందించారు. జిల్లా ఉద్యాన శాఖ ఇన్‌చార్జి సి.హెచ్. పండరి, ఉద్యాన శాఖ అధికారి అనూష రెడ్డి, ఏఈఓ అస్మిత రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కార్పొరేటర్ 'నార్నే'కు శుభాకాంక్షలు తెలిపిన యూత్ నాయకులు డి.నిఖిల్



**కూకట్‌పల్లి అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక)**

హైదర్ నగర్ డివిజన్ యువజన నాయకులు డి.నిఖిల్ ఆధ్వర్యంలో పలువురు నేతలు 123 డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావును సమతానగర్ కాలనీలోని వార్డు కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ యువజన నాయకులు డి.నిఖిల్ మాట్లాడుతూ, డివిజన్ ను అన్నిరంగాల్లో గణనీయంగా అభివృద్ధి చేసేందుకు కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు విశేషంగా కృషి చేస్తున్నారని కితాబిచ్చారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ మార్గనిర్దేశంతో ముందుకు సాగుతూ నిత్యం ప్రజలకు సేవ చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు అవినాష్, బాలు, రమేష్ గూడూరు, రాజేష్, నందకిషోర్, శేషగిరి, నాని, కిరణ్, రాకేష్, జాకీర్, అప్పారావు, శ్రీను, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# శశాంత్ ను ఆశీర్వదించిన మట్టా దయానంద్



**సత్తుపల్లి, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక)**

సత్తుపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో బుధవారం జరిగిన విరాట్ నగర్ కాలనీ కీ చెందిన బావి బ్రహ్మచారి, అరుణ కుమారుడు చి.శశాంత్ సాయి అన్నప్రాసన వేదుక కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభివృద్ధి ప్రదాత టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎఎంసిచైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు కమల్ పాషా, మాజీ కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలోపోషణ మాస ఉత్సవాలు.

**తల్లాడ,( తెలంగాణ పత్రిక) అక్టోబర్ 15**



గ్రామపంచాయతీలో పోషణ మాస ఉత్సవాలు కార్యక్రమాలు సందర్భంగా, పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలు, ఆకుకూరలు కాయగూరలతో, ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి, పోషకాహారం గురించి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారం గురించి పెరటి తోట ప్రాముఖ్యత రక్తహీనత, ఆకుకూరల ప్రాముఖ్యత జంక్ ఫుడ్ వల్ల వచ్చే అనారోగ్య సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తెలియజేశారు,అక్షరభ్యసాలు, నిర్వహించి, పోషకాహార ప్రతిజ్ఞ కూడా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి, ఐ.సి.డిఎస్. ఏ సి డి పి ఓ, సూపర్వైజర్, హై స్కూల్ హెచ్ఎం గిరిజ, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం వెంకటరమణ, పల్లెదవకాన డాక్టర్, ఏఎన్ఎం., ఆశా కార్యకర్త, గర్భిణీలు బాలింతలు, కిశోర బాలికలు, తల్లులు, అంగన్వాడీ టీచర్లు ఆయాలు, పాల్గొన్నారు

# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత ఏర్పాట్లు పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి**



ధాన్యం కొనుగోళ్ళపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు ఖరీఫ్ 2025-26 - వానాకాలం లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య ఆదేశించారు .. ఖరీఫ్ 2025-26 - ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లలో ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆయా జిల్లాల కలెక్టర్లు కు సూచించారు . ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు , బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం సేకరణ ప్రక్రియపై సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ సజావుగా జరగాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. సంగారెడ్డి జిల్లా నుండి కలెక్టర్ పి ప్రావీణ్య , అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) మాధురి , జిల్లా పౌరసరఫరాల శాఖ ,వ్యవసాయశాఖ ,సహాకారశాఖ ,గ్రామీణాభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు . వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్షించారు . ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు . ప్రతి కేంద్రంలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ముందుగా హార్వెస్టర్ ఆపరేటర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు లోతట్టు ప్రాంతాల్లో ఏర్పాటు చేయరాదని, ప్రతి మండలం, నియోజకవర్గానికి ప్రత్యేక అధికారులు, సూపర్వైజర్లు నియమించాలని సూచించారు. హమాలీల కొరత లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, వాతావరణ శాఖ రిపోర్టులను కేంద్ర నిర్వాహకులకు తెలియజేయాలనిఅన్నారు . జిల్లాలో వరి కొనుగోలు కంట్రోల్ రూమ్ , టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇతర జిల్లాల నుండి ధాన్యం రాకుండా ఇంటర్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఓపీఎంఎస్ వ్యవస్థలో మిల్లుల ట్యాగింగ్ పనులు పూర్తి చేయాలని, పిపిసి సెంటర్ల నుండి నిర్ధారిత రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో తాగునీటి వసతులతో పాటు విద్యుత్ సౌకర్యం రైతుల విశ్రాంతి కోసం షెడ్ల ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకువచ్చే రైతులు సరియైన తేమ శాతం ఉండేలా చూడడంతో పాటు ధాన్యం తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. తార్పాలిన్లు, ఆటోమేటిక్ వరి శుభ్రపరచే యంత్రాలు, పెద్ద/చిన్న వరి క్లీనర్లు, ధాన్య కొలమాన పరికరాలు , తేమ కొలిచే మీటర్లు , ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, పొట్టు తొలగించే యంత్రాలు , ఫీల్డ్ తూకం యంత్రాలు , మొబైల్ ఎండబెట్టే యంత్రాలు వంటి మౌలిక వసతులు కేంద్రాలలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఎం సివిల్ సప్లై అధికారి అంబదాస్ రాజేశ్వర్, జిల్లా పౌరసరఫరాల అధికారి బాల సరోజ, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లా సహకార శాఖ అధికారి కిరణ్ కుమార్, పి.డి డిఆర్డిఏ జ్యోతి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు దీపిక,ప్రతిభ , తూనికలు కొలతల శాఖ అధికారులు,పోలీస్ శాఖ అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ లారీ డికొని 4గురు మృతి

**-రాంగ్ రూట్లో వచ్చి స్కూటీని ఢీకొన్న టిప్పర్.**

**భిక్నూర్, అక్టోబర్ 15 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )**



భిక్నూర్ మండలం జంగంపల్లి గ్రామ హైవే పైన రాంగ్ రూట్లో వస్తున్న మొరం ట్రిప్పర్ ఎలక్ట్రిక్ స్కూటీని ఢీకొన్న సంఘటనలో ఇద్దరు స్పాట్ డెడ్ అవ్వగా, మరొకరు ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందిన సంఘటన జిల్లా లో జరిగింది. కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలం జంగంపల్లి 44వ హైవే పైన చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే గ్రామంలోని చత్రపతి శివాజీ విగ్రహం నుంచి కామారెడ్డి వైపు రాంగ్ రూట్లో వస్తున్న మొరం టిప్పర్ బిక్నూర్ వైపు వస్తున్న స్కూటీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఖమ్మం జిల్లా ముత్తికుంట కు చెందిన మామ, కోడలు, స్పాట్లో డెడ్ అవ్వగా, తీవ్రంగా గాయపడ్డ ఇద్దరు చిన్నారులను జిఎంఆర్ అంబులెన్స్ లో కామారెడ్డి జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. దాంట్లో ఒక బాలుడు మార్గమధ్యలో మృతిచెందగా మరొకరు ఆసుపత్రిలో మృతి చెందినారు ప్రమాద స్థలం పూర్తిగా రక్తసికంగా మారింది జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. జంగంపల్లి నుంచి ఆర్టిఏ చెక్పోస్ట్ వరకు భారీగా ట్రాఫిక్ జామైంది రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న బిక్నూర్ ఎస్సైలు, ఆంజనేయులు, నరేందర్ వారి సిబ్బందితో కలిసి ఘటన స్థలం చేరుకొని మృతదేహాలను ముందుగా ఆటోలో మార్చ్యూర్ కి షిఫ్ట్ చేశారు ఆ తర్వాత హైవే పై ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

# "తెలంగాణ రాష్ట్ర మనక్ వీర్ అవార్డు అందుకున్న విద్యార్థులు"

**సదాశివనగర్, అక్టోబర్15(తెలంగాణ పత్రిక):**




సదాశివనగర్ మండలం ధర్మారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రఘువరన్,సుశాంత్,కే నవదీప్,భాను ప్రకాష్,భరత్,దీకొండ నవదీప్,రాకేష్,సతీష్,ఆయాజ్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా సికింద్రాబాద్ లో జరిగిన ప్రపంచ స్టాండర్డ్స్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మనక్ వీర్ అవార్డు అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ....విద్యార్థులు నాణ్యత ప్రమాణాలపై,బిఐఎస్ కేర్ యాప్ అవగాహన కల్పించడానికి చేసిన వీడియోలు ఎంతో ఆకట్టుకునేలా ఉన్నాయని వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను అన్నారు.సోషల్ మీడియా,యూట్యూబ్లో అప్లోడ్ చేసి అవగాహన కల్పించాలని సూచించారు.రాష్ట్రంలో ఒక్క పాఠశాలకు చెందిన విద్యార్థులకు అవార్డు రావడం ఎంతో గర్వించదగ్గ విషయం అని అన్నారు.అనంతరం బిఐఎస్ హెడ్ సైంటిస్ట్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నాణ్యత ప్రమాణాలపై అవగాహన కలిగి నాణ్యమైన వస్తువులను వినియోగించి భద్రతను పొందాలని తెలిపారు.నాణ్యత ప్రమాణాల అవగాహన కోసం కృషి చేస్తున్న మెంటార్ కృష్ణకర్ రావు,దయానంద్ లను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# హనుమకొండ జిల్లా పశువైద్య సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో





**-జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమం ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య.**

**తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 15**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమం కింద నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం రైతులకు ఎంతో మేలు చేయనుంది. పశుసంపద మన గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటిది. ప్రతి రైతుకూ పశువులు అంటే కుటుంబ సభ్యుల్లా ఆ పశువులను రక్షించడం మన బాధ్యతగా భావించాలి. గాలికుంటు (బ్రూసెల్లా) వ్యాధి పశువులకు మాత్రమే కాదు, మనిషికి కూడా సోకే అవకాశం ఉంది. ఈ టీకాల కార్యక్రమం ద్వారా మన పశువులను రక్షించడం ద్వారా మన కుటుంబాల ఆరోగ్యాన్ని కూడా కాపాడుతున్నాం. హనుమకొండ జిల్లాలో పశువైద్య శాఖ ఎంతో చురుకుగా పనిచేస్తూ, టీకాల పంపిణీలో గొప్ప పనితీరు చూపుతోంది. ముఖ్యంగా రైతులను చైతన్యవంతులను చేసి, పశువుల ఆరోగ్యంపై అవగాహన పెంచడం అభినందనీయం. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, ప్రతి రైతు తన పశువులకు తప్పనిసరిగా ఈ టీకాలు వేయించాలి. పశువుల ఆరోగ్యం అంటే మన ఆరోగ్యం, మన జీవనోపాధి, మన భవిష్యత్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నాగరాజు, డివిజన్ అధ్యక్షులు పున్నం పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే రైతురాజ్యం

**-ఎంఎల్ఏ యశస్వినీ రెడ్డి**

కొడకండ్ల అక్టోబర్ 15 ( తెలంగాణ పత్రిక): జనగాం జిల్లా

పాలకుర్తి నియోజకవర్గంలోని కొడకండ్ల మండలకేంద్రంతో పాటు రామవరం గ్రామాల్లో ఇందిరా కాంతి పథకం (ఐకేపీ )ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్వినిరెడ్డి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ద్వాక్రా గ్రూపుల మహిళలు పుష్పగుచ్ఛం అందజేసి మంగళహారతితో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏఎంసీ వైస్ చైర్మన్ ఈరంటి సాయికృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే రైతు రాజ్యమని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరగాలని రైతులను ఎవరైనా ఇబ్బంది పడితే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు . ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదని కఠిన హెచ్చరిక జారీ చేశారు. అలాగే ప్రతీ కొనుగోలు కేంద్రం వద్ద తూకాలు, తేమ శాతం కొలిచే పరికరాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని,చెల్లింపులు సమయానికి జరగాలని





సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతీరైతు కష్టం ఫలించేలా చర్యలు కొనసాగుతున్నాయన్నారు. రైతు సంతోషంగా ఉండడమే తెలంగాణ అభివృద్ధికి మూలమని ఎమ్మెల్యే అన్నారు.

**"దళారులను నమ్మి మోసపోవద్దు: "ఏఎంసీ వైస్ చైర్మన్ ఈరంటి సాయికృష్ణ**

సభాధ్యక్షుడు ఏఎంసీ వైస్ చైర్మన్ ఈరంటి సాయికృష్ణ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులను నమ్ముకుని ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుని మోసపోవద్దని హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పంటను అమ్ముకుంటే ధాన్యానికి గిట్టుబాటు ధర లభిస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, ఏఎంసీ డైరెక్టర్లు వలభోజు రమేష్, బత్తుల వెంకన్న, దేశగాని నాగరాజు, నాయకులు కీసర సునీల్ రెడ్డి,మసురం రవీందర్, పసునూరి మధుసూదన్,అందె యాకయ్య, అందె శ్రీవర్ణ, ధర్మారం భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు . అధికారులు డీఆర్ డీవో పీడీ వసంత, ఎంఆర్వో కోల చంద్రమోహన్, ఏపీఎం నర్సయ్య, ఏవో విజయ్ రెడ్డి, ఏఈవో నవ్య, పంచాయతీ కార్యదర్శి మహేష్ నాయక్, ఐకేపీ సిబ్బంది, ద్వాక్రా గ్రూపుల మహిళలు, రైతులు పాల్గొన్నారు

# కళాశాల మైదానంలో అథ్లెటిక్స్ స్టేడియం ను నిర్మించరాదు

**-అఖిలపక్ష విద్యార్థి సంఘ నాయకుల జేఏసీ**

హుజురాబాద్ అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట పట్టణంలో గల ఆదర్శ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అథ్లెటిక్స్ మినీ స్టేడియం నిర్మించాలని కలెక్టర్ ఆదేశాలు కళాశాల ప్రిన్సిపల్ కు పంపడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న జమ్మికుంట అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకులు వెంటనే కళాశాలకు వెళ్లి కళాశాల ప్రిన్సిపాల్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది మీడియాతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం ఏదైతే ఉందో 20 ఎకరాలకు గాను అది కాస్త 8 ఎకరాలకు రావడం జరిగింది దానిపైన పలుమార్లు జమ్మికుంటలో గాని కరీంనగర్



ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే వైనం లేదు కావున ఈ యొక్క అథ్లెటిక్స్ మినీ స్టేడియం వస్తే కనుక కళాశాలకు రోజు వాకింగ్ కానీ పరిసర ప్రాంతంలో పిల్లలు గానీ ఆడుకోవడానికి వచ్చే వారి స్వేచ్ఛకు భంగం కల్పించినట్లు అవుతుందని తెలియజేయడం జరిగింది. కావున ఏదైనా అభివృద్ధి చేయాలనుకుంటే కళాశాలకు సంబంధించి అభివృద్ధి చేసిన దానికి మేము అంగీకరిస్తాము అలాగే ఈ యొక్క అథ్లెటిక్స్ మినీ స్టేడియాన్ని నిర్మించాలనుకుంటే ముందుగా కబ్జాకు గురైనటువంటి ఇళ్లను కూల్చేసి కళాశాల స్థలాన్ని కళాశాలకు అప్పజెప్పిన తరువాత ఈ యొక్క స్టేడియం గురించి చర్చిద్దాం అని అన్నారు ఈ కార్యక్రమంలో గట్టు సాయిరాం, అమ్మ వెంకటేష్ యాదవ్, ఎండి సజ్జద్, మాదారం రత్నాకర్, సుధీర్, రాజేష్, విష్ణు, నవీన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు దిగ్గజం ఓంకార్ 17వ వర్ధంతిని జయప్రదం చేయండి

**- ఓంకార్ రాజకీయ జీవితం నేటి తరానికి ఆదర్శనీయం.**

**-ఎం సి పి ఐ(యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్.**

నర్సంపేట అక్టోబర్ 15 తెలంగాణపత్రిక

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఐక్య)-ఎం సి పి ఐ(యు) వ్యవస్థాపకులు, అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్ 17వ వర్ధంతి నర్సంపేట పార్టీ కార్యాలయ ఆవరణలో ఈనెల 17 శుక్రవారం రోజున జరుగుతుందని, ఈ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఎం సి పి ఐ యు నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ పిలుపునిచ్చారు. బుధవారం రోజు దుగ్గొండి



మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ.. కమ్యూనిస్టు దిగ్గజ అమరజీవి మద్దికాయల ఓంకార్ రైతాంగ సాయుధ పోరాటంలో భీమిరెడ్డి నరసింహారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వర్లు, రావి నారాయణరెడ్డి తదితరులతో కలిసి నిజాం సర్కారుకు వ్యతిరేకంగా పోరాడిన దీశాలిగా ప్రఖ్యాతిగాంచారని, సాయుధపోరులో వారి



తెగింపు వ్యూహాలు, మరుపురాని ఘటనలు ఎన్నో ఉన్నాయని, వారి రాజకీయ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని వారి సేవలను కొనియాడారు. ఈ 17వ వర్ధంతి సందర్భంగా " అవినీతి నేరమయ-ధనమయ రాజకీయాలకు వ్యతిరేకంగా" సదస్సును నిర్వహిస్తున్నామని అన్నారు. కావున పార్టీ శ్రేణులు, మేధావులు, యువతి యువకులు, కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని ఓంకార్ కి ఘనంగా నివాళి అర్పించాలని కోరినారు.

## విజయవంతంగా ముగిసిన ఉచిత శిశు హృదయ (పెడియాట్రిక్ కార్డియాక్) స్క్రీనింగ్ శిబిరం

**-ఐ ఏ పి అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్**

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 15 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం : చిన్న పిల్లల్లో గుండె సంబంధిత సమస్యలు రోజురోజుకి పెరుగుతున్నాయి . అందుకని ఏఐజి హాస్పిటల్స్ బంజారా హిల్స్ హైదరాబాద్ వారి సహకారంతో ఇండియన్ అసోసియేషన్ పెడియాట్రిక్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఉచిత శిశు హృదయ (పెడియాట్రిక్ కార్డియాక్) స్క్రీనింగ్ శిబిరం ఐఎంఏ హాల్లో ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు . జననానికి సంబంధిత హృదయ సమస్యలు , హృదయ స్పందనలో తేడాలు , హృదయంలో రంధ్రాలు , శ్వాస సమస్యలు , శ్వాసనాళ ఇన్ఫెక్షన్లు ఉన్న పిల్లలు ఏడుస్తున్నప్పుడు చర్మం నీలిరంగు అవడం వంటివి పై ఉచిత 2D ఏకో కో స్క్రీనింగ్



చేయించుకోవడానికి వచ్చిన పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు . పుట్టినప్పుడు తీవ్రమైన గుండె సమస్యలు ఉన్న శిశువులకు వెంటనే శస్త్రచికిత్స చేయించుకోవడం అలాగే గతంలో శస్త్రచికిత్స జరిగిన పిల్లలకు అవసరమైన సలహా సూచనలు అందించారు . ప్రతి బిడ్డకీ ఆరోగ్యకరమైన హృదయ స్పందన అవసరం ఎంతైనా ఉందన్నారు .



ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి -సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ చిన్నస్వామి రెడ్డి , కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాక్ డాక్టర్ దసన్న లింగ స్వామి , ఇండియన్ అసోసియేషన్ పెడియాట్రిక్ అధ్యక్షులు డాక్టర్ కె. ప్రదీప్ కుమార్ , సెక్రెటరీ డాక్టర్ ఎ. భారత కుమార్ , ట్రెజరర్ డాక్టర్ సాయి భార్గవ లు పాల్గొన్నారు .

# మడూర్ మాజీ ఉపసర్పంచ్ మృతి బాధాకరం

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట అక్టోబర్ 15.(తెలంగాణ పత్రిక )

చిన్న శంకరంపేట మండలం మడూర్ మాజీ ఉప సర్పంచ్, ఉద్యోగి గంగుల రమేష్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మెదక్ టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి రమేష్ కుటుంబాన్ని పరామర్శించారు . ఆమె మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పనిచేసిన రమేష్ గత స్థానిక ఎన్నికల్లో గెలిచి ఉప సర్పంచ్ గా గెలుపొంది తర్వాత ప్రభుత్వ ఉద్యోగం రావడం అనారోగ్యానికి గురికావడం మృతి చెందడం పార్టీకి తీరనిలోటని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు ఆయన మృతికి సంతాపం ప్రకటించారు. పలువురు అంతక్రియలో పాల్గొన్నారు



## డీసీసీ పోటీ ఆశవాహుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం



సత్తుపల్లి, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక)

ఖమ్మం జిల్లా డీసీసీ నూతన అధ్యక్షులు నియామకం సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం నుండి డీసీసీ పోటీ కోసం ఆశవాహులు నుండి దరఖాస్తులు, సత్తుపల్లి నియోజకవర్గం లోని సత్తుపల్లి మండలం, వేంసూరు మండలం, పెనుబల్లి మండలం, కల్లూరు మండలం, తల్లాడ మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నుండి ప్రతి ఒక్కరిని విడి విడిగా పిలిచి అభిప్రాయ సేకరణ కార్యక్రమం బుధవారం సత్తుపల్లి పట్టణం ఎమ్ ఆర్ గార్డెన్ లో ఏఐసీసీ అబ్జర్వర్ హేంద్రన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభివృద్ధి ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగంధర్, పిఆర్ ఓ రాకేష్, సత్తుపల్లి ఇంచార్జ్ చక్కిళం రాజేశ్వర్ రావు, ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, పీసీసీ జనరల్ సెక్రటరీ నూతి సత్యనారాయణ, సత్తుపల్లి నియోజకవర్గ 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకులు, సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా, ఐ కె పి కేంద్రాల ఏర్పాటు పై సమీక్ష



మఠంపల్లి, అక్టోబర్ 15(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం నందు ప్రభుత్వం నుండి రావాల్సిన యూరియా, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై బుధవారం మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ వారాంతరం వరకు దాదాపుగా 150 మెట్రిక్ టన్స్ యూరియా రావడం జరుగుతుందని అదేవిధంగా ఈనెల 17న పి ఎ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకేపీ సెంటర్స్ ను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని సరైన మద్దతు ధరతో పాటు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన బోనస్ లు కూడా సద్వినియోగం చేసుకోగలరని రైతులు ఎవరూ కూడా మద్దతు ధర కంటే తక్కువకు దళారులకు వ్యాపారస్తులకు విక్రయించుకోకూడదని తెలియపరిచినారు. పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు విషయమై సొసైటీ సీఈఓ ని ఐకేపీ సెంటర్ విషయమై ఏపీఎం ని సంప్రదించవలసినదిగా కోరారు.

## సర్వేను పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు



జన్నారం మండల ప్రతినిధి అక్టోబర్15(తెలంగాణ పత్రిక)

జన్నారం మండలంలోని రోటిగూడ గ్రామంలో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న టాస్ సర్వేను రాష్ట్ర పరిశీలకులు లక్ష్మణ్ పరిశీలించారు. బోదకాలు నియంత్రణపై బుధవారం రోటిగూడ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సర్వేను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, సిబ్బంది కమలాకర్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం పై అవగాహణ.

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట అక్టోబర్.15 (తెలంగాణ పత్రిక )

చిన్నశంకరంపేట ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం పై చిన్నశంకరంపేట మండలంలోని చందాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుధవారం ప్రధాన ఉపాధ్యాయులు పరమేశ్వర్ రెడ్డి అవగాహన కలిగించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, మనం



పనులన్నీ చేసేది తినేది కూడా చేతులతోనే కాబట్టి తినే ఆహారం లోపలికి వెళ్ళేది చేతుల ద్వారానే తినకముందు రెండు చేతులు సెకండ్ల పాటు డెటాల్ వంటి హ్యాండ్ వాష్ తో చేతులను శుభ్రంగా కడుకోవాలని అవగాహణ కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు తోటమ్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సోయా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

ముధోల్,15అక్టోబర్(తెలంగాణ పత్రిక)



సోయా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని బుధవారం ఎమ్మెల్యే రామారావు పటేల్ కు హైదరాబాద్ పట్టణంలో ముధోల్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నరేష్ దర్బార్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈయే డు కురిసిన భారీ వర్షాలకు సోయా పంటలు తీవ్రంగా నష్టపోయాయన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించి మద్దతు ధర రూ.5300 ను పొందే విధంగా చూడాలని అన్నారు. ఇప్పటికే రైతులు పంటల కోసం చేసిన అప్పులను తీర్చలేక నాన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి సోయా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలో రైతుల సోయా పంటను కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీని ఇచ్చారు.

# రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

-కీసర సంతోష్ రెడ్డి



మోతె అక్టోబర్ 15 తెలంగాణ పత్రిక :

బుధవారం మండల కేంద్రం తో పాటు విభాళ్ళ పురం , రాంపురం తండ , కొత్త గూడెం , మామిళ్ళ గూడెం గ్రామాలలో ఐ కె పి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన యం పి డి ఓ ఆంజనేయులు మాట్లాడుతూ రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధరలు కల్పించి దళారీల నుండి కాపాడటం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పనిచేసి రైతులు పండించే ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వ మే కొనుగోలు చేస్తుందని ప్రతి రైతు ఐ కె పి కేంద్రాసులను ఉపయోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏ పి యం మంజుల రెడ్డి , మాజీ జడ్ పి టి సి పందిళ్ళ పల్లి పుల్లారావు , కిసాన్ కాంగ్రెస్ నాయకులు మధు సూధన్ రెడ్డి , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్ , మండల అధికారులు , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , గ్రామ పంచాయతీ కార్యదర్శులు , గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్, సీజనల్ వ్యాధులపై అవగాహన. డాక్టర్.వి. ప్రియాంక.

కోదాడ : అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక )



పిఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కోదాడ లో బుధవారం సిపిఆర్ మరియు వివిధ రకాల సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ అర్బన్ హెల్త్ సెంటర్‌కు చెందిన డాక్టర్ వి. ప్రియాంక విద్యార్థినులకు సిపిఆర్ పద్ధతి, దాని ప్రాముఖ్యత, అలాగే సీజనల్ వ్యాధుల నివారణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు వి.పద్మలత, బయాలజీ ఉపాధ్యాయులు సిహెచ్ ధనమ్మ, కొండా వెంకయ్య, ఏఎన్ఎం జయమ్మ, ఆశా వర్కర్ రమా పాల్గొన్నారు.

# ఘనంగా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి

ముధోల్:15అక్టోబర్(తెలంగాణ పత్రిక)



విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, లౌకికవాది డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్ర ఉన్నత పాఠశాలలో ఘనంగా బుధవారం జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం భారతదేశ తొలి విద్యామంత్రిగా పనిచేస్తూ ఆయన రూపొందించిన విద్యావిధానం దేశాభివృద్ధికి ఎంతో తోడ్పడిందని చెప్పారు. సమైక్యతా వాది ఆజాద్ దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించారని, మతసామరస్యాన్ని ఆచరించి చూపించారని కొనియాడారు. ఆయన సేవలు చీరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్, చైర్మన్ భీమ్ రావు దేశాయ్, పోతన్న యాదవ్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వానికి చిరునామా మద్దుకూరి సాయిబాబు

**15వ వసంతం లోకి ఇందూరు యువత స్వచ్ఛంద సంస్థ -1663 రోజులుగా నిరంతర అన్నదానం -143 మంది అనాథలకు అంత్యక్రియలు**

**-అనార్థుల ఆకలి తీరుస్తూ అనాథల చివరి మజిలీకి చేయూతనిస్తూ ఆదర్శం**







విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 15, ( తెలంగాణ పత్రిక)

అన్ని సినిమాలు ఒకేలా ఉండవు... ఐతే అనే సినిమా సబ్ టైటిల్ ఇది.. నిజమే.. ఆ సినిమా క్యాప్షన్ నూటికి నూరుపాళ్లు వాస్తవం.. ఆ నలుగురు సినిమా సైతం అలాంటి కోవలోకే వస్తుంది.. శ్రీరాముడు, మదర్ థెరిస్సా.. వివేకానందుడు.. అంతటా ఇలాంటి వారు ఉండరు... అక్కడక్కడ మాత్రమే మెరుస్తారు.. నిజామాబాద్ జిల్లాలోనూ ఓ నవ యువకుడు ఆ నలుగురిలో ఒకడయ్యాడు.. శ్రీరాముని ఆదర్శంతో వివేకానందుని స్ఫూర్తిని నింపుకొని మదర్ థెరిస్సా దారిని ఎంచుకున్నాడు.. అతనే మద్దుకూరి సాయిబాబు.. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ 15 వ వసంతం లోకి అడుగుపెట్టిన సందర్భంగా తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం...

**-143 మంది అనాథలకు అంత్యక్రియలు**

అనాథ అనే పదం అతనికి నచ్చదు, ఎవరినైనా అనాథ అంటే అతని మనసు మెచ్చదు.. అనాథగా ఎవరు బతికిన వారిని ఆదుకోవడానికి ఎప్పుడు సిద్ధంగా ఉండే తీరు అతనిది ,అనాథగా సమాజ నిరాదరణ కి లోనై బతుకుతున్న వారిని ఆదుకోవడంలో అందరికంటే ముందుంటాడు, ఒకవేళ అనాథలు ఎక్కడైనా చనిపోతే మాత్రం అనాథ శవంగా ఎక్కడో పడి కుళ్ళిపోకూడదని అతను ఆశయమై కదులుతాడు. అందర్నీ కదిలిస్తాడు. ఆ అనాథ శవాలకు అంత్యక్రియలు దగ్గరుండి చేసి ,ఆపన్న హస్తమవుతాడు.. ఆపద్ధర్మ కొడుకు అవుతాడు.అందుకే వందలాది అనాథ శవాలకు ఒక్క చేతి మీదుగా అంత్యక్రియలు నిర్వహిస్తూ అందరి మన్ననలను పొందుతున్నారు ..పుణ్యం సంగతి దేవుడెరుగు కానీ కాలుష్య పాపం మాత్రం సమాజానికి అంటకుండా తన వంతు కృషిని నిరంతరం చేస్తున్నాడు ..ఆ వ్యక్తి ..ఆ శక్తి.. అనాథల పాలిటి అన్నీ ఔతూ వందల అనాథ శవాలకు అంత్యక్రియలు భుజానికెత్తుకొని చేస్తున్న ఆపన్న హస్తం , నిలువెత్తు దయాస్వరూపం, వెలువెత్తు మానవతా దీపం డాక్టర్ మద్దుకూరి సాయిబాబు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ అనాథ శవం కనిపించిన ఎవరైనా దానికి అంత్యక్రియలు చేయడానికి వెంటనే గుర్తొచ్చే పేరు సాయిబాబు .గుర్తొచ్చే సంస్థ ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ. 14 సంవత్సరాలుగా ఈ స్వచ్ఛంద సేవా సంస్థ భద్రమైన సేవలను సమాజానికి ఎన్నింటినో అందిస్తున్నది. 14 సంవత్సరాలు వనవాసం చేసి శ్రీరామచంద్రుడు దానవజాతిని అణచివేస్తే, 14 సంవత్సరాలుగా సమాజానికి రకరకాల సేవలు చేస్తూ మానవజాతిని ఉద్ధరిస్తున్నాడు ఈ అపర శ్రీరామచంద్రుడు సాయిబాబు. అతనిది రామతత్వం -ఇతనిది ప్రేమ మనస్తత్వం . ఈ సంస్థ ఆధ్వర్యంలో సాయిబాబు, ఆకలి వేళ అభాగ్యుల కడుపు నింపే అన్నదానమౌతాడు, శుభ్రత కరువై సమాజం చేత నిరాదరణకి గురైన పిచ్చివాళ్లుగా ముద్రపడ్డ వాళ్ళ దీనస్థితిని చూసి ఒంటికి పిడుచలు కట్టుకుపోయి ఉన్న మల మూత్రలను శుభ్రం చేసి , స్నానం అవుతాడు, కొత్త బట్టలు అవుతాడు.ఆదరణౌతాడు, ఆత్మీయుడౌతాడు. వెరసి మానవత్వపు చిరునామా అవుతాడు. , అన్నిటికంటే ప్రత్యేకంగా అనాథ శవాలకు అంత్యక్రియలు చేసే బృహత్తర సేవా ధర్మాన్ని నిరంతరం నిర్వహిస్తున్నాడు సాయిబాబు. సేవా ధర్మంలో విశ్వమాత అయిన మదర్ థెరీసా,చైతన్య మార్గంలో విశ్వ గురువైన వివేకానంద స్వామి తన ఆదర్శ మూర్తులుగా చెప్పుకునే సాయిబాబు వారి ఆలోచనలను,తన ఆచరణలో చూపిస్తున్న ధన్య జీవి. ఇప్పటివరకు దాదాపు 143 అనాథ శవాలకు అంత్యక్రియలు చేసి ఔరా అనిపించాడు. అంతేకాకుండా ఆ శవాలు ఒకవేళ హిందువులయితే హిందూ ధర్మం ప్రకారంగా, మహమ్మదీయులైతే వారి ధర్మం ప్రకారంగా, క్రైస్తవులయితే క్రైస్తవ ధర్మ పరంగా అంత్యక్రియలు నిర్వహిస్తూ సర్వ మతాల సారం మానవత్వం అని సరికొత్త మార్గంలో నిరూపిస్తున్నాడు. సాయిబాబు కేవలం అంత్యక్రియలు చేసి చేతులు దులుపు కోవడమే కాకుండా వారు అనాథలుగా చనిపోయినా, వారి ఆత్మలు సంతృప్తి పడాలంటే తనకు తెలిసిన ధర్మమైన పిండ ప్రదానం లాంటి కార్యక్రమాలు కూడా నిర్వహించడానికి, వీలున్నన్ని సందర్భాలలో కాశీకి వెళ్లి పిండ ప్రదానం చేసి తలనీలాలు సమర్పించి, అనాథ ఆత్మలకు కొడుకు ధర్మాన్ని కూడా నిర్వర్తించి వారి ఆత్మలకు సద్గతి కలిగేలా చేస్తాడు అందరు ఉన్న అనాథలుగా రోడ్లపై దీనావస్థలో కోట్టుమిట్టాడే వారు కొందరు అనారోగ్యంతో చచ్చి బ్రతుకుతు చావు కోసం ఎదురు చేసే అభాగ్యులు మరికొందరు తనువుచాలిస్తున్నారు ఐనా వాళ్ళు వదనుకున్నవారు కొందరు విధి వెక్కిరించి గతం తెలియక ఆకలితో అలుమటిస్తు తనువు చాలించే విధివంచితులు మరికొందరు

గుర్తు తెలియని అనాథ శవాలు ,గుర్తు పట్టలేనంత కుళ్ళిన దేహాలు, పురుగులు పట్టి నీరు మారుతుంటాయి అలాంటి అనాథ శవాలకి అంతిమ సంస్కారాలు నిర్వహించడం మనుషులుగా అది మన భాద్యత అంటున్నాడు సాయిబాబు సమాజంలో తల్లి తండ్రులను విస్మరిస్తు రోడ్డున వదిలేస్తు కన్న మమకారాన్ని మంటగల్పుతున్నారు ... రోడ్డున పడ్డ తల్లి తండ్రులు తిరిగి మా పిల్లలు వచ్చి మమ్మల్ని తీసుకువెళ్తారని ఎదురు చూసి చూసి తనువు చాలిస్తున్న తల్లి తండ్రులు ఎందరో ... ఎందరో .... బ్రతికినంత కాలం నరకయాతన పడి అనాథగా కన్నుమూసాకా చావు లో కూడా ఏ ఒక్కరు పోకూడదనే ఉద్దేశంతో అనాథ శవాలకి ఓ పెద్దకుడుకై ... మరో వైపు చిన్నకోడుకై అంతిమ సంస్కారాలు నిర్వహిస్తున్నాడు సాయిబాబు..

**-1663 రోజులుగా అన్నదానం**

రోడ్లపై ఉండే అన్నార్తుల ఆకలి తీరుస్తుంది ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ.. అనారోగ్యంతో ఉన్న వారికి ఆదుకోవడం అనే దాంట్లో నుంచే పుట్టిందే సేవా ఆలోచన.. నిజామాబాద్ నగరంలోని నలువైపులా రోడ్లు రైల్వే స్టేషన్ బస్టాండ్ ఎక్కడ పడితే అక్కడ అన్నదానం చేస్తారు. వారంతా నిరాశ్రయులే.. అనాథలే.. నా అనే వాళ్ళు దూరం పెడితే రోడ్లు రైల్వే స్టేషన్ లు బస్టాండ్ లు చెట్ల కింద షాపుల ముందు ఉంటున్న వారే.. రోజూ వారందరి ఆకలి తీరుస్తున్నారు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు.. ఆ అన్నదానం ఇప్పుడు 1663 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతోంది.. గ్రామాల్లో రైతులు యువతకు ఇందుకోసం సాయిబాబు ఆధ్వర్యంలో రైస్ చాలెంజ్ నిర్వహిస్తున్నారు.. సేవా సంస్థ చేస్తున్న అన్నదానం చూసి రైతులు యువకులు అంతా స్వచ్ఛందంగా ఒక్కొక్క బస్తా బియ్యం అందిస్తున్నారు..

**-ఇందూరు యువత స్వచ్ఛంద సంస్థ ఏ 15**

మానవత్వం మన మధ్యనే పరిమళిస్తుందని నిరూపిస్తున్నాడు సాయిబాబు.. ఆయన స్థాపించిన ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ 15 వ వసంతంలోకి అడుగు పెట్టింది.. వ్యక్తిగా తనతో మొదలై నేడు అందులో దాదాపు 100 మంది సభ్యులతో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ విరాజిల్లుతున్నదంటే దానికి కారణం సాయిబాబు అంకితభావం, ఆచరణ శీలత్వం ,అందరితో కలుపుగోలుతనం, అందరికంటే ముందు సేవలలో ఉండడం ఆదర్శవంతంగా ఉండడం. ఒక స్వచ్ఛంద సేవా సంస్థ నడపాలంటే చాలా కష్టమైన పని, ముఖ్యంగా ఇప్పుడున్నటువంటి సమాజంలో మనుషులంతా ,వేగం ..వేగం అంటూ జీవన పరుగులు తీస్తున్నటువంటి సందర్భంలో ,ఒకరిని ఒకరు పట్టించుకోనటువంటి రోజులలో ..ఎక్కడో ఎవరో చనిపోయారంటే వెంటనే దానికోసం స్పందించే హృదయం ఉండడం సాయిబాబు ప్రత్యేకత. వారు నిజామాబాద్ జిల్లాలో ఉండడ జిల్లా వాసులు చేసుకున్న అదృష్టం !కరోనా సమయంలో కూడా తాను కరోనా బారిన పడ్డా కూడా ఎంతో మందికి ప్రత్యక్ష, పరోక్ష సేవలను అందించి సేవా స్వరూపంగా నిలబడ్డారు సాయిబాబు. అంతేకాకుండా అనేక స్వచ్ఛంద సేవా సంస్థలతో ప్రత్యక్ష పరోక్ష సంబంధాలను కలిగి ఉండి ఎక్కడ సేవ అవసరమైతే అక్కడ సాయిబాబు ప్రత్యక్షమవుతాడు ..అనే మాటను నిజం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి గాని ఇంకెవరి నుంచి కూడా ప్రత్యేకమైనటువంటి ప్రశంసలను ,అవార్డులను ఏమీ ఆశించకుండా సేవే తన ధర్మంగా, మునుముందు వెళుతున్నారు సాయిబాబు. ఈ రోజుల్లో కూడా ఇలాంటి మూర్తిభవించిన సేవా వ్యక్తి ఉంటారంటే చాలామందికి ఆశ్చర్యం కలుగుతుంది. అన్ని ఆశ్చర్యాలకు తిరుగులేని సమాధానం. తాను సేవలో నిమగ్నం కావడమే కాకుండా తన తోటి సభ్యులను కూడా సేవ సమాజం వైపు నడిపిస్తుంటాడు..

**-చనిపోతే జాతీయ పతాకం తనపై కప్పాలి - సాయిబాబు**

తన జీవితం ఈ సేవలోనే ఉంటు ఈ జాతికి అంకితం అవ్వాలనుకుంటున్నాడు సాయిబాబు.. అందుకే పెళ్లికి కూడా దూరంగా ఉన్నాడు.. 32 ఏళ్ల వయసులో అందరిలా ఎంజాయ్ చేయడు.. భిన్నంగా అందరికోసం ఆలోచిస్తున్నాడు.. తను మరణించాకా జాతీయ పతాకం తనపై కప్పాలని కోరుతున్నాడు సాయిబాబు.. తను చనిపోయాక తనను కొందరైనా అనుసరించి ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని సాయిబాబు కోరుకుంటున్నారు... అందుకే మద్దుకూరి సాయిబాబు మానవత్వానికి దొరికిన జవాబు అయ్యారు.. 32 ఏళ్ల వయసులోనే యువతకు ఇన్స్పెరేషన్ గా నిలుస్తున్నారు..

# దీపావళి పండుగను ఏ రోజు జరుపుకోవాలి....?

**-ప్రభుత్వ సెలవు ఎప్పుడు..?**

**-పండితులు ఏం చెబుతున్నారంటే...!**

తెలంగాణ పత్రిక బ్యూరో( తెలంగాణ పత్రిక)

దీపావళి ప్రధాన హిందూ పండుగల్లో ఒకటి.ఈ పండుగను దేశమంతటా ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకుంటారు. అయితే,ఈ ఏడాది దీపావళి పండుగను ఏరోజు జరుపుకోవాలనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. హిందూ క్యాలెండర్ ప్రకారం, దీపావళి పండుగ అమావాస్య తిథి అక్టోబర్ 20వ తేదీ మధ్యాహ్నం 2.40 గంటలకు ప్రారంభమై,అక్టోబర్ 21వ తేదీ సాయంత్రం 4.05 గంటల దాకా ఉన్నట్లు కనిపిస్తోంది. ఇలా రెండు రోజుల్లో వ్యాపించి ఉండడంతో పండుగ ఏ రోజు జరుపుకోవాలనే దానిపై దేశ ప్రజలలో సందేహం నెలకొంది. అయితే,2025 సంవత్సరంలో ప్రభుత్వ సెలవుల క్యాలెండర్ ప్రకారం,ఇప్పటికే ఇచ్చిన జీవోలో ఉన్న జాబితా ప్రకారం దీపావళి పండుగ ఈ ఏడాది అక్టోబర్ 20వ తేదీనా, క్యాలెండర్లలో సూర్యోదయ సమయానికి 21వ తేదీన అమావాస్య కనిపిస్తుండడంతో చాలా మంది గందరగోళానికి గురవుతున్నారు.దీపావళి అనగానే అందరికీ గుర్తొచ్చేది ధనలక్ష్మీ పూజ.కేదార వ్రతం. పండితులు చెబుతున్న దాని ప్రకారం సూర్యాస్తమయంలో అమావాస్య తిథి వ్యాప్తి ఉన్నప్పుడు ధనలక్ష్మీ పూజ చేసుకుని పండుగ జరుపుతుంటారు.కొన్ని చోట్ల సూర్యోదయ సమయంలో



కేదార వ్రతం చేసుకున్న తరువాత నుంచి పండుగగా పరిగణిస్తారు.ఇలా రకరకాల అభిప్రాయాలు, ఆనవాయితీలు ఉండడంతో దీపావళి పండుగను ఏ రోజు జరుపుకోవాలనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఇదిలాఉంటే,పలువురు పండితులు మాత్రం దీపావళిని 20వ తేదీనే జరుపుకోవాలని చెబుతున్నారు.ఎందుకంటే, దీపావళి పండుగకు అమవాస్య ప్రధానం. అమవాస్య తిథి 20వ తేదీన రాత్రి మొత్తం ఉంటుంది.21వ తేదీ సాయంత్రానికి పాడ్యమి వచ్చేస్తుంది.21వ తేదీ అమవాస్య ఉండదు కాబట్టి, 20వ తేదీనే దీపావళి జరుపుకోవాలని చెబుతున్నారు.తెలంగాణ విద్వత్ సభ విడుదల చేసిన క్యాలెండర్ ప్రకారం,దీపావళి అక్టోబర్ 20వ తేదీన,21వ తేదీన కేదార వ్రతం జరుపుకోవాలని ఉంది. దీపావళి రోజున లక్ష్మీపూజ చేయడం వల్ల ధన దేవత అయిన లక్ష్మీదేవి అనుగ్రహం సంపూర్ణంగా లభిస్తుందని ప్రగాఢ విశ్వాసం.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# పచ్చని పల్లెలో అక్రమ వెంచర్లు.. రైతులకు అడ్డుగోడలతో తప్పని తిప్పలు

-సెలవు దినాలను ఆసరాగా చేసుకుని వెంచర్ ప్రధాన దారి వద్ద గేటు ఏర్పాటు
-దారి వదిలే ప్రసక్తే లేదు మీకు అంతగా ఇబ్బంది ఉంటే మీ భూములను మాకు అమ్మివేయాలి
-లోకల్ నాయకుల అండ దండలతో మా భూమిని అమ్మేలా వత్తిడి
-మాకు దారి చూపకపోతే చావే శరణ్యం

నార్సింగి అక్టోబర్ 15 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండలం శంకాపూర్ గ్రామంలో రియల్టర్ల లాభాపేక్ష రైతులకు ఉరి శిక్షగా మారుతుంది.ఇటు గ్రామ పంచాయతీకి ముంచుతూ అటు రైతులకు పొలాలకు వెళ్లకుండా అడ్డ గోడలు నిర్మిస్తూ వారి పొలాలను చౌకగా కొనడానికి ఇబ్బందులు పెడుతూ అక్రమ వెంచర్లు వేస్తూ కోట్లు గడిస్తున్నారు.ఇక వివరాలలోకి వెళితే భూమి సర్వే నం. 280,281 లలో 2.07 ఎకరాలతో సర్వే నం. 278, 279 లలో 2.48 ఎకరాలలో కనీస నిబంధనలు పాటించకుండా నిబంధనలకు విరుద్ధంగా 2023, 2024 సం.లో అక్రమ వెంచర్ ను కొందరు ఏర్పాటు చేశారు.వెంచర్ ఏర్పాటుకు అప్పటి గ్రామ పంచాయతీ పాలక వర్గం సమ్మతి లేకుండానే డీటీసీపీ అధికారుల వత్తిడితో అప్పట్లో ఇంచార్జి పంచాయితీ కార్యదర్శి నిబంధనలను తుంగలో తొక్కి అనుమతులు జారీ చేయగా వెంచర్ వెలిసింది.వెంచర్ లో నుంచి గ్రామ పంచాయతీ కి 15 శాతం అంటే దాదాపు మూడున్నర గుంటల భూమి మార్ట్ గేజ్ చేస్తున్నామని పత్రాలలో చూపించారు.కానీ ఇప్పటి వరకు ఎలాంటి మార్ట్ గేజ్ జరగలేదు సరికదా ఆ సర్వే నం.లలో నుంచి ఉన్న కాలువ ను సైతం ఆక్రమించుకున్నారు.వెంచర్ కు వెనుక వైపున పొలాలు ఉన్న రైతులు ఇక్కడ వెంచర్ వేస్తే తమ పొలాలకు వెళ్లడానికి దారి లేక ఇబ్బందుకు అవుతాయని అభ్యంతరం తెలుపగా రైతుల రాక పోకల కోసం ఎలాంటి అంతరాయం ఇబ్బంది లేకుండా దారిని వదులుతామని హామీ నిచ్చారు.వెంచర్ చుట్టూతా పలకలతో గోడను ఏర్పాటు చేసుకున్నారు.చెప్పిన విధంగానే గత కొద్ది రోజుల వరకు రైతుల కు ఇబ్బందులు పెట్టలేదు.రెండో శనివారం,ఆదివారంల సెలవు దినాలను ఆసరాగా



చేసుకుని వెంచర్ ప్రధాన దారి వద్ద గేటును పెట్టీ రైతుల రాక పోకలను నిలిపివేశారు.ఇదేమని పరిసర రైతులు వెంచర్ నిర్వాహకులు ప్రశ్నించగా మా వెంచర్ మా ఇష్టం అని దారి వదిలే ప్రసక్తే లేదని మీకు అంతగా ఇబ్బంది ఉంటే మీ భూములను మాకు అమ్మివేయాలని బదులు చెప్పారు. పంటలు కోతకు వచ్చాయని ఆరుగాలం కష్టపడి పండించిన పంట నాశనం అవుతుందని తమ పై దయ చూపాలని వేడుకోగా మీకు దిక్కున్న చోట చెప్పుకోండి దారి మాత్రం ఇవ్వమని దురుసుగా వ్యవహరించారు.కనీసం కాలువ పై నిర్మించిన గోడను తీసివేయాలని అక్కడి నుంచైనా తాము పొలాలకు వెళతామని అన్నా కనికరం చూపకుండా భూములను తమకు అమ్మాలని వత్తిడి తెస్తున్నారు.అధికారుల అప్పటి పాలక వర్గం చేసిన తప్పిదాలకు తాము బలి పశువులు అవుతున్నామని పండించిన పంట చేతికి అందక పోతే తమకు చావే శరణ్యం అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దారి విషయమై కలెక్టర్ గారికి ప్రజావాణి లో కూడా దరఖాస్తు చేసుకున్నామని రైతులు తెలిపారు. సంభందిత అధికారులు ఇకనైనా స్పందించి అక్రమ వెంచర్ నిర్వాహకుల నుంచి తమకు రక్షణ కల్పించి తమ పొలాలకు దారి ఇవ్వాలని వేడుకుంటున్నారు.ఈ సమస్యపై సంబంధిత గ్రామ,మండల అధికారులను వివరణ కోరడానికి ప్రయత్నించగా అధికారులు ఎవరు కూడా స్పందించలేరు.దీన్ని బట్టి చూస్తే రైతులు ఆరోపణలు వాస్తవమని తెలుస్తుంది.

**జనగామ సిద్దా గౌడ్ రైతు.**

మాకు వెంచర్ వెనుక మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది.మా తాత ముత్తాతల కాలం నుంచి పొలానికి ఇక్కడి నుంచే దారిని వాడుతున్నాం.వెంచర్ వెలిసినప్పుడు దారి గురించి అడిగితే దారి ఎల్లప్పుడూ



ఇస్తామని మాట ఇచ్చారు.ఇప్పుడు మా పంట చేతికి వచ్చిన తర్వాత పొలానికి వెళ్లకుండా గేటును ఏర్పాటు చేసి ఇబ్బందులు పెడుతున్నారు.ఇదేమని ప్రశ్నిస్తే దారి మాది అని మీకు వెళ్ళనిచ్చే ప్రసక్తే లేదని అంటూ ఇబ్బందిగా ఉంటే మా భూమిని వారికి అమ్మాలని దురుసుగా వ్యవహరిస్తున్నారు.లోకల్ నాయకుల అండ దండలతో మాకు భూమిని అమ్మేలా వత్తిడి తెస్తున్నారు. పొలానికి పోయే దారి లేక చేతికి అంది వచ్చిన పంట కళ్ళ ముందే నాశనం అవుతుంది.ఈ విషయమై కలెక్టర్ కు ప్రజావాణి లో ఫిర్యాదు చేసాము.మాకు దారి చూపకపోతే చావే శరణ్యం. చావనైనా చస్తాం గానీ భూమిని అమ్మే ప్రసక్తే లేదు.అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుని మా సమస్యను పరిష్కరించాలి.

**చింతల స్వామి రైతు**

నాకు రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది అందులో వరి వేశాను. నా భూమి చుట్టు పక్కల మొత్తం వెంచర్ ఉంది. పొలం చుట్టూ వెంచర్ భూమి లో పలకల తో గోడ నిర్మించి నా పొలాన్ని నిర్బంధించారు. నా పొలానికి వెళ్ళడానికి వెంచర్ లో నుంచే దారి అక్కడి నుంచి కాలువ వెళుతోంది కనీసం అక్కడి నుంచైనా పొలానికి వెళదాం అంటే కాలువను ఆక్రమించి అడ్డుగా గోడను నిర్మించారు.కష్టపడి పండించిన పంట ఇప్పుడు కోతల సమయం గోడ నిర్మించడం తో పొలం పరిస్థితి కూడా తెలియకుండా ఉంది. కనీసం కాలువ లో నుంచి వెళతామని, అడ్డుగోడ తీసివేయాలని అంటే కుదరదు అంటున్నారు.నీ పొలాన్ని ఎలా వెళతావో వెళ్ళు లేదా భూమిని మాకు అమ్మాయమంటూ ఇబ్బందుకు పెడుతున్నారు.వ్యవసాయం చేస్తూ బతుకు వెల్లడిస్తున్న మేము భూమిని అమ్మి ఎలా బ్రతకాలి.మా సమస్యను వెంటనే పరిష్కరించకుంటే మాకు అధోగతే

# మాదక ద్రవ్యాలపై అవగాహన

-మాదకద్రవ్య దుర్వినియోగం వల్ల జీవితాలు నాశనం అవుతున్నాయి..
-మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

హుజురాబాద్ అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట నేటి సమాజంలో మాదక ద్రవ్యాల తీసుకుంటూ వారి జీవితాలను నాశనం చేస్తున్నాయని, ప్రజలకు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన మెప్మా ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా



ముగ్గులు వేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ మాదకద్రవ్య దుర్వినియోగం వల్ల చాలా మంది జీవితాలు నాశనమయ్యాయని ఆయన అన్నారు. ఈ చెడు ప్రభావాల గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, మాదకద్రవ్యాల వ్యాపారాన్ని అంతం చేయాలని, మనం మాదకద్రవ్య రహిత పట్టణంగా జమ్మికుంటను సాధించాలన్నారు. మాదకద్రవ్య వ్యసనం బానిస, వ్యక్తి, కుటుంబం మరియు సమాజంలోని పెద్ద వర్గంపై వినాశకరమైన ప్రభావాన్ని చూపుతుందని మరియు ఇది తీవ్రమైన ఆందోళన కలిగించే విషయంగా మారిందని ఆయన అన్నారు. మాదకద్రవ్య రహిత సమాజాన్ని సాధించడానికి మనం ప్రతిజ్ఞ చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.డి. ఎం.సి. మల్లీశ్వరి ఐసిడిఎస్ సూపర్వైజర్ శిరీష, సి.ఎల్. అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు, ఓబీలు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# పర్యావరణ ఉత్పత్తుల కార్యశాల ప్రదర్శన

కోదాడ : అక్టోబర్ 15 ( తెలంగాణ పత్రిక )

కేంద్ర ప్రభుత్వ భారత పర్యావరణము, అడవులు మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ మార్గనిర్దేశం లో పనిచేస్తున్న తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్ మరియు కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో కేఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రాంగణంలో స్వదేశీ ఆర్థిక అభివృద్ధికి దోహదంచేసే పర్యావరణ ఉత్పత్తుల కార్యశాల మరియు ప్రదర్శన కార్యక్రమం జరిగింది. తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్ ప్రతినిధిగా ,కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సామాజిక పర్యావరణవేత్త సురేష్ గుప్తా కార్యక్రమాన్ని గురించి మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి సాధనలో పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యత అత్యంత కీలకమని, పర్యావరణ హిత స్వదేశీ ఉత్పత్తుల ద్వారా దేశ ఆర్థిక అభివృద్ధిని మరింత వేగవంతం చేయవచ్చునని తెలియజేశారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ మరియు అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ చందా అప్పారావు మాట్లాడుతూ విభిన్న ఆలోచన లు ఎన్ని ఉన్నప్పటికీ సుస్థిర ఆర్థిక అభివృద్ధి పర్యావరణహిత స్వదేశీ ఉత్పత్తి విషయంలో అందరిలోనూ ఏకాభిప్రాయం సాధ్యమవుతుందని,



విద్యార్థులలో దేశభక్తిని, పర్యావరణ పరిరక్షణ పరమైన ప్రగతి కాంక్షను పెంపొందించడంలో అది మార్గ నిర్దేశం చేస్తుందని అన్నారు. విద్యార్థుల సర్వతోముకాభివృద్ధికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. విద్యార్థిని జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభమైన ఈ కార్యక్రమం లో పలువురు పారిశుద్ధ్య కార్మికులను కూడా భాగస్వాములను చేసి శ్రమ సంస్కృతిని గౌరవించడం జరిగింది .స్థానిక డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థులతో పాటు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు వివిధ కళాశాలల విద్యార్థులు కార్య శాల మరియు ప్రదర్శనశాలను సందర్శించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా పట్టణ మున్సిపాలిటీకి సంబంధించిన మెప్మా బృందం మరియు గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్ర పరిశోధనా



బృందం వారి వారి పర్యావరణ ఉత్పత్తులను కూడా ప్రదర్శించడం జరిగింది. మట్టి విగ్రహాలను తయారు చేసే పట్టణ పర్యావరణ వాదులు కూడా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. సామాజిక చైతన్యాన్ని ప్రేరేపించడంలో కె ఆర్ ఆర్ కళాశాల నిర్వహించే ఇటువంటి కార్యక్రమానికి సహకరిస్తున్నందుకుగాను అందరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి హదస రాణి అభినందించడం జరిగింది. కార్యక్రమంలో కె ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తోపాటు పట్టణ ప్రముఖులు పర్యావరణవాదులు మరియు కేఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన ఉమ్మనేని అప్పారావు



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 15 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ప్రధాన అతిథిగా పాల్గొని కొత్త దంపతులను ఆశీర్వదించారు ఖమ్మం జిల్లా ప్రముఖ నాయకుడు అందే అప్పారావు, వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు కలిసి ఇటీవల స్థానికంగా జరిగిన ఒక వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టెలికాం డైరెక్టర్ ఉమ్మినేని కృష్ణ ప్రధాన అతిథిగా విచ్చేసి, కొత్త దంపతులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా అప్పారావు మరియు ఆయనతో పాటు ఉన్న నాయకులు అతిథులకు పూలమాలలు, శాలువాలతో ఘన స్వాగతం పలికారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు మొగిలిచర్ల సైదులు, కాంపాటి రమేష్, రామకృష్ణారెడ్డి, కన్నెబోయిన సీతారాములు, కరాటే వేణు, దళపతి రాజు తదితరులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందే అప్పారావు"ఉమ్మినేని కృష్ణ దూరదర్శి నాయకుడు. సమాజ అభివృద్ధికి, టెలికాం రంగ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలు ప్రశంసనీయమైనవి. ఈ కార్యక్రమానికి విచ్చేసి దంపతులను ఆశీర్వదించినందుకు కృతజ్ఞతలు," అన్నారు. కార్యక్రమం అనంతరం సాంప్రదాయ విందుతో అతిథులను సత్కరించారు.

## నేర్చుకున్న విషయాలను పాఠశాలలో అమలుపరచాలి

-కోదాడ మండలం విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ -



కోదాడ : అక్టోబర్ 15 ( తెలంగాణ పత్రిక )

కోదాడ పట్టణ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఐదు మండలాలకు సంబంధించిన ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం ముగిసిన సందర్భంగా కోదాడ మండల విద్యాధికారి ఎండి.సలీం షరీఫ్ మాట్లాడుతూ. శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయ పరిజ్ఞానాన్ని పాఠశాలలో అమలు పరచాలని కోరారు. పాఠ్యాంశాలతో సంధానపరచి డిజిటల్ బోధన చేయాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు నైపుణ్యమైన విద్యతోపాటు భద్రత రక్షణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గత రెండు రోజుల నుండి స్టూడెంట్స్ సేఫ్టీ విద్యార్థుల అక్రమ నివారణ పైన 49 మంది ఉపాధ్యాయులకు శిక్షణతో పాటు మాడ్యూల్స్ ను అందించడం జరిగింది. ఐదు మండలాల నుండి సోషల్, ఇంగ్లీష్ సబ్జెక్టుల 127 మంది ఉపాధ్యాయులకు ట్రాన్సాక్షన్ ఆఫ్ టెక్ట్స్ బుక్స్ ఆన్ డిజిటల్ లిటరసీ పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్పీలుగా చంద్రయ్య, కుప్ర,స్నేహలత, బడుగుల సైదులు, రవికుమార్, జోసఫ్ కరుణాకర్ రెడ్డి, రామకృష్ణ, వెంకటయ్య, కిరణ్, సైదులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల పొలం బాట



లక్షెట్టిపేట, అక్టోబర్ 15, తెలంగాణ పత్రిక :

సమస్యలను క్షేత్రస్థాయిలోనే తెలుసుకొని పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులు బుధవారం మండలంలోని ఉత్కూర్ గ్రామంలో పొలంబాట నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను విద్యుత్ సిబ్బంది కలిసి వంగిన పోల్స్ సరి చేయడం, ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఎర్తింగు, లూస్ లైన్స్ సరిచేశారు. అనంతరం ఏ డి ఈ ప్రభాకర్ మాట్లాడుతూ.. రైతులు పొలాలలోని మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని దాని ద్వారా నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే రైతులు విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని అగ్రికల్చర్ కు నాణ్యమైన విద్యుత్ అందియడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ గణేష్, నర్సింగ రావు, సత్యనారాయణ, రవికుమార్, రాజమౌళి మరియు స్థానిక విద్యుత్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

# నవీన్ యాదవ్ గెలుపుకే యాదవులు అంత కృషి చేద్దాం

**-అభివాదం చేస్తున్న యాదవ్ నాయకులు**



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 15 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ ను అత్యధిక సంఖ్యలో ఓటు వేసి గెలిపించుకోవాలని ఖమ్మం నియోజకవర్గ యాదవ బంధుమిత్రులు ఆత్మీయ సభను త్రీ టౌన్ వర్త సంఘం భవనంలో నిర్వహించారు . ఈ సందర్భంగా 27వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డ నగేష్ యాదవ్ , బీసీ సంఘం రాష్ట్ర నాయకులు జల్లెల శ్రీనివాస్ యాదవ్ , చెవుల శ్రీనివాస్ యాదవ్ లు మాట్లాడుతూ యాదవులంతా ఐక్యమత్తంగా ఉండి ఆర్థికంగా , రాజకీయంగా , సామాజికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు . మన యాదవ బిడ్డలను గెలిపించుకోవాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉందని అన్నారు . ఎంతో గొప్ప చరిత్ర కలిగిన యాదవులు దేనికి నోచుకోకుండా మరుగున పడ్డారని ఎవరికి వారే యమునా తీరుగా ఉన్నారని ఇప్పటికైనా కళ్ళు తెరిచి సంగతీతం (ఏకం) కావాలని కోరారు . ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోడి లింగయ్య యాదవ్ , వైరా మాజీ మార్కెట్ చైర్మన్ గుమ్మ రోశయ్య యాదవ్ , వల్లూరి తిరుపతిరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు .

# జాతి ఉన్నతికి అంకితమైన కలాం జీవితాన్ని ప్రతి ఒక్కరూ ప్రేరణగా తీసుకోవాలి



వాంకిడి అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని గ్రంథాలయంలో "మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా భారతరత్న డా. ఏపిజె అబ్దుల్ కలాం 94వ జయంతి" ని లైబ్రేరియన్ సదానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు పాల్గొని కలాం జీవిత స్ఫూర్తి ని గుర్తు చేసుకున్నారు. కలాం గారి ఆశయాలు, విజ్ఞాన అభివృద్ధిపై చేసిన కృషి గురించి మాట్లాడారు. జాతి ఉన్నతికి అంకితమైన కలాం జీవితాన్ని యువకులు ప్రేరణగా తీసుకొని ముందుకు సాగాలని వారు పేర్కొన్నారు.

# ఖమ్మం టూ టౌన్ లో బీజేపీ 2టౌన్ అధ్యక్షులు వెంకటనారాయణ

**-మొదటి రోజు పర్యటన!**

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 15 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్ర రావు ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సూచనల మేరకు, ఈరోజు అనగా 15 10 2025 నుండి 20 10 2025 వరకు ఖమ్మం బిజెపి టూ టౌన్ అధ్యక్షులు వెంకటనారాయణ ప్రతి డివిజన్లో పోలింగ్ బూత్ అధ్యక్షులను కలిసి వారి పోలింగ్ బూత్ లో మరియు ఆ డివిజన్లో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కారం దిశగా మొదటిరోజు పర్యటన టూ టౌన్ పరిధిలో ఉన్న 10వ డివిజన్లో ఉన్నటువంటి పర్ణశాల రామాలయం లో రాములవారి దర్శనం అనంతరం వారి ఆశీస్సులతో 10 %ఒ%11 డివిజన్లో మొదలుపెట్టారు, 5,6రోజులు ఈ పర్యటన ఉంటుందని, ఆ తర్వాత టూ టౌన్ కార్యవర్గ సమావేశంలో ఏ సమస్యలపై నిర్ణయం తీసుకుంటారు, ఈ కార్యక్రమంలో పదవ డివిజన్ శక్తి కేంద్ర ఇన్చార్జి యుగెందర్ నాయుడు, 11వ డివిజన్ శక్తి కేంద్ర ఇన్చార్జి శ్రీనివాస చార్యులు,రుద్ర గాని మాధవ్, కన్నెగంటి కృష్ణ చారి, వేల్పుల సుధాకర్, మహేందర్,భూక్య వెంకట్ దాసరి వీరభద్రం, పోలింగ్ బూత్ అధ్యక్షులు, శేఖర్, అయ్యప్ప తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

దేవరుప్పుల, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక)

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. గురువారం దేవరుప్పుల మండలంలోని కామరెడ్డిగూడెం గ్రామంలో ఇందిరా కాంతి పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. రైతులు పండించిన పంటను పరిశీలించి, కొనుగోలు కేంద్రాల సదుపాయాలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా లిఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా, పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.



వరి కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరగాలని, రైతులను ఎవరైనా ఇబ్బంది పడితే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదన్నారు. అలాగే, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తూకాలు, తేమ శాతం కొలిచే పరికరాలు సక్రమంగా పనిచేయాలని, చెల్లింపులు సమయానికి జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు.



ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి రైతు కష్టం ఫలించేలా చర్యలు కొనసాగుతున్నాయన్నారు. రైతు సంతోషంగా ఉండడమే తెలంగాణ అభివృద్ధికి మూలమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు, డిఆర్డిఏ పిడి నాయక్ వాడి వసంత, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు, ఐకెపి ప్రతినిధులు, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలనిఅడిషనల్ డీసీపీ లా-అర్డర్ ప్రసాద్ రావు అన్నారు.

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 15 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

బాణసంచా దుకాణాల కేటాయింపునకు బుధవారం పోలీస్ కాన్ఫిరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లాటరీ పద్ధతిలో డ్రా తీసి ఒకొక్కరికి దుకాణాలు కేటాయించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ.. నిబంధనల మేరకునగరంలోని రెండు మైదానాల్లో 128 దీపావళి బాణసంచా దుకాణాల ఏర్పాటుకు జిల్లా అధికారులు అనుమతిచ్చారని, వీటిని ఎవరు అతిక్రమించవద్దని అన్నారు. డిగ్రీ కళాశాలలో 86, పెవిలియన్ మైదానంలో 42 ఏర్పాటు చేయాలని నిర్ణయించి డ్రా తీసినట్లు తెలిపారు. మొత్తం 148 మంది దరఖాస్తుదారుల్లో 128 దీపావళి బాణసంచా దుకాణాలు కేటాయించిన్నట్లు తెలిపారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని



పేర్కొన్నారు. అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా, తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీపావళి సందర్భంగా నగర పరిధిలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణసంచా విక్రయదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. బాణసంచా దుకాణదారులు



బకెట్లలో ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనుమతి లేకుండా ఎవరైన బాణసంచా దుకాణాలు నడుపుతుంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.బాణసంచా దుకాణాల ముసుగులో ఎవరూ కూడా డబ్బులు వసూళ్ళు చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. అదేవిధంగా దుకాణదారులు ఎవరికి డబ్బులు ఇవ్వకూడదని సూచించారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణమూర్తి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు.

# క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ కట్టుదిట్టంగా అమలు చేయాలి..

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**
**-క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలుపై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 15 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ కట్టుదిట్టంగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ అమలుపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ క్రింద జిల్లాలో అనుమతులు, రెన్యువల్స్ కోసం వచ్చిన దరఖాస్తులలో ఆమోదించినవి, తిరస్కరించిన, పెండింగ్ లో ఉన్న వాటిపై వైద్య అధికారులతో సమీక్షించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్



నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. ఆసుపత్రులను సీజ్ చేసిన తర్వాత కోర్టులలో పెండింగ్ ఉన్న కేసులలో సరైన ఆధారాలతో కౌంటర్ దాఖలు చేయాలని అధికారులకు తెలిపారు. కౌంటర్లను ఒకటికి రెండుసార్లు పరిశీలించి, సిపి, లా అండ్ ఆర్డర్ డిసిపి అభిప్రాయం తీసుకుని పక్కాగా ఉండేలా దాఖలు చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన పరికరాల కొనుగోలు నిబంధనల ప్రకారం జరగాలని, పరికరాలను నేరుగా నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేయాలని, పెద్ద యంత్రాలు కొనుగోలు ఈ ప్రొక్యూర్ మెంట్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో లా అండ్ ఆర్డర్ అదనపు డీసీపీ ప్రసాదరావు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, డిప్యూటీ డి.ఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చందునాయక్, ఐఎంఏ అధ్యక్షులు డా. రెహానా బేగం, ప్రోగ్రాం అధికారులు వెంకట రమణ, రామారావు, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. నరేందర్, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్ గౌడ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో ఏఐసీసీ అబ్జర్వర్ ఆధ్వర్యంలో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం

పటాన్‌చెరు నియోజకవర్గం అక్టోబర్ 15 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి నియామకం కార్యకర్తల అభీష్టం మేరకే జరగనున్నట్లు ఏఐసీసీ అబ్జర్వర్ సజరిట్ లైత్ ప్లాంగ్ తెలిపారు. అశోక్‌నగర్‌లోని సితార గ్రాండ్ హోటల్‌లో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన, ఏఐసీసీ అబ్జర్వర్ సజరిట్ లైత్ ప్లాంగ్, పీసీసీ అబ్జర్వర్ జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు ఆధ్వర్యంలో సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ၊ "సంఘటన్ సృజన్ అభియాన్‌లో భాగంగా మండల, బ్లాక్, గ్రామ స్థాయిలో కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి జిల్లా అధ్యక్షుడిని ఎంపిక చేయడం జరుగుతుంది. పార్టీ



కోసం కష్టపడే నాయకుడు ఎంపికవ్వడం ద్వారా సంస్థ బలపడుతుంది. అధిష్టానం ఎవరినీ నియమించినా మనమంతా ఐక్యంగా సహకరించి కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేయాలి. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలంటే అందరం కలసి కృషి చేయాలి" అని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ముజాహిద్ ఆలం ఖాన్, గాలి అనిల్‌కుమార్, మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు, శశికళ యాదవరెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నరసింహరెడ్డి, బ్లాక్, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారంలో శ్రీ హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 15 తెలంగాణ పత్రిక

బొల్లారం మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ రామ మందిరం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం బొల్లారం మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ హనుమాన్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దైవభక్తిని పెంపొందించడంలో దేవాలయాల నిర్మాణాలు ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 200 దేవాలయాలు నిర్మించడం జరిగిందని తెలిపారు.



## తిరుమలాయపాలెం మండలంలో ఘనంగా కాంగ్రెస్ నేత రామ సహాయం నరేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

-తల సేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం......

-ప్రజాసేవ పట్ల నిబద్ధతకు ప్రత్యేకగా నిలిచిన వేడుకలు.....

-కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపిన రామ సహాయం నరేష్ రెడ్డి...

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 15 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడ్ గ్రామంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు రామ సహాయం నరేష్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించినారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ అభిమాన శ్రేణులు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సుబ్లేడ్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొల్పినారు. రామ సహాయం నరేష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఉదయం ప్రత్యేక పూజలతో ప్రారంభమైన పుట్టినరోజు తల సేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించడం విశేషం. 100 మంది యువకులు రక్తదానంలో పాల్గొనడం, సమాజానికి సేవ చేసే భాగ్యం నరేష్ రెడ్డి పుట్టినరోజు యువత ఈ వేడుక ముందుకు రావడంపై స్థానికులకు ప్రశంసలు ప్రశంసలు కురిపించారు ఈ కార్యక్రమంలో భాగంగా నరేష్ రెడ్డి కేక్ కట్ చేసి కార్యకర్తల ప్రేమతో అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల "సేవే నా రాజకీయాల మూలం.పుట్టినరోజు వేడుకలు సంతోషం కోసం కాకుండా సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించడం నాకు చాలా గర్వకారణం. కాంగ్రెస్ పార్టీ సూత్రాలను ప్రతి గ్రామానికి చేర్చడమే నా లక్ష్యం యువతతో కలిసి ప్రజల సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తాను " అని తెలిపినారు. నరేష్ రెడ్డి నాయకత్వం పట్ల మండల కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొంది యువజన



కాంగ్రెస్ నాయకులు ఆయనను ప్రజల మనసులో నిలిచే నాయకుడిగా అభివర్ణించారు. తరలివచ్చిన అభిమానులు యువకులు కార్యకర్తలు.నరేష్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన పలువురు రాజకీయ ప్రముఖులు..రామసాయం నరేష్ రెడ్డి గత కొన్ని ఏళ్లుగా తిరుమలాయపాలెం మండలంలో ప్రజాసేవ తో కార్యక్రమాలతో గుర్తింపు పొందారు. స్థానిక ప్రజల సమస్యలు ముఖ్యంగా రైతుల కష్టాలు,యువత, నిరుద్యోగం, గ్రామీణ అభివృద్ధి,అనే అంశాలపై నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయన సేవతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులలో యువకులను కొత్త ఉత్సాహం నింపిందనిమండల రాజకీయ నాయకులు విశ్లేషకులు పేర్కొంటున్నారు. తల సేమియా,సికేల్ సెల్ బాధితుల కోసం రక్తదానం..తల సేమియా బాధితుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని రాజకీయ నాయకులు గ్రామ ప్రజలు ప్రశంసించారు. సేవా కార్యక్రమాలు చేయటంలో నరేష్ రెడ్డి ఎప్పుడూ ముందుంటాడని ఎవరికి ఏ ఆపద వచ్చినా గాని తన వంతు సహాయం చేస్తాడని. రక్తదాన శిబిరం వంటి సేవా కార్యక్రమాలను రాజకీయ వేడుకలతో ముడిపెట్టడం నరేష్ రెడ్డి ప్రజానికంలో విశ్వాసశయనీయతను పెంచుతుంది. ఆయన భవిష్యత్తులో మండల స్థాయి కాంగ్రెస్కు మరింత బలాన్ని అందించగల నాయకుడని అభివృద్ధి చెందుతారని పార్టీ వర్గాలు సంకల్ప సొసైటీ రవిచంద్ర ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రామ సహాయం నరేష్ రెడ్డి జన్మదిన వేడుకలలో పలువురు కార్యకర్తలు రక్తదానం చేయడం జరిగింది. సంకల్ప సొసైటీ రవిచంద్ర ఆధ్వర్యంలో డాక్టర్ నారాయణ మూర్తి పేద ప్రజలకు తల సేమియా బాధితులకు అండగా ఉండాలని ఉద్దేశంతో సొసైటీలో ఎక్కడ రక్తదాన శిబిరం నిర్వహించిన గాని అక్కడికి వచ్చి సంకల్ప సొసైటీ వారి ఆధ్వర్యంలో రక్తాన్ని సేకరించి పేద ప్రజలకు ఉచితంగా అందజేస్తారు. వీరు సికేల్ సెల్ బాధితులకు కూడా ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలలో యువకులు కార్యకర్తల నుండి రక్తాన్ని సేకరించి పేద ప్రజలకు ఫ్రీగా ఇస్తారు వీరి సంకల్ప సొసైటీ నుండి సంకల్ప సొసైటీ రవిచంద్ర ఆధ్వర్యంలో డాక్టర్ నారాయణ మూర్తి మరియు వినయ్ కుమార్ రామకృష్ణ,రమాదేవి,రఫీ,మదన్ పాల్గొని కార్యకర్తల నుండి రక్తదాన శిబిరాన్ని సేకరించినారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, అన్న బత్తుల సుమన్ రెడ్డి ఉన్నం రాజశేఖర్, పోట్ల కిరణ్ కుమార్,మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్, బత్తుల వెంకటనారాయణ,మెట్టు అనిల్ ఓర వెంకటేశ్వర్లు, గుండాల నాగరాజు లంజపల్లి శ్రీనివాస్ కట్కూరి శ్రీనివాసరెడ్డి,మోరపాక నాగయ్య కొప్పుల రామ్ రెడ్డి గుండాల నాగరాజ్,బానోతు రంగా, మేకల సైదులు,బానోతు సీతారాం నాయక్, బానోతు శ్రీను,మెట్టు నవీన్, గంధసిరి నవీన్, భూక్య వీరన్న, సామ శ్రీనివాసరెడ్డి భానోత్ బాబు సింగ్,బానోతు రమేష్, పేర్ల నాగయ్య, రంగాపురం వీరన్న, గుండాల లింగయ్య, పళ్ళ వెంకట్రెడ్డి,గుండెబోయిన శ్రీశైలం, ధోనేపల్లి వెంకన్న షేక్ షకీల్, పాషా మద్ది వెంకటేశ్వర్లు, భూక్య రేఖ్యా, దుబాకుల చిన్న ఉపేందర్,పెరుగు మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## సౌకర్యాలు కల్పించాలని ఖమ్మం జిల్లా అధికారులకు విజ్ఞప్తి

-వికలాంగుల హక్కులు జాతీయ వేదిక ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయానికి మెమొరాండం సమర్పణ

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 15 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా ప్రధాన కార్యాలయంలో దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న వికలాంగుల హక్కులు జాతీయ వేదిక (National Platform for the Rights of the Disabled - NPRD) ఆధ్వర్యంలో ఒక ముఖ్యమైన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కి మరియు జిల్లా రెవెన్యూ అధికారి పద్మశ్రీ మేడం కి దివ్యాంగుల సమస్యలపై వివరణాత్మకంగా మెమొరాండం సమర్పించారు. ఈ సందర్భంగా వేదిక ప్రతినిధులు మాట్లాడుతూ "ప్రతి ప్రభుత్వ కార్యాలయాన్ని అందరికీ సులభంగా చేరుకునే కేంద్రంగా మార్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పని చేయాలి. అయితే ప్రస్తుతం దివ్యాంగులు అనేక కార్యాలయాలకు వెళ్లే ప్రయత్నంలో రాంపులు లేకపోవడం, మెట్లు అధిగమించలేకపోవడం, మరియు వీల్‌చైర్లు అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ కష్టాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి కార్యాలయంలో రాంపులు, వాల్ సపోర్టులు, వీల్‌చైర్లు ఏర్పాటు చేయడం అత్యవసరం," అని చెప్పారు. వారు మరింతగా



వివరించారు: "దివ్యాంగులు కూడా సమాజంలో సమాన హక్కులు కలిగిన పౌరులే. ప్రభుత్వ కార్యాలయాల్లో రాంపులు లేకపోవడం వలన వారు అధికారులను నేరుగా కలవలేకపోతున్నారు. దీంతో తమ సమస్యలను తెలియజేయడంలో అవరోధాలు ఎదురవుతున్నాయి. కనుక దివ్యాంగుల ప్రాథమిక అవసరాలుగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం తప్పనిసరి," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రభుత్వ యంత్రాంగాన్ని దివ్యాంగులకు అనుకూలంగా తీర్చిదిద్దే చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే పబ్లిక్ బిల్డింగ్స్, హాస్పిటల్స్, విద్యాసంస్థలు, పోలీస్ స్టేషన్లు, మరియు మున్సిపల్ కార్యాలయాల్లో కూడా అందుబాటు సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్.పి.ఆర్.డి జిల్లా అధ్యక్షులు దొనవన్ నాగరాజ్, గాయత్రి మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం యాజమాన్యం చట్టు నందిని, చట్టు లక్ష్మీనారాయణ, ఆర్. సైజులు, రూధావత్ జయ, తదితరులు పాల్గొని దివ్యాంగుల సమస్యల పరిష్కారంపై చర్చించారు. వారు కలెక్టర్ కి సమర్పించిన మెమొరాండంలో ముఖ్యంగా ఈ అంశాలు ఉన్నాయి: ప్రతి కార్యాలయంలో రాంపులు ఏర్పాటు చేయాలి వీల్‌చైర్లు మరియు హ్యాండ్రైల్స్ అందుబాటులో ఉంచాలి దివ్యాంగులకు ప్రత్యేక కౌంటర్‌లు ఉండాలి టాయిలెట్‌లు మరియు లిఫ్ట్‌లు దివ్యాంగులకు అనుకూలంగా ఉండాలి అధికారులను దివ్యాంగుల పట్ల సున్నితంగా వ్యవహరించడానికి శిక్షణ ఇవ్వాలి ఈ కార్యక్రమం దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు ఒక స్ఫూర్తిదాయక ప్రయత్నంగా నిలిచింది. ప్రజాసేవలో దివ్యాంగులకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజం మరింత సమగ్రతను సంతరించుకుంటుందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

గంగాధర అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక) :

గంగాధర మండల కేంద్రానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ మాతృమూర్తి సరోజన ఇటీవల మరణించగా, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె మృతికి గల కారణాలను తెలుసుకొని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ సానుభూతి తెలిపారు. అనంతరం సరోజన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



అలాగే, మండల కేంద్రానికి చెందిన తాళ్ల శంకరయ్య కుమారుడు శేఖర్ మృతిపట్ల కూడా ఎమ్మెల్యే సత్యం సంతాపం వ్యక్తం చేస్తూ అతని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పురుమల్ల మనోహర్, మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు పడాల రాజన్న, వేముల అంజి, మంత్రి మహేందర్, తాళ్ల శ్రీనివాస్, గంగాధర ప్రవీణ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## దొంతి కాంతమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన మార్కెట్ చైర్మన్ ఆయా మండలాల అధ్యక్షులు

నర్సంపేట అక్టోబర్ 15 తెలంగాణపత్రిక

పిజిఆర్ గార్డెన్లో ఎమ్మెల్యే మాధవరెడ్డి మాతృమూర్తి కాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి , నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ ఇటీవల మృతి చెందగా బుధవారం రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే స్వగ్రామమైన హనుమకొండ, పిజిఆర్ గార్డెన్ లో కాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లు అర్పించి ఎమ్మెల్యే మాధవరెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి



సభ్యులు పెండెం రామానంద్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం రతన్ కుమార్ ,పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ,నర్సంపేట మండల అధ్యక్షులు కత్తి కిరణ్ గౌడ్,దుగ్గొండి మండల అధ్యక్షులు చుక్క రమేష్ గౌడ్ ,నల్లబెల్లి మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, ఖానాపురం మండల అధ్యక్షులు శాఖమూరి హరిబాబు , చెన్నారావుపేట మండల అధ్యక్షులు సిద్దేన రమేష్ ,నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్ , కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని దొంతి కాంతమ్మకు ఘన నివాళి అర్పించారు.

## ముత్యాల ప్రసాద్ దశదినకర్మకు హాజరైన

- మాల మహానాడు నాయకులు



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 15 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం రత్నాపురం గ్రామానికి చెందిన ముత్యాల ప్రసాద్ ఇటీవల మృతి చెందారు బుధవారం వారి స్వగృహంలో దశదిన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జాకోబ్ ప్రతాప్ జిల్లా అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి వుల్లోజు రమేష్, మేకల రవి ,తదితరులు హాజరై ముత్యాల ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పలువురు మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

## గాలి కుంటు వ్యాధి టీకాలు వేయించండి.. పశువులను సంరక్షించండి..

-వీణవంక పశువైద్యాధికారి శ్రీకాంత్..



వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 15( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని రామకృష్ణాపూర్ గ్రామంలో బుధవారం వీణవంక పశువైద్యశాల ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం ఏర్పాటుచేసి, గాలి కుంటు వ్యాధికి నివారణ టీకాలను వేయడం జరిగింది.వీణవంక పశువైద్యాధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ.. పశువుల్లో సాధారణంగా ఇచ్చే వ్యాధిలో గాలి కుంటు వ్యాధి ఒకటి అని, తెలంగాణ ప్రభుత్వం పశువుల సంరక్షణ కోసం 15 అక్టోబర్ నుండి 15 నవంబర్ వరకు ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహిస్తుందని, రైతు సోదరులు పశువులలో సంరక్షణ చర్యలు చేపట్టాలని, గేదెలు, ఆవులకు గాలి కుంటు వ్యాధి టీకాలను తప్పనిసారిగా ఇప్పిచాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్లు అభిలాష్ రెడ్డి,శ్రీకాంత్,సిబ్బంది భాగ్య, స్వప్న, గోపాలమిత్రలు తదితరులు పాల్గొన్నారు.

## మాగంటి సునీతా గోపీనాథ్ నామినేషన్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 15:

బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆశీస్సులతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె తెలంగాణ భవన్ నుండి ఘనంగా బయల్దేరారు. నామినేషన్ కార్యక్రమంలో బోరబండ డివిజన్ ఇంచార్జ్, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొని సునీతా గోపీనాథ్‌కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించి, పార్టీ విజయం కోసం ఆకాంక్షించారు.

## 18న తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయండి

దేవరుప్పుల, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక):



అక్టోబర్ 18న తెలంగాణ రాష్ట్ర వ్యాప్త బందును విజయవంతం చేయాలని జనగామ జిల్లా బిసి రాజ్యాధికార సమితి ప్రచార కార్యదర్శి, సీనియర్ జర్నలిస్ట్ చింతకింది కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన దేవరుప్పులలో మాట్లాడుతూ బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం బందుకు పిలుపునిచ్చామని వెల్లడించారు. రాష్ట్రంలోని రెండున్నర కోట్ల బీసీలు అందరూ బంద్ కు సహకరించాలని, మన భవిష్యత్ తరాల కోసమే బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. బీసీలకు జరుగుతున్న విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో సమాన వాటా కోసం భవిష్యత్తులో ఉవ్వెత్తున ఉద్యమం జరుగుతుందని ఆయన వివరించారు. బంద్ ను బిసి వర్గాలు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## అత్యవసర సమయం లో బీ పాజిటివ్ బ్లడ్ ఇచ్చిన యువకులు

**-బింగి నవీన్ కుమార్, రజత్ కుమార్ సహిన్.**

భీమారం తెలంగాణ పత్రిక అక్టోబర్ 15





భీమారం గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు చెక్కపల్లి రఘు ను సంప్రదించగా చెందిన కాటూరి నీలవ్వ కు కాలు ఆపరేషన్ కోసం బ్లడ్ అవసరం గా వాట్స్ అఫ్ గ్రూప్ లో బీ పాజిటివ్ బ్లడ్ అర్జెంట్ కావలెను అని పెట్టగా వెంటనే వెంకట్రావు పెట్ గ్రామానికి చెందిన బింగీ నవీన్ కుమార్ జగిత్యాల కు చెందిన రంజిత్ కుమార్ సహిన్ ఇవ్వడం జరిగింది..వారికి కుటుంబ సభ్యులు - గ్రామ ప్రజలు ధన్యవాదాలు చెప్పడం జరిగింది....రక్త దానం చేయడం వల్ల ఒక నిండు ప్రాణాన్ని కాపాడటం జరుగుతుంది....

## సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన సరస్వతి

సంగారెడ్డి అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...



ఈరోజు రామచంద్రపురం మండలం తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన సరస్వతి మేడం గారిని మర్యాదపూర్వకంగా కలిసిన పూల మొక్కను అందజేసిన పంబల్లదుర్గాప్రసాద్ డివిఎంసి నెంబర్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు, జిల్లా నాయకులు, కే రవీందర్, మీ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కర్ణవేదన మహోత్సవానికి హాజరైన బీజేపీ నాయకులు



మంగపేట, అక్టోబర్ 15( తెలంగాణ పత్రిక):

మంగపేట మండలంలోని బీజేపీ సీనియర్ నాయకుడు పల్నాటి సతీష్ కుమార్తె లాస్య కర్ణవేదన మహోత్సవం బుధవారం ముక్కుడు పోచమ్మ దేవాలయం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్ రావు, మీడియా ఇంచార్జి నవీన్, ప్రవీణ్,శ్రీను,సావిత్రి,దిడ్డి రమేష్ మండల జిల్లా, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## వల్లంపల్లి లో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



మేడిపల్లి తెలంగాణ పత్రిక అక్టోబర్ 15

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామంలోని అబ్దుల్ కలాం జ్ఞాన వేదిక - గ్రంథాలయం వద్ద భారతరత్న, దివంగత రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి వేడుకలు మన ఊరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మేడిపల్లి మండల ఎస్సై శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కలాం గారి ఆశయాలను విద్యార్థులు మరియు యువతకు వివరించారు. భీమారం మండల అధ్యక్షులు నరేష్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు మాట్లాడుతూ భారతదేశాన్ని రక్షణ రంగంలో అగ్రగామిగా నిలపడంలోనూ మరియు దేశాన్ని అణ్వస్త్ర దేశంగా నిలబెట్టిన ఘనతగా అబ్దుల్ కలాం గారిదేనని తెలిపారు. కలాం గారి పేరున నిర్మించిన గ్రంథాలయంలో వారి జయంతి వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించడం పట్ల యువత మరియు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. గ్రంథాలయంలో పుస్తకాల కొనుగోలు కోసం దోసిలి ఫౌండేషన్ తరుపున సింగిరెడ్డి నరేష్ రెడ్డి 5000 రూపాయలు మరియు చేపూరి నాగరాజు 5000 రూపాయలు, యువ రియల్ ఎస్టేట్ తరుపున సాయిని గంగారెడ్డి 2000 రూపాయలు విరాళాలు ఇచ్చారు. మన ఊరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు వెల్మ నవీన్ రెడ్డి , మాజీ ఉపసర్పంచ్ సట్టా భూమేష్, వడ్డే రాంరెడ్డి, ధనిశెట్టి రాజన్న, గంగారెడ్డి, గ్రామ యూత్ సభ్యులు, పాఠశాలల హెచ్ ఎం లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలి

**-మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు.**

**-ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రులు.**

ఏటూరునాగారం((ములుగు) అక్టోబర్15 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:





స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఏ రాష్ట్రం చేయని విధంగా రికార్డు స్థాయిలో వానాకాలం పంట కొనుగోలుకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి హైదరాబాద్ నుంచి వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారత దేశ చరిత్రలో అత్యధికంగా వరి పంట సాగు విస్తీర్ణం ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని అన్నారు. రాబోయే వానా కాలం అత్యధికంగా పంట కొనుగోలు తెలంగాణ రాష్ట్రం చేయబోతుందని, దీనికి అవసరమైన ఏర్పాట్లు కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధతో చేపట్టాలని అన్నారు. గతంలో ఉన్న అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ధాన్యం రవాణా కాంట్రాక్ట్ ఖరారు చేసే ముందు సరిపడ వాహనాలు సరఫరా చేసేందుకు అర్హత ఉందో లేదో ఒకటికి రెండు సార్లు పరిశీలించాలని మంత్రి సూచించారు. జిల్లాలో వరి కోతలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ప్రారంభించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు, గన్నిబ్యాగులు, వెయింగ్, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని, కొనుగోలు సిబ్బందికి అవసరమైన మేర శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదురు చూసే పరిస్థితి రాకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలు ట్యాబ్ ఎంట్రీ జరిగేలా సిబ్బంది నియమించుకోవాలని, 2025 వానాకాలం సీజన్ నందు ధాన్యం డబ్బులు 48 నుంచి 72 గంటలలోగా రైతుల ఖాతాలలో జమ చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు బాగా జరుగుతుందని ప్రభుత్వానికి మంచి పేరు ఉందని, గత రెండు సంవత్సరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత సీజన్ మరింత మెరుగ్గా ధాన్యం కొనుగోలు చేసేందుకు కలెక్టర్లు ఏర్పాట్లు చేయాలని అన్నారు. వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలను వరి కోతల కంటే ముందుగానే ప్రారంభించాలని అన్నారు. దీపావళి తర్వాత వరి కోతలు వేగం కానున్న నేపథ్యంలో జిల్లా గన్ని బ్యాగులు, ధాన్యం రవాణా ఏర్పాట్లు, ధాన్యం సెంటర్ లలో ఇన్ ఫ్రా సౌకర్యాల కల్పన చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రమ పద్ధతిలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చేలా చూడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు క్రమ పద్ధతిలో జరిగేలా జిల్లాల్లో ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలని అన్నారు. 2025 వానాకాలంలో మన దగ్గర 66 లక్షల 80 వేల ఎకరాల్లో వరి పంట సాగు జరుగుతోందని, కోటి 48 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనాతో కొనుగోలుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 80 లక్షల మెట్రిక్ టన్నుల (40 లక్షల సన్న రకం, 40 లక్షల దొడ్డు రకం రకం) ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఒకే చోట కొనుగోలు చేస్తే రైతులకు స్పష్టంగా తెలిసేలా ప్రత్యేక కౌంటర్లు పెట్టాలని, సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేర్వేరుగా రవాణా చేయాలని అన్నారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం సమయంలో స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, ప్రోటోకాల్ నిబంధనల ఉల్లంఘన జరగకుండా చూడాలని అన్నారు. జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద డ్రైయర్ లను ఏర్పాటు చేయాలని, అందుబాటులో ఉన్న మ్యానువల్ ప్యాడీ క్లీనర్లను కొనుగోలు కేంద్రాలకు కేటాయించాలని అన్నారు. టార్పాలిన్ కవర్లు ప్రతి కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో పెట్టాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఉన్న గ్రామ పరిపాలన అధికారులకు కొనుగోలు కేంద్రాల వద్ద విధులు కేటాయించాలని, దీనికి సంబంధించి ప్రోసిడింగ్స్ జారీ చేయాలని, గ్రామ పాలన అధికారుల ద్వారానే రిపోర్ట్ సేకరణ ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర గన్ని బ్యాగులను ముందస్తుగానే అందుబాటులో ఉంచాలని, 10 లక్షల గన్ని బ్యాగుల అదనపు కేటాయింపుల కోసం ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు వచ్చినా అధికారులు తన దృష్టికి తీసుకొని రావాలని, ధాన్యం కొనుగోలు వివరాలు ట్యాబ్ ఎంట్రీ త్వరగా జరగాలని, రైస్ మిల్లుల, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర హమాలీలు అందు బాటులో ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ప్రతిరోజు క్షేత్ర స్థాయి పురోగతి వివరాల రిపోర్టు రూపంలో అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ శ్రీనివాసరావు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి షా ఫైజల్ హుస్సేనీ, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ రాంపతి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూమి సాగుకు వేలం పాట నిర్వహించిన ఎండోమెంట్ కమిషనర్

**-సంవత్సరాని 4 లక్షల 17 వేల ఆదాయం**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 15:





పెబ్బేరు మండల పరిధిలోని తిప్పాపల్లె గ్రామ అంజనేయ స్వామి దేవాలయానికి సర్వే నెంబర్ 322లో 11.02 ఎకరాలు, సర్వేనెంబర్ 323/1 లో 12.03 మొత్తం 23 ఎకరాల 05 కుంటల భూమి ఉన్నప్పటికీ సరైన ఆదాయం లేక తిరుప్పాయిపల్లి ఆంజనేయస్వామి గుడిలో ధూప దీప నైవేద్యాలకు , ఆలయ పూజారికి ఆదాయం లేక సరియైన పూజలు పునస్కారాలు కొనసాగ లేకపోయేవి. గ్రామస్తుల పట్టుదల, దేవాదాయ శాఖ అధికారుల చిత్తశుద్ధి తో ఈ సంవత్సరం మొత్తం 23 ఎకరాల ఐదు గంటల భూమిని రెండు సంవత్సరాల గాను బహిరంగ వేలం నిర్వహించగా సంవత్సరానికి నాలుగు లక్షల పదిహేడు వేల గుత్తతో కొంతమంది రైతులు జెండా పాట పాడారు. తిరిగి 2026- 27 సంవత్సరాల కూడా నాలుగు లక్షల పదిహేడు వేలు చెల్లించాల్సి ఉందని దేవాదాయ శాఖ అధికారులు స్పష్టం చేశారు. ఈ వేలం నిర్వహణలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మదనీశ్వర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ, ఎండోమెంట్ ఆఫీసర్ ఆంజనేయులు, సత్య చంద్రారెడ్డి, గ్రామస్తులు మహేశ్వర్ రెడ్డి ,ఎల్ల స్వామి వీరస్వామి, పెద్ద ఎత్తున రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు. వేలం నిర్వహణలో ఎలాంటి గొడవలకు తావు లేకుండా పెబ్బేరు ఎస్ హెచ్ ఓ యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని ప్రశాంతమైన వాతావరణంలో వేల0 నిర్వహించడం జరిగింది. ఇందుకుగాను గ్రామస్తులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గురుకుల పాఠశాలల సమయసారణిలో మార్పు చేయాలి





**-జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె కిష్టన్న, వి అశోక్**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 15 :-

గురుకుల పాఠశాలల సమయసారణిలో మార్పు చేయాలని టిఎస్ యూటీఎఫ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె కిష్టన్న, వి అశోక్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సభ్యత్వ క్యాంపెయిన్ లో భాగంగా ఇచ్చోడ మండలంలోని గురుకులాలను ఉపాధ్యాయులను ఉద్దేశించి వారు మాట్లాడారు. గురుకుల పాఠశాలల ప్రారంభ సమయం 7 గంటలకు ఉండడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల విద్యార్థులు టాయిలెట్ అలాగే స్నానం చేయడానికి కూడా అవస్థలు పడుతున్నారు. నైట్ డ్యూటీలు, టర్మ్ డ్యూటీల వల్ల గురుకుల ఉపాధ్యాయులు వర్క్ బర్డెన్ తో సతమతమవుతున్నారు. కావున విద్యార్థులు, ఉపాధ్యాయుల సంక్షేమం దృష్ట్యా మైనారిటీ గురుకులాలతో సమానంగా మిగిలిన గురుకుల పాఠశాలల సమయం కూడా ఉదయం 9 గంటలకు ప్రారంభించేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఉపాధ్యాయులను హాస్టల్ బాధ్యతలనుండి తప్పించి, వార్డెన్లు, వాచ్ మెన్ లను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి యం శ్యాం సుందర్, ఇచ్చోడ మండల బాధ్యులు యం రాజెందర్, ఆర్ శ్రీధర్, యం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు...

# ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత ఏర్పాట్లు కలెక్టర్ డాక్టర్ సత్య శారద

-ధాన్యం కొనుగోళ్ళపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు

వరంగల్ జిల్లా అక్టోబర్ 15 తెలంగాణపత్రిక



ఖరీఫ్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే ప్రక్రియ సజావుగా కొనసాగేలా విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేశామని కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం సేకరణ ప్రక్రియపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ కోసం జిల్లాలో చేపట్టిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంత్రుల దృష్టికి తెచ్చారు. జిల్లాలో ఈసారి ఖరీఫ్ లో 3.15 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశామన్నారు. జిల్లాలో 258 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ఈ కేంద్రాలలో ధాన్యం సేకరణ జరిపేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, రైతులు ధాన్యం విక్రయించిన 24 గంటల లోపే ట్యాబ్ ఎంట్రీ జరిగేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. కాగా, జిల్లాకు 1200 అదనపు టార్పాలిన్లు కేటాయించాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ సజావుగా జరగాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 66.50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ధాన్యం సాగు చేసినందున, 148.30 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడులు చేతికందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సుమారు 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడంతో పాటు, సన్న రకానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 500 చొప్పున బోనస్ అందించనుందని తెలిపారు. బోనస్ అందిస్తున్నందున ఇతర రాష్ట్రాల నుండి కూడా సన్న ధాన్యం ఇక్కడికి తరలించి విక్రయించేందుకు పలువురు ప్రయత్నించే అవకాశాలు ఉన్నందున, పొరుగు ధాన్యం రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో పోలీసు శాఖ జిల్లా యంత్రాంగంతో సమన్వయము ఏర్పర్చుకుని సమర్ధవంతంగా పని చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుకు నష్టం వాటిల్లకుండా, ఇబ్బందులు ఎదురవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులతో ప్రారంభించాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల వ్యవధిలో వారి ఖాతాలలో బిల్లులకు సంబంధించిన డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, గ్రెయిన్ క్యాలిపర్స్ సరిపడా సంఖ్యలో సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు. ఎక్కువ సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకుని వెంటదివెంట ధాన్యం తూకం జరిగేలా, ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు రవాణా జరిగేలా సరిపడా లారీలు అందుబాటులో ఉండేలా చొరవ చూపాలన్నారు. ధాన్యం అమ్మకాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తెలియజేసేందుకు వీలుగా జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన కంట్రోల్ రూమ్ ను నెలకొల్పాలని ఆదేశించారు. రైతుల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని హితవు పలికారు. పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు సైతం రాకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు సరిపడా గిడ్డంగులు, స్టోరేజ్ పాయింట్లను గుర్తించాలని సూచించారు. వీ.సీ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి కేంద్రంలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ, ఇంచార్జి డీఆర్డీఓ రామిరెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కిష్టయ్య, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా రవాణా శాఖ అధికారి శోభన్ బాబు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 18న బీసీ బంద్‌కు బీసీ జేఏసీ పిలుపు

- హైకోర్టు స్టేను నిరసిస్తూ ఉమ్మడి కరీంనగర్ నుంచి రాష్ట్రవ్యాప్త ఆందోళన్న

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 15, తెలంగాణ పత్రిక

తెలంగాణలో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన స్టేను తీవ్రంగా ఖండిస్తూ, బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (బీసీ జేఏసీ) ఈ నెల 18న రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చింది. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాలు, అఖిలపక్షాల మద్దతుతో ఈ బంద్ విజయవంతం చేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర నాయకత్వం విజ్ఞప్తి చేసింది.ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్ మీడియాతో మాట్లాడుతూ, "బీసీలుగా మేం పొందిన రిజర్వేషన్లపై కోర్టు స్టే రావడం సామాజిక న్యాయానికి మింగుడుపడని విషయం. మేము దాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిస్తున్నాం," అన్నారు.జీఓ 9తో ప్రారంభమై, స్టేతో చిక్కుల్లో రిజర్వేషన్లు తెలంగాణ ప్రభుత్వం ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేస్తూ జీఓ 9 జారీచేసిన విషయం తెలిసిందే. ఇందులో బీసీలకు రిజర్వేషన్లు కల్పించినప్పటికీ, హైకోర్టు ఆ జీవోపై స్టే విధించడంతో రిజర్వేషన్ల అమలుపై తీవ్ర అనిశ్చితి ఏర్పడింది.ఈ నేపథ్యంలో, అక్టోబర్ 16న జరగనున్న రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో



'రిజర్వేషన్ల సాధన సమితి' పేరుతో ఓ అఖిలపక్ష కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని బీసీ జేఏసీ డిమాండ్ చేసింది. అలాగే, కేంద్రం వద్ద రాజకీయ పోరాటం కొనసాగించేందుకు ప్రధానిని, రాష్ట్రపతిని కలిసేలా సభలోనే స్పష్టమైన తీర్మానం చేయాలని కోరుతోంది.తమిళనాడు తరహాలో రిజర్వేషన్ల సాధన కావాలి నరేందర్ మాట్లాడుతూ, "తమిళనాడులో జయలలిత నేతృత్వంలో 69 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా సాధించి, 9 ఏళ్లపాటు ఎన్నికలు జరగలేదు. అలాగే, తెలంగాణలో కూడా చట్టబద్ధంగా రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలు జరపాలి," అని పేర్కొన్నారు. బీసీలతో మోసం: నేతలపై విమర్శలు"ఒకవైపు బీసీలకు ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లు కల్పిస్తామంటూ హామీలు ఇస్తూ, మరోవైపు బిల్లులు పెండింగ్‌లో ఉండగానే జీవో జారీ చేసి, స్టేకు గురయ్యేలా చేయడం తగదు," అంటూ నరేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది బీసీలను నమ్మించి మోసం చేసినట్లేనని ఆరోపించారు.బీసీ వ్యతిరేకులపై ఘాటుగా "కులవృత్తులు నశిస్తున్నాయి, ఉపాధి కరువై బలహీన వర్గాలు అల్లాడుతున్నాయి. అలాంటి సమయాల్లో బీసీల జీవితాలతో బంతాట ఆడుతున్న వారిని ప్రజలు వదిలిపెట్టరు. వారు తగిన గుణపాఠం పొందుతారు," అని నరేందర్ స్పష్టం చేశారు.మద్దతు కోరిన బీసీ జేఏసీ బీసీ జేఏసీ పిలుపు మేరకు అక్టోబర్ 18న జరిగే బంద్‌లో అన్ని రాజకీయ పక్షాలు, వర్గాలు పాల్గొని తమ మద్దతును ప్రకటించాలని కోరారు.

# తూర్పుకు ఓ దండం!

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 15, తెలంగాణ పత్రిక

వాస్తు ప్రకారం కట్టినా కూడా మీ కాలనీల్లో మోకాలు లోతు నీళ్లు వచ్చాయా? వారిస్తున్నా వినకుండా మీకు అర్థం కాని మంత్రాలు ఎవరితోనో చదివిచ్చుకుంటూ, వాళ్ళకు లక్షలు లక్షలు పారితోషికం సమర్పించుకుంటూ, మురికిపాలిటీ వాళ్ళకు లంచాలు ఇచ్చుకుంటూ చెరువుల్లో, లోతట్టు ప్రాంతాలలో బిల్డింగులు, నగరాలు కట్టుకుంటే రావా మరి? ప్రకృతి వైపరీత్యం వేరు, బుద్ధిలేని పనులు చేసి మనిషి తెచ్చే వైపరీత్యం వేరు కాదా? ప్రపంచ నగరాలలో ఇప్పుడు మనకు జరిగినట్టు విపరీతమైన వర్షాలు పడినా కూడా ఇంత బీభత్సం ఎందుకు జరగదు? వాటిని వాస్తు ప్రకారం కట్టారా? కాకపోతే మరి ఏ సూత్రాల ప్రకారం కట్టారు? ఆ నగర నిర్మాణాలను టౌన్ ప్లానర్లకు, ఇంజినీర్ల కు అప్పచెప్పారా? లేక వాళ్ళ పనిలో అడ్డంకులు వేసే పొంగా పండితులకు అప్పజెప్పారా? మీ ఇల్లు కట్టేటప్పుడు వాళ్ళు మా ప్రాచీన శాస్త్రం, మన్నూ మశానం అని రంకెలు వేసే ఉంటారుగా? మీరు శ్రద్ధ తో వినే ఉంటారుగా? మరి మీ వాస్తు పండితుడి ఇల్లు పరిస్తితి ఏమిటో కనుక్కోండి. కనీసం వాస్తు నిజంగా ఏమి చెబుతుందో తెలుసుకోండి:దీవాస్తులో సైన్స్ అంత ఏమీ లేదు: వెలుతురు, గాలి సంగతి మీకు తెలిసిన దానికంటే వాస్తుకి అంత ఎక్కువ ఏమీ తెలియదు. తెలుగు యునివర్సిటి ఇచ్చేది అర్చు డిగ్రీ, ప్రొఫెషనల్ డిగ్రీ కాదు. భూమి గుండ్రంగా ఉందని వాస్తు ' శాస్త్రం' కు తెలియదు. నాలుగు దిక్కులు, నాలుగు మూలలు, నలు చదరం భూమి. అదండీ వాస్తు యొక్క భూమి. దానిమీద బోర్లా పడుకున్న పురుషుడు, మర్చి పోయేరు. మీకు సంస్కృతం వచ్చి చావదు కాబట్టి దాంట్లో ఏదో ఉందనుకోవడం అంత తెలివైన పని కాదు.అది శాస్త్రమే కానీ, విజ్ఞాన శాస్త్రం కాదు. కులానికో వాస్తు ఉంది, తెలుసా? తెలుసుకోండి. అందుకే ముఖ్య మంత్రి మారినప్పుడల్లా గోడలు పడేసి, బాత్రూములు మార్చేది. వాస్తు ప్రకారం భూమి కి రుచి ఉంటుందని తెలుసా? వీళ్ళు మట్టి తింటున్నారా? బంగారు భూములు, రుచికరమైన భూములు కొన్ని కులాలకీ, దళితులకు రాక్షస భూములు ఉండాలి అని వాస్తు శాస్త్రం చెప్తుంది. తెలుసా? ఇది కుల వ్యవస్థ నా, సైన్స్ నా? ఆర్కిటెక్టులు ధైర్యం తెచ్చుకుని నిజాలు చెప్పాలి. నాలుగేళ్ళు చదివిన విద్యని చదువు రాని, ఇంగిత జ్ఞానం లేని వాళ్ళ ముందు ఓడిపోనివ్వకూడదు. ఇప్పటికయినా, ఆర్కిటెక్చర్ సూత్రాల ప్రకారం ఇళ్ళు, నగరాలు కట్టుకోవాలి. అథెన్స్, రోమ్, ప్యారిస్, లండన్ నగరాలలో రెండు వేల సంవత్సరాల క్రితం నిర్మించిన కట్టడాలు ఇంకా



ఉన్నాయి. వాస్తు ప్రకారం కట్టిన, ఇప్పటికీ నిలిచి ఉన్న అత్యంత పురాతన కట్టడం, గుడి అయినా, కోట అయినా, ఏదో వాస్తు పొంగా పండితులు చెప్పాలి. వాటి వయస్సు ఎంతో చెప్పాలి. సంవత్సరాని కొకసారి తట్టుకోలేనంతగా వానలు పడినప్పుడు, వరదలు ఎక్కువ వచ్చినప్పుడు దిక్కులు చూసుకుంటూ ఉండటం కాదు. నగరాలనూ, ఇళ్లనూ, ఆధునిక సూత్రాల ప్రకారం నిర్మించుకోవాలి. మూఢ నమ్మకాల ఆధారంగా కాదు.

సి. రామ రాజు జన విజ్ఞాన వేదిక తెలంగాణ

## రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వనపర్తి వారి ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 15:

పెబ్బేరు మండల పరిధిలోని యాపర్ల గ్రామంలో నూతన గ్రామ స్థాయి బాల పరిరక్షణ కమిటీ వేయడం జరిగింది. ఈ కమిటీకి చైర్మన్ గా స్పెషల్ ఆఫీసర్ ముబీన్ పంచాయితీ కార్యదర్శి జ్యోతి కన్వీనర్ గా హెడ్ మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి , మెంబెర్స్ గా అంగన్వాడీ టీచర్ నీలవర్ణా, ఆశ వర్కర్ సౌందర్య ని ఎన్నుకోవడం జరిగింది. ఏవరైనా 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి , 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి పెళ్లిళ్ల చేయకూడదని, పిల్లలని బడికి మాన్పించి పనిలో ఉంచినట్లు అయితే బాలకార్మిక చట్టం కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని అలాగే బాల్యవివాహాలు చేసిన, బాలల వేధింపులకు గురిచేసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 లేదా 112 మరియు పోలీస్ 100 వారికి సమాచారం అందించాలని తెలియచేయడం జరిగింది. ఇలాంటి పనులను చేసిన, ప్రోత్సహిస్తే, 2 సంవత్సరాల జైలు శిక్ష, 1లక్ష జరిమానా లేదా రెండు విధిస్తూ చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆర్ డి ఎస్ సోషల్ మోబిలిజర్ ముబీనా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు, యువకులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## " మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్ డే అదుర్స్!



సదాశివనగర్, అక్టోబర్15(తెలంగాణ పత్రిక):

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సదాశివనగర్ మండలం మర్కల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శోభరాణి సూచించారు.బుధవారం డిగ్రీ మహిళా కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉపాధ్యాయునిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. విద్యార్థినీలు అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు.విద్యార్థి దశలోనే ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యసాధనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థినులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల

## టి ఆర్ ఎస్ పార్టీ తరపున ఆర్థిక సహాయం అందజేత



భిక్నూర్, అక్టోబర్ 15 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

బిక్నూర్ మండలం రామేశ్వర్పల్లి గ్రామానికి చెందిన కొండగారి మాధవి 28 స౦. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కిడ్నీలు ఫెయిల్ అయి నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ తెల్లవారుజాము మృతి చెందినారు వారి కుటుంబ సభ్యులు భర్త నవీన్ 34 సం. వారికి ఇద్దరు కుమార్తెలు మొదటి పాప ఐదు సంవత్సరాలు, రెండవ పాప మూడు సంవత్సరాలు వయసు కలదు. వీరి ఆర్థిక పరిస్థితి తెలుసుకొని వారి కుటుంబానికి రామేశ్వర్ పల్లి టిఆర్ఎస్ పార్టీ తరఫు నుంచి సహకార సంఘం అధ్యక్షులు నాగర్తీ భూమిరెడ్డి, పాలకేంద్రం అధ్యక్షులు తక్కల రవీందర్, మాజీ సర్పంచ్ నాగర్తి పోతిరెడ్డి కలిసి వారికి కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.

## మహా సిమెంట్ గోదాం ప్రారంభం

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 15:




పెబ్బేరు పట్టణ కేంద్రం లో మై హోమ్ సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ వారి మహా సిమెంట్ కంపెనీ గోదాం ప్రారంభం అయినది. నాణ్యతకు పేరుగాంచిన మహాశక్తి, మహా సిమెంట్ ,మహా హెచ్. డి, లాంటి ఎన్నో ఎన్నో రకాల క్వాలిటీ సిమెంట్ "మహా సిమెంట్" అలాంటి గొప్ప మహా సిమెంట్ బుధవారం రోజు వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ప్రారంభించారు. ఈ సిమెంట్ డీలర్లకు అందుబాటులో ఉంటూ, గృహ నిర్వాహకులకు అతి తక్కువ సమయంలో మహా సిమెంట్ డెలివరీ చేయుటకు పెబ్బేర్ లో కంపెనీ గోదామును ప్రారంభించినట్లు మహా సిమెంట్ అధికారులు తెలియజేశారు.

# తుంగుర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పుస్తకాలు పంపిణీ

-జగిత్యాల బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నూర వినోద్



బీర్పూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) అక్టోబర్ 15

బీర్పూర్ మండలం తుంగుర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నేషనల్ నిమ్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ కోసం ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు నైపుణ్యం కలిగేలా తోడ్పడేందుకు పుస్తకాలను పంపిణి చేసిన తుంగుర్ గ్రామ యువకుడు జగిత్యాల బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నూర వినోద్. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగభూషణం ,మండల నాయకులు,ఉపాధ్యాయులు పాల్గొని వినోద్ నీ అభినందించారు....

## నాయకత్వ లక్షణాల పై అవగాహన సదస్సు.... కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో.




వాజేడు తెలంగాణ పత్రిక అక్టోబర్ 15

వాజేడు మండల కేంద్రంలోని ధర్మవరం జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణంలో వందమంది విద్యార్థిని విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క సదస్సుకు ముఖ్య అతిథులుగా హెచ్ఎం వేణుగోపాల్ సారు హాజరు కావడం జరిగింది. నాయకత్వ లక్షణాలు అనేది ఒక నాయకుడికి ఇతరులు కంటే భిన్నంగా చేసే వ్యక్తిగత లక్షణాలు నైపుణ్యాలు మరియు ప్రవర్తనలు కలిగి ఉండాలని అలాగే సామర్థవంతమైన నాయకుడి అక్షరాలలో ఇష్టమైన దృష్టి సామర్థమైన కమ్యూనికేషన్ ఇతరులు ప్రేమించే సామర్థ్యం, జట్టును శక్తివంతం చేయటం మరియు సరైన నిర్ణయాలు తీసుకోవడం వంటివి ఉంటాయి. నాయకుడి అనే వారికి ఓర్పు సహనము చాలా అవసరమని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఏదైనా చేయాలి అనుకుంటే చదువుతోనే సాధ్యమవుతుందని చెప్పడం జరిగింది. ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వాజేడు మండల కోఆర్డినేటర్ గొంది కామేష్, స్వరూప, రమాదేవి, భాస్కరు, ప్రసాదు, విద్యార్థులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఇల్లంతకుంటలో పోషణ మాసం కార్యక్రమం



ఇల్లంతకుంట, అక్టోబర్ 15 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సరైన పోషకాహారంతో ఆరోగ్యకరమైన రాష్ట్రాన్ని నిర్మించడం అనే నినాదంతో ఈ కార్యక్రమం సీడీపీఓ ఉమాదేవి నేతృత్వంలో జరిగింది.కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చిన్నారులకు అన్నప్రాసన అక్షరాభ్యాసం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. పాల్గొన్న వారికి పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, నూనె మరియు చక్కెర వాడకాన్ని తగ్గించి పాలు, పండ్లు, ఆకు కూరలు, ఇతర కూరగాయలు, చిరు ధాన్యాలను ఆహారంలో చేర్చాలని సూచించారు.తల్లి పాల ప్రాముఖ్యతను వివరించడంతో పాటు పిల్లల జీవితంలో తొలి 1000 రోజుల ప్రాధాన్యం గురించి వివరణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ శశికళ,వైద్యాధికారి, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, మండలానికి చెందిన తల్లులు పాల్గొన్నారు.

# వరుస దొంగతనాలకు చెక్ పెట్టిన పోలీసులు

-రూ. 2.25 లక్షల విలువ గల 38 బ్యాటరీలను స్వాధీనం

-నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి,సీఐ రఘుపతి రెడ్డి

నర్సంపేట అక్టోబర్ 15 తెలంగాణపత్రిక



నర్సంపేట డివిజన్ పరిధిలో జరుగుతున్న బ్యాటరీల వరుస దొంగతనాలకు నర్సంపేట పోలీసులు చెక్ పెట్టారు.నర్సంపేట, ఖానాపురం, చెన్నారావుపేట సహా పలు మండలాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు దొంగలను పోలీసులు పథకం ప్రకారం పట్టుకున్నారు.నర్సంపేట టౌన్ సిఐ రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఏసీపీ రవీందర్ రెడ్డి ఇందుకు సంబంధించిన దొంగలముఠా అరెస్టులు చూపిస్తూ ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు.జనగామ జిల్లా పాలకుర్తికి చెందిన గుంజే సంపత్, ప్రశాంత్, అదే జిల్లా జఫర్ ఘడ్ కి చెందిన గండికోట మహేష్, జనగామ జిల్లా జఫర్గడ్ మండలం తీగారం గ్రామానికి చెందిన బోసు సాంబరాజు అనే నలుగురు వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడ్డారు.సులువుగా డబ్బులు సంపాదించాలన్న లక్ష్యంతో అర్ధరాత్రి దాటిన తర్వాత గ్రామాలలో ఏర్పాటుచేసిన విద్యుత్ సోలార్ లైట్లలో గల బ్యాటరీలు దొంగతనం చేయాలని పథకం వేశారు. దీనికి తగ్గట్టుగా ఓ ఆటోను కిరాయికి మాట్లాడుకుని దొంగతనాలకు పాల్పడ్డారు.గత మూడు నెలలుగా నర్సంపేట మండలంలోని బాంజీపేట గ్రామంలో దొంగతనానికి పాల్పడ్డారు. కొద్దిరోజుల తర్వాత చంద్రయ్యపల్లి,దాసరిపల్లి,రాజేశ్వర రావుపల్లి గ్రామాల్లో అర్ధరాత్రి తర్వాత బ్యాటరీలను దొంగతనం చేశారు. ఆ తర్వాత ఇటుకాలపల్లి, ఆకుల తండా, భోజ్య నాయక్ తండా, మాదన్నపేట, నాగుర్లపల్లి, మహేశ్వరం గ్రామాల్లో బ్యాటరీలను దొంగతనం చేశారు. వీటితో పాటుగా ఖానాపురం మండలం లోని దబ్బీర్ పేట స్కూల్ లో, చెన్నారావుపేటలో సైతం వీళ్ళు దొంగతనం చేసినట్లు ఏసీపీ తెలిపారు. నిందితుల నుంచి 38 బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 2 లక్షల 25 వేలు ఉన్నట్లు తెలిపారు.

**కారు పరదా దొంగతనంచేస్తూ.. సీసీ కెమెరాకు చిక్కి..**

గత ఆగస్టు 16 న తెల్లవారితే 17 న నర్సంపేట మండలంలోని దాసరిపల్లి గ్రామంలో సోలార్ విద్యుత్తు స్తంభం బ్యాటరీలను అర్ధరాత్రి దాటాక దొంగతనం చేసి చంద్రయ్యపల్లెకు వచ్చారు. గ్రామ ప్రధాన కూలీలలో ఉన్న సోలార్ విద్యుత్తు స్తంభానికి బ్యాటరీలను చోరీ చేసి రాజేశ్వరరావు పల్లె వైపుకు బయల్దేరారు. ఈ క్రమంలో రోడ్డు పక్కనే ఉన్న ఒక వ్యక్తి కారు వద్ద ఉన్న పరదాలు కూడా ఎత్తుకెళ్లాడు. ఈ నేపథ్యంలో అక్కడే ఉన్న సీసీ కెమెరాలలో దొంగతనం రికార్డయింది. పరదా పోవడంతో సదరు వ్యక్తి అదేరోజు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కానిస్టేబుల్స్ మహమ్మద్ ఖాజం అలీ,రాజులు ప్రదేశాలను పరిశీలించి సీసీ కెమెరాలు రికార్డ్ అయిన పుటేజీలను తీసుకొని దర్యాప్తు ప్రారంభించారు. దీంతో ఆ దొంగలకు పులిస్టాప్ పడింది.

**కీలకంగా వ్యవహరించిన కానిస్టేబుల్ నాగరాజు..**

నర్సంపేట డివిజన్ లో వరుస బ్యాటరీ దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో నర్సంపేట పోలీసులు ఎస్సై అరుణ్ ఆధ్వర్యంలో టీం ఏర్పాటు చేశారు. మొదటగా బానోజిపేట గ్రామంలో బ్యాటరీ దొంగతనాలు జరిగింది. అనంతరం చంద్రయ్యపల్లి గ్రామంలో బ్యాటరీ దొంగతనం చోటుచేసుకుంది. ఈ క్రమంలో గ్రామానికి చెందిన ఓ ఇంటి సీసీ కెమెరాల్లో అదే ఇంటి వద్ద మరో చిన్న దొంగతనం చేస్తున్న వ్యక్తుల సీసీ ఫుటేజీని గమనించిన కానిస్టేబుల్ నాగరాజు ఆ వైపుగా విచారణ మొదలు పెట్టినట్లు ఏసీపీ తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ ప్రత్యేకంగా శ్రద్ధ చూపిస్తూ నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచినట్లు తెలిపారు. గత నెలలో జరిగిన బంగారు షాపులో దొంగతనం చేసిన ఐదుగురు దొంగలను పట్టుకోవడంలోనూ నాగరాజు ప్రతిభ చూపెట్టినట్లు ఏసీపీ తెలిపారు. ఈ నేపథ్యంలో సదరు కానిస్టేబుల్ నాగరాజుకి రివార్డును సైతం అందజేశారు.

# రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలి

– జిల్లా కలెక్టర్ కె. హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక):





రైతులు ఎవ్వరు దళారుల వద్దకు వెళ్లి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం అమ్ముకోవాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి తెలిపారు. సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాంలో వరి ధాన్య కొనుగోలు పక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు . గత సీజన్ లో 12 వేల క్వింటాల పైగా వరి ధాన్యం కొన్నామని ఏఎంసి ప్రాంతంలో వరి కోతలు మొదలయ్యాయని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. ఏఎంసి మొత్తం కలియ తిరిగారు. ప్రభుత్వం నిర్దేశించిన తేమశాతం రాగానే గన్ని ల్లో నింపాలని ఆదేశించారు. తేమశాతం చెక్ చేశారు తేమశాతం వచ్చినా గన్ని లలో నింపట్లేదని అడగ్గా ధాన్యం ఆన్ లోడింగ్ మిల్లు కేటాయించలేదని సెంటర్ సిబ్బంది తెలపగా వెంటనే అన్ని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఆయా దగ్గరలోని రైస్ మిల్లను కేటాయించే ప్రక్రియను త్వరగా పూర్తి చెయ్యాలని డీసీఎస్ఓని ఫోన్ ద్వారా ఆదేశించారు. ఏఎంసి లోపల శుభ్రంగా ఉంచాలనీ తాగునీటి వసతి, టార్పలిన్ కవర్లు, పాడి క్లీనర్ లు, గన్ని బ్యాగులు ఇతర అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఈ సీజన్ లో జిల్లా మొత్తం 6లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నామని రైతులు ఎవ్వరు దళారుల వద్దకు వెళ్లి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం అమ్ముకోవాలని, బ్యాంక్ అకౌంట్, ఫోన్ నెంబర్ లింక్, ఆధార్ అప్డేట్ చేసుకుంటే పేమెంట్ లో ఎలాంటి సాంకేతిక సమస్యలు రావని రైతులకు పిలుపునిచ్చారు. అనంతరం బెజ్జంకీ మండల కేంద్రంలోని పలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బండి పల్లి మణెమ్మ ఇళ్లు పరిశీలిస్తూ బాగా కట్టుకుంటున్నారని ఎన్ని బిల్లులు వచ్చాయని కలెక్టర్ అడగ్గా 3 బిల్లులు 4 లక్షలు వచ్చాయనీ మొత్తం నిర్మాణం పూర్తి కాగానే ఫైనల్ క్యాప్చర్ చేస్తానని ఏ ఈ హౌసింగ్ కలెక్టర్ కి తెలిపారు. అలాగే బండి పల్లి రాజవ్వ ఇంటిని పరిశీలిస్తూ నిర్మాణం వేగంగా పూర్తి చెయ్యాలని పే మెంట్ గూర్చి కలెక్టర్ అడగ్గా 2 బిల్లులు 2 లక్షలు అకౌంట్ లో పడ్డాయని స్లాప్ పే- మెంట్ క్యాప్చర్ చేశానని ఏ ఈ కలెక్టర్ కి తెలిపారు. ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుంటే పేమెంట్ లో ఎలాంటి సమస్యలు లేవని తప్పకుండా అకౌంట్ లో జమ అవుతాయని లబ్ధిదారులకు సూచించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రీకాంత్, ఎంపిడిఓ తదితరులు ఉన్నారు.

# పోతంగల్ లో జోద్ పూర్ మిఠాయి బండార్ షాప్ ప్రారంభోత్సవం

-రాష్ట్ర బిజెపి ఓబిసి కార్యవర్గ సభ్యులు గార్గే శ్రీనివాస్.

పోతంగల్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 15.





నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలో జోద్ పూర్ మిఠాయి భండార్ షాప్ నిర్వాహకులు మహావీర్ ఆధ్వర్యంలో షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బిజెపి ఓబీసీ కార్యవర్గ సభ్యులు గార్గే శ్రీనివాస్ తో పాటు సామాజిక సేవా కార్యకర్త డాక్టర్ ఎంఏ హకీమ్ కలసి ప్రారంభోత్సవం చేశారు. ఈ షాప్ ప్రారంభోత్సవానికి మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొని స్వీట్లు తిని ఆనందించారు. ఈ సందర్భంగా షాప్ యజమాని మహావీర్ మాట్లాడుతూ.... రాజస్థాన్ స్వీట్ వారి నాణ్యమైన వివిధ రకాల స్వీట్ లను రుచికరంగా తయారు చేసి పోతంగల్ లో అమ్మకాలను చేయటం జరుగుతుందన్నారు. గ్రామాలలోని శుభ కారణాలకు పెళ్లిళ్లకు పుట్టిన రోజు వేడుకలకు ప్రత్యేకంగా స్వీట్లు తయారుచేసి అమ్మడం జరుగుతుందన్నారు. మా షాప్ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్బా శేఖర్ పండరి మక్కయ్య గంగారాం నాగభూషణం శ్రీనివాస్ నవీన్ సోమన్న పటేల్ మోహన్ శంకర్ వహిద్ వివిధ గ్రామాల నాయకులు యువజన సంఘాల యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాయికోడ్ శివశక్తి మండల కమిటీ ఏకగ్రీవంగా

-ఉమ్మడి మెదక్ జిల్లా సమన్వయకర్త ఎంపీ శ్యామ్ రావు

సంగారెడ్డి అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లారాయ్ కోడు స్థానిక హనుమాన్ మందిరంలో రాయికోడ్ శివశక్తి మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఉమ్మడి మెదక్ జిల్లా సమన్వయకర్త ఎంపీ శ్యామ్ రావుఅధ్యక్షతన మరియు జహీరాబాద్ శివశక్తి ఉపాధ్యక్షులు వెంకటేశం గారి సమక్షంలో ఎన్నుకోవడం జరిగినది అధ్యక్షులుగా ఎన్ గణేష్ ఉపాధ్యక్షులుగా తుకారాం ప్రధాన కార్యదర్శిగా బసవరాజ్ పటేల్ కార్యదర్శులుగా శివశంకర్ ప్రభు చంద్రకాంత్ ట్రెజరర్ గా దుర్గన్న సలహాదారుగా రవి సలహాదారుగా మామిడిపల్లి విశ్వనాథ్ అంజయ్య తదితరులు ఎన్నుకొ బడినారు కార్యక్రమానికి జహీరాబాద్ మండల కమిటీ నాయకులు కౌలాస్ రాజ్ కుమార్ నాగరాజ్



అంబాజీ గోరఖ్నాథరావు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం లో పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి పర్యటన లో పాల్గొన్న





-ఐ న్ టి యు సీ కాంట్రాక్టు ఓబీ యూనియన్ నాయకులు, జెట్టి మోహన్

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లో రామ సహాయం రఘు రామ్ రెడ్డి కొత్తగూడెం క్లబ్ నందు డిసిసి నూతన అధ్యక్షుల ఆశావాహుల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన వారిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్టు ఓబి కార్మికులు కలిసి 5500 బోనస్ ఇచ్చినటువంటి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలోకొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కాంట్రాక్టు కార్మికుల ఓబీ ప్రెసిడెంట్ జెట్టి మోహన్ వైస్ ప్రెసిడెంట్ బూరుగు సతీష్ జాయింట్ సెక్రటరీ జోగు ప్రదీప్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కసనబోయిన రామ్మూర్తి సీనియర్ నాయకులు దామోదర్ మాదాసు శ్రీనివాస్ దాసరి రమేష్ తుంగ రాజు, అజ్మతుల్లా అజీమ్ ఆదినారాయణ పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో గులాబీ జెండా ఎగురావేస్తాం

-బుర్కుంట సతీష్

-బిఆర్ఎస్ లో చేరిన చౌదర్ గూడ గ్రామ యువకులు.

రాజేంద్ర నగర్ ప్రతినిధి, అక్టోబర్ 15,తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చౌదరిగుడ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ సభ్యుల సమావేశం మంచర్ల మోహన్ రావు అధ్యక్షతన కొమ్ము గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించ బడింది, ఈ కార్యక్రమానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ శంషాబాద్ మండలం మాజీ జెడ్పిటిసి బుర్కుంట సతీష్ , మండల పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు, శంషాబాద్ మండల మాజీ ఎంపీపీ



జయమ్మ శ్రీనివాస్ , బీసీ సెల్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ ,మాజీ కోఆప్షన్ సభ్యులు గౌస్ పాషా రాజాశకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలలో గులాబీ జెండా ఎగురవేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలను అమలు పరచకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసపుచ్చుతుందని అన్నారు. స్థానిక ఎన్నికలలో ప్రతి కార్యకర్త కష్టపడి పార్టీ కోసం పని చేసి బిఆర్ఎస్ విజయ దుందుభి మోగించాలని సూచించారు. చౌదరి గూడ గ్రామానికి చెందిన యువకులు కటికల చింటూ, కొమ్ము కిరణ్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తామని సందర్భంగా వారు తెలిపారు.

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై దాడి కి నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో, కలెక్టరేట్ ముట్టడి

-సీజే బిఆర్ గవాయిపై దాడి చేసిన వ్యక్తిని వెంటనే శిక్షించాలి

-దాడి చేసిన లాయర్ పై దేశద్రోహం కేసు పెట్టాలి

-ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి,భద్రాద్రి జిల్లా ఇన్చార్జ్, ములకలపల్లి రవి మాదిగ

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కలెక్టరేట్:-ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, పిలుపు మేరకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడి ని నిరసిస్తూ ఈరోజు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ను ముట్టడించి నల్లజెండాలతో నిరసన తెలుపడం జరిగింది,దళితుడైన జస్టిస్ బిఆర్ గవాయ్, పై జరిగిన దాడి భారత రాజ్యాంగంపై ప్రజాస్వామ్యంపై న్యాయవ్యవస్థపై యావత్తు దళిత సమాజం పై జరిగిన పాశవిక దాడి అని గుర్తు చేస్తున్నాం,దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి





వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాం, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించేలా వారికి కూడా శిక్షలు పడేలా స్వతంత్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నాం, ఈరోజు జరిగిన కలెక్టరేట్ ఎదుట నల్ల జెండాలతోఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంఛార్జి ములకలపల్లి రవి మాదిగ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మార్పీఎస్, సోషల్ మీడియా ఇంచార్జ్, అల్లూరి సాంబశివరావు మాదిగ, మచ్చ ఏడుకొండలు మాదిగ, ముఖ్య అతిథిగా హాజరు కాగా సీనియర్ నాయకులు కొత్తపల్లి సోమయ్య మాదిగ, దెపంగి రమణయ్య మాదిగ, నల్లగట్ల వెంకన్న మాదిగ, కొమ్ము హుస్సేన్ మాదిగ, వేల్పుల సూర్యవాణి మాదిగ, తెల్లం సమ్మక్క, దాసరి సారథి, రావులపల్లి ఈశ్వరయ్య, గంగపురి శ్రీనివాస్, గుండె సుహాసిని,రాయల శ్రీహరి మెంతిని ప్రభాకర్, ఇస్తారు, ఇసుకల కొండయ్య, బొక్క వినేష్, గోడేటి సుధాకర్,దీపంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షుడు పోటీలో రాష్ట్ర నాయకులు, ఎడవల్లి కృష్ణ

-అబ్జర్వర్ జాన్సన్ అబ్రహం కి అప్లికేషన్ అందజేత

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సంఘటన్ శ్రీజన్ అభియాన్ డీసీసీ నియామక ప్రక్రియలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం కొత్తగూడెం క్లబ్ నందు ఏర్పాట్ చేసిన సమావేశం కి ముఖ్య అతిధులుగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి,ఏఐసీసీ అబ్జర్వర్ శ్రీ జాన్సన్ అబ్రహాం, (ప్రస్తుతం ఏఐసీసీ సెక్రటరీ)మరియు పిసిసి ద్వారా నియమించబడిన అబ్జర్వేషన్ కార్యవర్గ సభ్యులు సుబ్బారావు,నాగేంద్ర రెడ్డి,,డిసిసి అధ్యక్షులు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మెన్ పొదెం వీరయ్య పాల్గొన్నారు ఈ కార్యక్రమములో రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ డిసిసి అధ్యక్షుడు బరిలో పోటీ చేయడం జరిగింది ఏడవల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేశాను అధికారంలో లేనప్పుడు అధికార బి.ఆర్.యస్ పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టిన నా పై ఎన్ని కేసులు పెట్టిన



బయటపడకుండా కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించాను,ఏఐసీసీ,పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఒక్క కార్యక్రమాన్ని నా భుజస్కందాలపై వేసుకొని ముందుకు తీసుకొని వెళ్ళాను,అనేకమైన ధర్నాలు,రాస్తూ రోకోలు భారీగా నాయకులను,కార్యకర్తను కూడగట్టుకొని చేశాను అనేక దీక్ష కార్యక్రమాలు ఏర్పాట్ చేశాను బి.ఆర్.యస్ పార్టీ నాయకులకు నిద్ర లేకుండా వారి గుండెల్లో నిద్రపోయాను,వారు అనాడు నామీద దాదాపు పది కేసులు నమోదు చేయగా ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నాను,సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వస్తె ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యధిక సభ్యత్వ నమోదు కార్యక్రమము నిర్వహించి ఆనాటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి పది లక్షల రూపాయలు అందజేశాను,రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కి నియోజకవర్గం నుండి భారీగా జన సమీకరణ చేసి కార్యక్రమము విజయవంతం అవడంలో నావంతు కృషి చేశాను,హుజూర్ నగర్,మునుగోడు ఉప ఎన్నికలలో అబ్జర్వగా వెళ్లి నెల రోజులు అక్కడే ఉండి బి.ఆర్.యస్ పార్టీకి చెమటలు పట్టే విధంగా క్యాంపింగ్ నిర్వహించాను,జిల్లా లో పార్లమెంట్ ఎన్నికల్లో అరవై అయిదు వేల ఓట్లు కేవలం కొత్తగూడెం నుండి వేయించడం లో కీలక పాత్ర పోషించాను,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ప్రతి ఒక్క న8యోజకవర్గం లో నాకు అంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ప్రతి ఒక్కరితో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి కావున అధిష్టానం నిను కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవను గుర్తించి నాకు డిసిసి అధ్యక్షుడు పదవి ఇవ్వాలని ఏడవల్లి కృష్ణ తెలిపారు.

## ఆర్వీఎం హాస్పిటల్ ద్వారా ఉచిత వైద్య శిబిరం

శివంపేట/తెలంగాణ పత్రిక 15

ఈ రోజు దాంతన్ పల్లి గ్రామంలో ఆర్ వి ఎం హాస్పిటల్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కన్నారం దుర్గేష్ మాజీ ఉప సర్పంచ్ ములుగు నాగేశ్వరావు డాక్టర్స్ శుభం, సౌమ్య, సింధు, మాట్లాడుతూ 250 మంది పేషెంట్లను చూడడం జరిగిందని అన్నారు బీపీ షుగర్ అలాంటి సమస్యలను కూడా పరిష్కరించామని అన్నారు మానస్ మార్కెటింగ్ మేనేజర్ లక్ష్మణ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ప్రకాష్ మరియు గ్రామస్థులు నర్సింలు, శివకుమార్, శ్రీనివాస్, మధు మరియు తదితరులు పాల్గొన్నారు



## దొంగకు ఆరు నెలల సాధారణ జైలు శిక్ష.

-తీర్పు వెలువడించిన మణుగూరు జడ్జి కే. సూరి రెడ్డి.

మణుగూరు అక్టోబర్ 15,తెలంగాణ పత్రిక.



2017 సంవత్సరం లో దొంగతనం చేసిన మణుగూరు మండలం భగత్ సింగ్ నగర్ ప్రాంతానికి చెందిన బత్తుల నరసింహారావు (25) సంవత్సరాలు కలిగిన వ్యక్తి కి బుధవారం స్థానిక కోర్టులో న్యాయమూర్తి కంభంపాటి సూరి రెడ్డి ఆరు నెలలు సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. కేసు పూర్వపరాలు క్రైమ్ నెంబర్ 52/2017,సి సి 200/2017, 457 380 ఐపీసీ సెక్షన్ల క్రింద మణుగూరు పోలీసులు కేసు నమోదు చేసి కోర్టు కు పంపించడంతో మణుగూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పై విధంగా తీర్పునిచ్చారు. తీసుకు సంబంధించి ముఖ్య అధికారులు దర్యాప్తు చేసిన అప్పటి అధికారులు, ఎస్సై కే కుమారస్వామి,ఏఎస్ఐ గంట రాంబాబు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్. లావణ్య, మేజిస్ట్రేట్ కె. సూరి రెడ్డి,సి డీ వో బుచ్చి బాబు లు పాల్గొన్నారు.

## కంటతడిని రాజకీయము చేస్తున్న కాంగ్రెస్ మంత్రులు కంచర్ల రవి గౌడ్ ఆవేదన



సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 15, తెలంగాణ పత్రిక

దివంగత మాగంటి గోపినాథ్‌ను గుర్తుచేసుకుం కన్నీరు పెట్టుకున్న మాగంటి సునీతమ్మపై కాంగ్రెస్ మంత్రులు చేసిన అనుచి వ్యాఖ్యలను కంచర్ల రవి గౌడ్ ఖండించారు.ఈ సందర్భంగా బుధవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కంచర్ల రవి గౌడ్ మాట్లాడారు "ఒక ఆడబిడ్డ తన భర్తను తలుచుకొని కంటతడి పెడితే, దానిని కూడా రాజకీయం చేయడం సిగ్గుచేటని,. మాగంటి సునీతమ్మకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను తట్టుకోలేక మంత్రులు అనుచిత వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ సంస్కృతి ఎంత దిగజారిందో చూపిస్తోంది" అన్నారు."మాగంటి గోపినాథ్ ఆశయాల సాధన కోసం ప్రజల మధ్యకు వచ్చిన సునీతమ్మపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం అత్యంత దారుణమని. వెంటనే క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం" అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మట్టే శ్రీనివాస్, ఎస్.కె. అప్రోచ్, కోడం వెంకటేశం, సిరిమల్లె హరీష్, సంపత్, నరేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## పినపాకలో పైరిత్రం స్పేస్ స్ప్రే కార్యక్రమం: డాక్టర్ దుర్గాభవాని



పినపాక ఆర్ సి, అక్టోబర్ 15(తెలంగాణ పత్రిక)

పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల పరిధి లో గల విద్యాసంస్థలు , హాస్టళ్లలో పైరిత్రం స్పేస్ స్ప్రే కార్యక్రమం నిర్వహించామని డాక్టర్ దుర్గాభవాని తెలిపారు. బుధవారం ఆమె పినపాకలో మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నియంత్రించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి గురుకులం, ఎస్సీ గురుకులం, మినీ గురుకులం, ఏ జి హెచ్ ఎస్ పాఠశాల, అలాగే హాస్టల్ ప్రాంగణంలో స్పేస్ స్ప్రే నిర్వహించామన్నాడు. విద్యార్థుల ఆరోగ్య రక్షణ కోసం ఇటువంటి చర్యలు తరచుగా చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, నిల్వ నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు



## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్

-తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదం అందజేత

-ప్రజలకు శాంతి, అభివృద్ధి,సుభిక్షం కలగాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆకాంక్ష

రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 15 తెలంగాణ పత్రిక.



నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌ను మైలార్దేవ్‌పల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బుధవారం నాడు తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్న అనంతరం స్వామివారి ప్రసాదాన్ని ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌కు శ్రీకాంత్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలకు శాంతి,అభివృద్ధి, సుభిక్షం కలగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంలో శ్రీకాంత్ గౌడ్,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తో జరిగిన సమావేశంలో పెద్దగోల్కొండ గ్రామంలో పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు అనంతరం తిరుమల వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని అందజేస్తూ,ఆధ్యాత్మిక, సామాజిక సామరస్యానికి తమ వంతు కృషి చేస్తామని శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోకరి శ్రీశైలం గౌడ్,ఆనేగౌని శ్రీధర్ గౌడ్,మామిడి ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత గాలికుంటూ టికలు



శివంపేట/ తెలంగాణ పత్రిక 15

ఈ రోజు గుండ్లపల్లి గ్రామం లో జాతీయ ఉచిత గాలికుంటూ టీకాల కార్యక్రమంన్ని జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటయ్య ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమం తో పాటు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా పశుగానభివృద్ధి అధికారి ప్రభాకర్ పాల్గొని పశువులలో కృత్రిమ గర్భధారణ వలన జరిగే మేలును రైతులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమం లో నర్సాపూర్ ఏడి జనార్దన్ రావు పాల్గొనడం జరిగింది డాక్టర్లు సంధ్య మండల పశువైద్యధికారి, ఫర్హీం ప్రియాంక ప్రశాంత్ పవన్, రమాదేవి, కీర్తి,గోపాల మిత్ర గోపాల్, సత్యనారాయణ, ఓస్ వెంకట్ పాల్గొనడం జరిగింది.. ఈ ఉచిత గాలికుంటూ టీకాల కార్యక్రమం ఈ నెల 15 నుండి నవంబర్ 14 వరకు జరుగుతుంది కావున ఈ అవకాశాన్ని పాడి రైతులు వినియోగించుకోగలరు ఈ రోజు 178 గేదలకి టీకాలు, 45 పశు వులకి చుడి పరీక్ష,32 దూడలకి నట్టల మందు ఇవ్వడం జరిగింది

## మోహన్ రావు కుటుంబ సభ్యులకు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రేగా



పినపాక, అక్టోబర్ 15(తెలంగాణ పత్రిక)

పినపాక.మండల పరిధి లోని గోపాల్రావ్‌పేట గ్రామానికి చెందిన ఎన్నారై కునారపు ప్రసాద్ అన్న కూరారపు మోహన్‌రావు గుండెపోటుతో మరణించారు . ఈ విషయం తెలుసుకున్న మాజీ పినపాక ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు గోపాలరావుపేట గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మోహన్ రావు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, మాజీ ఎంపీటీసీ సత్యం, పార్టీ ప్రధాన కార్యదర్శి సత్తిబాబు, పార్టీ సీనియర్ నాయకులు వాసు బాబు, భవాని శంకర్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిపిఆర్ అవగాహన కార్యక్రమం

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 15:

పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవరణలో మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవళిక ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణ ప్రజలకు, వైద్య సిబ్బంది కి సీపీఆర్ అవగాహన కార్యక్రమము నిర్వహించబడింది. హృదయ ఆపద సమయంలో తీసుకోవలసిన అత్యవసర చర్యలపై వివరంగా అవగాహన కల్పించారు. సిపిఆర్ పద్ధతి గురించి ప్రాక్టికల్, టీవీ ద్వారా ప్రజలకు శిక్షణ అందించారు. అలాగే ప్రతిజ్ఞ కూడా చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెూమియో ఆసుపత్రి డాక్టర్ వసుంధర దేవి మేడమ్, హెల్త్ సూపర్వైజర్ పార్వతి, స్వరూపరాణి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ కృష్ణ, ఊర్మిళ, ఫార్మా ఆఫీసర్ కుమారి, గోపాల్ గౌడ్, ఎఎన్ఎం శారద, ఆశ కార్యకర్తలు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే గారిని కలిసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ గారు

-రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి గారు

-రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాసిద్దం.ఉజ్వల్‌రెడ్డి గారు

సంగారెడ్డి అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......





అక్టోబర్ 15: కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు గౌ??శ్రీ.మల్లికార్జున ఖర్గేను తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ గారు,తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి గారు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా??సిద్దం.ఉజ్వల్‌రెడ్డి గార్లు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఢిల్లీ లోని మల్లికార్జున ఖర్గే నివాసంలో వారిని మర్యాద పూర్వకంగా కలిసి ఆరోగ్య క్షేమ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భానంగా వారు మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే గారు శస్త్రచికిత్స అనంతరం మంచి ఉత్సాహంతో చూడటం మాలో భరోసా,విశ్వాసాన్ని ఇచ్చిందన్నారు.ఆయన త్వరగా కోలుకోవాలని కోరారు.నూతన శక్తితో త్వరలో తన చురుకైన ప్రజా జీవితంలోకి తిరిగి రావాలని ఆశిస్తూ,వారు ఎల్లప్పుడూ మార్గదర్శక శక్తిగా ఉండాలని ఆశించారు.ఇదిలా ఉండగా మల్లికార్జున్ ఖర్గేను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు అనిరుధ్ రెడ్డి,యెన్నం.శ్రీనివాస్ రెడ్డి,కూచుకుళ్ళ.రాజేష్ రెడ్డి మరియు తదితరులు ఉన్నారు.

## బాక్సింగ్ లో జాతీయ స్థాయికి ఎంపికైన ఉమ్మడి ఖమ్మం జిల్లా బాక్సర్లు

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 15 (తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, హన్మకొండలోని జె.ఎన్.ఎస్. బాక్సింగ్ స్టేడియంలో అక్టోబర్ 11 నుండి 12, 2025 వరకు జరిగిన 69వ ఎస్.జి.ఎఫ్.ఐ. ( ఎస్ జి ఎఫ్ ఐ,) రాష్ట్ర స్థాయి బాక్సింగ్ అంతర్-జిల్లా ఛాంపియన్‌షిప్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన బాక్సర్లు విశేష ప్రతిభ కనబరిచి విజయపతాకం ఎగురవేశారు. కొత్తగూడెం జిల్లా ఎన్ ఎస్ ఎన్ ఐ ఎస్,లో శిక్షణ పొందిన మట్టపర్తి రమేష్ కుమార్తె మట్టపర్తి మానస తర్ఫీధునిలో పాల్గొన్న బాక్సర్లు ఈ పోటీల్లో మొత్తం 2 స్వర్ణ, 2 రజత, 1 కాంస్య పతకాలు సాధించి జిల్లా కీర్తి పెంచారు. స్వర్ణ పతకాలు (గోల్డ్ మెడల్స్ ): బి. జహ్నవి (57-60 కిలోల విభాగం) పి. కైతి భువనశ్రీ (60-63 కిలోల విభాగం) రజత పతకాలు (సిల్వర్ మెడల్స్ ): బి. రూప (52-54 కిలోల విభాగం) కె. సానియా (63-66 కిలోల విభాగం) కాంస్య పతకం (బ్రోనజ్ మెడల్ ): టీ. హసిని (46-48 కిలోల విభాగం) ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాబోయే జాతీయ స్థాయి ఎస్.జి.ఎఫ్.ఐ. బాక్సింగ్ పోటీలకు అర్హత సాధించారు. జాతీయ పోటీలు అరుణాచల్ ప్రదేశ్‌లో అక్టోబర్ 28 నుండి నవంబర్ 3, 2025 వరకు నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా కోచ్ మట్టపర్తి మానస మరియు శ్రీను మాట్లాడుతూ, "తమ శిక్షణలో ఉన్న ఆటగాళ్లు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణం. జాతీయ స్థాయిలో కూడా వారు రాష్ట్రానికి ప్రతిష్ఠ తీసుకురావాలని ఆశిస్తున్నాను" అని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన క్రీడా కార్యాలయ అధికారి పరంధామారెడ్డి , జిల్లా ఎస్.జి.ఎఫ్.ఐ. సెక్రటరీ వాసిరెడ్డి నరేష్, బాక్సింగ్ సెక్రటరీ మట్టపర్తి రమేష్, గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. అలాగే క్రీడాకారులకు శిక్షణ అందించిన మానస శ్రీను ని కూడా వారు ప్రశంసించారు.

## పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో ఇటుక బట్టీల వల్ల ఆరోగ్యం క్షీణిస్తుంది

-ముఖ్యంగా శ్వాస సంబంధిత, కంటి పోరా సమస్యలు వస్తున్నాయి

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 15 పెబ్బేరు పట్టణం:



పెబ్బేరు మున్సిపాలిటీ శివారులో ఏర్పాటు చేయబడిన ఇటుక బట్టీల వల్ల గాలి కాలుష్యం పెరిగి ప్రజా ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోంది అని అప్పన్నగారి వల్లపురెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, బ్రదర్స్ అనే కుటుంబ సభ్యులు మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేశారు. వారి వివరాల ప్రకారం-సుమారు 8 సంవత్సరాల క్రితం నుంచి పెబ్బేరు శివారులో, మా మామిడి తోటకు ఎదురుగా 22 ఇటుక బట్టీలు పనిచేస్తున్నాయి. ఈ బట్టీల నుండి వెలువడుతున్న పొగ, దుమ్ము కారణంగా తోట చెట్ల పెరుగుదల దెబ్బతింటోంది. అంతేకాకుండా చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు-ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు-శ్వాస సంబంధిత సమస్యలు, కంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇటుక బట్టీల పొగ కారణంగా గాలి కాలుష్యం పెరిగి, పాఠశాలలకు వెళ్ళే పిల్లలు, ద్విచక్ర వాహనదారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. బట్టీల వద్ద నుంచి వెళ్ళేటప్పుడు దుమ్ము కళ్లలో పడటం వల్ల చిన్నపాటి ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయని వారు తెలిపారు. వీటిని దృష్టిలో ఉంచుకొని, ప్రజా ఆరోగ్య రక్షణ దృష్ట్యా వెంటనే చర్యలు తీసుకుని బట్టీలను నివాస ప్రాంతాల నుంచి దూరంగా తరలించవలసిందిగా మున్సిపల్ కమిషనర్ ను అభ్యర్థించారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన టైలర్ కుటుంబానికి చేయూత.

కుటుంబ సభ్యులకు 30 వేల రూపాయలు అందజేత..



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి) అక్టోబర్ 15

కల్వకుర్తి పట్టణానికి చెందిన టైలర్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యుడు నవాజ్ ఖాన్, సంవత్సరం క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విదితమే.మృతుని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో, టైలర్స్ అసోసియేషన్ తరపున 30,000 ఆర్థిక సహాయం సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.కె.వహీద్, దస్తగిరి, సుల్తాన్ మాట్లాడుతూ మన సంఘంలో సభ్యులు కష్టాల్లో ఉన్నప్పుడు కి అండగా నిలవడం మా బాధ్యత. నవాజ్ ఖాన్ మృతి చెందినప్పటి నుంచి ఆయన కుటుంబం ఎలాంటి కష్టాలు పడుతుందో మాకు తెలుసు. ఈ ఆర్థిక సహాయం వారి బాధను తగ్గించకపోయినా, కొంత భరోసా కలిగిస్తుందని, ఆశిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్, సలీం, శరత్ కుమార్, నాసరు, శ్రీను, సుజ్జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సీపీఆర్ అవగాహన కార్యక్రమం



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 15:

సీపీఆర్ అవగాహన వారోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీపీఆర్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. అల్లే శ్రీనివాసులు పాల్గొని, హృదయ ఆపద సమయంలో తీసుకోవలసిన అత్యవసర చర్యలపై విద్యార్థులకు సవివరంగా అవగాహన కల్పించారు. ఆయన సీపీఆర్ (కార్డిఓ పుల్మనరీ రెసుసైటేషన్) పద్ధతి గురించి ప్రాక్టికల్ శిక్షణను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డా. అల్లే శ్రీనివాసులు ప్రాణరక్షణలో ప్రతి ఒక్కరు సీపీఆర్ పద్ధతిని నేర్చుకోవడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడగలరు. విద్యార్థులు, యువత ఈ శిక్షణలో పాల్గొని ప్రాణరక్షకులుగా మారాలి, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీర్లగుట్ట వైద్యాధికారి డా. క్లేవిన్, వైద్య సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఆత్మహత్య

రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 15 తెలంగాణ పత్రిక.

అప్పుల బాధ భరించలేక ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం నాడు చోటుచేసుకుంది. నార్సింగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని గోల్కొండ రాందేవ్ గూడా కు చెందిన రాములు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుండగా తీవ్ర ని అప్పుల పాలైన రాములు అప్పుల బాధ భరించలేక ఇంట్లో తన భార్యతో గొడవపడి మంచిరేవుల గ్రామ సమీపంలోని గోపాలస్వామి ఆలయం సమీపంలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు నార్సింగ్ పోలీస్ స్టేషన్కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయగా పోలీసులు కుటుంబీకులకు సమాచారం అందించి నట్లు తెలిపారు. ఇట్టి విషయమై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.